


f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
గురువారం
31-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 211
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, గురువారం, తిథి : పౌర్ణమి ఉ.07.05 వరకు, నక్షత్రం: శతభిష, సా: 05.45 వరకు, వర్జ్యం: సా.11.24-12.48 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.13-11.02 వరకు, రాహుకాలం: మ.01.49-03.21 వరకు



## ప్రధానికి రాఖీ కట్టిన చిన్నారులు..!

న్యూఢిల్లీ, ఆగస్టు 30 : అన్నాచెల్లెళ్ల ఆత్మీయానుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ దేశవ్యాప్తంగా ఆనందోత్సాహాలతో జరుగుతోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ పండుగను హర్షాతిరేకాలతో జరుపుకున్నారు. ఈ పండుగ సందర్భంగా దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఢిల్లీ పాఠశాల విద్యార్థినులు రాఖీలు కట్టారు. కొందరు బాలికలు ఆయన బొమ్మతో తయారు చేసిన రాఖీలను ఆయన చేతికి కట్టారు. మోదీ ఢిల్లీలోని ఓ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులతో కలుపుగోలుగా మాట్లాడారు. విద్యార్థినులు ఆయనకు రాఖీలు కట్టారు. కొందరు మోదీ ఫొటోతో తయారు చేసిన రాఖీలను ఆయనకు కట్టారు. ఆ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, బాలబాలికలతో కలిసి ఆయన ఫొటో దిగారు. రాఖీ పండుగ సందర్భంగా జమ్మూకశ్మీరు బాలికలు భారత సైనికులకు రాఖీలు కట్టారు. ఓ విద్యార్థిని మాట్లాడుతూ, సైనికులు తమను కాపాడుతున్నారని, అందుకే ఓ తోబుట్టువుగా వారి సేవలను గుర్తించడం మన బాధ్యత అని చెప్పింది. వారికి కట్టిన రాఖీలు వారిని కాపాడతాయనే విశ్వాసం ఉందని తెలిపింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాఖీ పండుగ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, ఆత్మీయత, నమ్మకాలకు సంబంధించిన ఈ పండుగ సమాజంలో సామరస్యాన్ని, మహిళలపట్ల గౌరవాన్ని పెంపొందిస్తుందని తెలిపారు.

# ప్రజలపై పన్నుల మోత

తెలంగాణలో కుటుంబ పాలనకు చరమగీతం పాడుతాం

రాష్ట్ర రక్షణకు మేధావులు బీజేపీలోకి రావాలి : కిషన్ రెడ్డి

తెలంగాణ ప్రజల రక్తం పీలుస్తున్న కేసీఆర్

మద్యం, భూములు అమ్మి జీతాల చెల్లింపు

విద్యుత్, ఆర్టీసీ ఛార్జీల మోత

బెల్టు షాపులతో యువత పెడదారి

కార్యక్రమంలో మాట్లాడిన కిషన్ రెడ్డి, బండి

ఈ పరిస్థితుల్లో విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలి

కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపు

బీజేపీలో చేరిన చెన్నమనేని వికాస్ దంపతులు

ప్రజలకు సేవ చేసేందుకే కమలంలోకి: వికాస్‌రావు



**హైదరాబాద్, ఆగస్టు 30 (మనం న్యూస్):**

రాష్ట్రంలో విద్యుత్, ఇంటిపన్నులు, రిజస్ట్రేషన్ ఛార్జీలు పెంచి ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న కేసీఆర్ సర్కార్‌కు చరమగీతం పాడుతామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. భూ ముల రిజస్ట్రేషన్ ఛార్జీలు పెంచడంతో సామాన్యలుకు భారంగా మారిందన్నారు. ఊరికోటి, గల్లీకో టి అన్నట్లుగా బెల్టు షాపులు తయారయ్యాయని అన్నారు. ఇలా పేదలను దోచేస్తూ మద్యం తాగమని ప్రోత్సహిస్తున్న కేసీఆర్ సర్కార్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం ..మిగతా 2లో



## ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు

భారతీయ జీవన తాత్వికతకు రాఖీ పండుగ వేదిక

ముఖ్యమంత్రి కేసీఆర్

**హైదరాబాద్, ఆగస్టు 30 (మనం న్యూస్):** తోడబుట్టిన అన్నా చెల్లెల్లు అక్కా తమ్ముల్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ బంధన్ (రాఖీ పౌర్ణమి) పండుగ సందర్భంగా ప్రజలందరికీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ బంధాలు, రక్త సంబంధాల్లోని ఔన్నత్యాన్ని మానవ సంబంధాల్లోని పరమార్థాన్ని రాఖీల పండుగ తెలియజేస్తుందని సిఎం అన్నారు. భారతీయ సంస్కృతికి, జీవనతాత్వికతకు రాఖీ పండుగ వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.రాఖీని రక్షా బంధంగా భావించే ప్రత్యేక సంస్కృతి మనదని వ్యాఖ్యానించారు. అన్నాదమ్ముళ్లకు రాఖీలు ..మిగతా 2లో




## వచ్చే నెల 9 నుంచి జి20 సదస్సు

ఢిల్లీలో భారీగా కట్టుదిట్టమైన భద్రత

అతిథులు బసచేసే హోటళ్ల వద్ద ప్రత్యేక రక్షణ

సదస్సు కోసం సర్వాంగ సుందరంగా దేశరాజధాని

వివరాలు..2లో

# బీఆర్‌ఎస్‌ది ప్రజల టీం

రైతులు, మహిళలు, యువకులు, పేదల టీం

మహారాష్ట్రలో తెలంగాణ మోడల్‌ను అమలు చేసి తీరుతాం

తెలంగాణ ఇవ్వాళ దేశానికే మార్గదర్శనం చేసే స్థాయికి ఎదిగింది

మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, ఆగస్టు 30 (మనం న్యూస్):** బిఆర్‌ఎస్ పార్టీది ప్రజల టీం.. రైతులు, మహిళలు, యువకులు, పేదల టీం అని ఆ పార్టీ నాయకులు, రాష్ట ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. త్వరలోనే మహారాష్ట్రలోని సోలాపూర్లో బిఆర్‌ఎస్ పార్టీ బహిరంగ సభ నిర్వహించనుంది. అందులో భాగంగా సభ నిర్వహణ కోసం బాల్కోటి మైదానం, ఈద్గా మైదానాలను మంత్రులు హరీశ్‌రావు, మహముద్ అలీ, ఎంఎల్సి ఎల్. రమణ, మహారాష్ట్ర బిఆర్‌ఎస్ ఇంఛార్జ్ కల్వకుంట్ల వంశీధర్రావు, జిహెచ్‌ఎంసి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తదితరులు పరిశీలించారు. సోలాపూర్లో పద్మశాలీల ఆరాధ్య దైవం మార్కండేయ రథోత్సవ కార్యక్రమానికి అక్కడి పద్మశాలీ నేతల ఆహ్వానం మేరకు రాష్ట్ర మంత్రి హరీశ్ రావు నేతృత్వంలో బృందం బిఆర్‌ఎస్ ప్రతినిధుల బృందం హాజరయ్యింది. ఈ బృందంలో మంత్రి మహమూద్ అలీ, ఎంఎల్సి ఎల్.రమణ, మహారాష్ట్ర ..మిగతా 2లో

# మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ

చేతి గుర్తు మా చిహ్నం... చేసి చూపించడం మా నైజం

'కారు'కూతలు రావు... 'జూటా'మాటలు లేవు

వస్తున్నాం తెలంగాణలోనూ..

అమలు చేస్తున్నాం ఇచ్చిన హామీలను

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ట్వీట్



**హైదరాబాద్, ఆగస్టు 30 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది మెగా డీఎస్సీ కాదని, నిరుద్యోగులను దగా చేసే డీఎస్సీ అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. విద్యా శాఖ గణాంకాల ప్రకారం 21 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, సీఎం మాటల ప్రకారమే 13 వేల పోస్టులు భర్తీ చేయాలని, కానీ నోటిఫికేషన్లు ఇచ్చేది మాత్రం 5 వేల పోస్టులకేనా అని ట్విట్టర్ వేదికగా ఆయన బుధవారం ప్రశ్నించారు. ఇది మెగా డీఎస్సీ కాదని, ఎన్నికల కోసం కేసీఆర్ దగా డీఎస్సీ అని ట్వీట్ చేసిన రేవంత్.. మెగా డీఎస్సీ కోసం నిరుద్యోగులు చేస్తున్న పోరాటానికి మద్దతు ప్రకటించారు. మా చిహ్నం చేతి గుర్తు అని, చేసి చూపించడమే మా నైజమని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రధాన హామీల్లో ఒకటైన గృహలక్ష్మి పథకం ప్రారంభం సందర్భంగా ఆయన బుధవారం ట్వీట్ ..మిగతా 2లో



## స్మైల్ ప్లీజ్..

ల్యాండర్‌ను క్లిక్‌మనిపించిన రోవర్

ఆదిత్య ప్రయోగం కోసం భారీగా సన్నాహాలు

జాబిల్లిపై దిగిన ల్యాండర్, రోవర్ తమ పనిలో నిమగ్నమయ్యాయి. మధ్యలో కాస్త విశ్రాంతి తీసుకున్నట్టున్నాయి..! 2



# కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం

బిజెపికి మాత్రమే అది సాధ్యం

గజ్వేల్‌లో ఓటమి భయంతో కామారెడ్డికి పరార్

సంగారెడ్డిలో మాజీమంత్రి ఈటెల రాజేందర్

**సంగారెడ్డి, ఆగస్టు 30 (మనం న్యూస్):** కేసీఆర్ కుటుంబ పాలనను తుదముట్టించే పార్టీ బిజెపి మాత్రమేనని బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ రెండూ ఒక్కటేనని ప్రజలు గమనించాలని ఈటల రాజేందర్ అన్నారు. సంగారెడ్డి బీజేపీ జిల్లా కార్యాలయంలో ఈటల మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంపై ..మిగతా 2లో

# మేం మాట నిలబెట్టుకున్నాం

కర్ణాటకలో ఐదు హామీలిస్తే నాలుగు అమల్లోకి తెచ్చాం: ఉత్తమ్

అహంకారమే గద్దె దించుతుంది

ప్రభుత్వ వ్యతిరేకత కాంగ్రెస్‌కు కలసి వస్తుంది

ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని బిఆర్ఎస్

బీజేపీ ఇచ్చిన హామీలకు దిక్కూదివానం లేకుండా పోయింది

నేనూ, నాభార్యా ఇద్దరం పోటీ చేస్తున్నాం

మీడియా సమావేశంలో నల్లగొండ ఎంపి ఉత్తమ్



**హైదరాబాద్, ఆగస్టు 30 (మనం న్యూస్):** అటు కేంద్రంలో.. ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభు త్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యా యని, అదే కాంగ్రెస్ పార్టీ మాత్రం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రజలకు అందుబాటులో తెచ్చి చరిత్ర సృష్టిస్తోందని నల్లగొండ ..మిగతా 2లో



## టీచర్ల బదిలీలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్..

ఉపాధ్యాయ దంపతులకు అదనపు పాయింట్లు

**హైదరాబాద్, ఆగస్టు 30 (మనం న్యూస్):** తెలంగాణలోని ప్రభుత్వ టీచర్ల బదిలీలకు రాష్ట్ర హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. టీచర్ల బదిలీలపై విధించిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు సవరించింది. అయితే టీచర్ యూనియన్ల నేతలకు పది అదనపు పాయింట్లు కేటాయించడాన్ని కోర్టు తప్పుబట్టింది. యూనియన్ల నేతలకు అదనపు పాయింట్లు ఇవ్వకుండా బదిలీలు చేసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. ఉపాధ్యాయ దంపతులకు మాత్రం అదనపు పాయింట్లు ..మిగతా 2లో

**మంచిమాట**

పరువు నలుగురిలో వుండాలి, కష్టం గడప లోపల ఉండాలి, దుఃఖం మనసులో ఉండాలి. చిరునవ్వు పెదవులపై ఉండాలి.

**శుభోదయం**

# పదేండ్లు గడుస్తున్నా 'గౌరవెల్లి' పూర్తి కాలే

- ఏ ఒక్కరికి డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వలే
- విమర్శకు ప్రతి విమర్శ సరికాదు
- సిపిఐతో కాంగ్రెస్‌కు అలవెన్సు అంటూ దుష్ప్రచారం
- శనిగరంను టూరిజం ప్రాంతంగా ఎందుకు చేయలేదు
- కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్ గౌడ్





కోహెడ,ఆగస్టు 30,(మనం న్యూస్): పదేండ్లు గడుస్తున్నా 'గౌరవెల్లి' ప్రాజెక్టును పూర్తి చేయలేని అసమర్థుడు ఎమ్మెల్యే అని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ విమర్శించారు. మండలంలోని నకిరేకొమ్ముల గ్రామంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్...గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే పథకాలను ప్రజలకు ఆయన వివరించారు. ఆనంతరం పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ హామీలు ఏమీ అమలు కాలేదన్నారు. ఇక్కడి శాసనసభ్యుడు కాళ్లు మొక్కించుకోవడానికి మాత్రమే పరిమితం అవుతున్నాడని ఆయన విమర్శించారు. నియోజకవర్గంలో ఏ పేదవాడికి డబుల్ బెడ్‌రూమ్ కట్టివ్వలేని అసమర్థుడు ఎమ్మెల్యే అని పొన్నం అన్నారు. ఎమ్మెల్యే దత్తత తీసుకున్న మైసంపల్లి గ్రామం ఏమి అభివృద్ధి చెందిందో చర్చకు రావాలన్నారు. శనిగరంలో డబుల్ బెడ్‌రూమ్‌లకు శంకుస్థాపన చేసినప్పటికి నిర్మాణాలు జరగలేదని ఇప్పటికి ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. శనిగరం ప్రాజెక్టును టూరిజం ప్రాంతం చేయగలిగే అవకాశం ఉన్నప్పటికీ ఎందుకు చేయలేదన్నారు. పక్కన సిద్దిపేటలో కోమటిచెరువు కంటే ఎక్కువ అభివృద్ధి చేయగలిగే శనిగరం ప్రాజెక్టును పట్టించుకోలేదన్నారు. సమస్యలు పరిష్కరించమని అడిగితే వాళ్లకు సంబంధించిన నాయకులు సమాధానం ఇవ్వడం హస్యాస్పదం అన్నారు. కాలువలు నిర్మాణం చేస్తాడు మా అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే అని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారంటే ఈ పది ఏండ్లలో గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయలేదని ఒప్పుకున్నట్టేనా అంటూ ఆయన ప్రశ్నించారు. గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణ పనులను కాంగ్రెస్ ప్రభుత్వమే 80 శాతం పనులను పూర్తి చేసిందన్నారు. పదేండ్లు గడుస్తున్నా గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయలేని ఎమ్మెల్యే రైతులకు, ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. సిద్దిపేటలో హుస్నాబాద్‌ను కలిపినపుడు ఎందుకు ఆపలేదన్నారు. 2018 ఎన్నికల మాదిరిగా తెరచాటు రాజకీయం చేస్తూ సిపిఐతో కాంగ్రెస్‌కు అలవెన్సు అవుతుందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కార్యకర్తలు, ప్రజలకు చెబుతున్నాను హుస్నాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందన్నారు. సిపిఐ అంటే అగౌరవం లేకున్నా ఇక్కడి రాజకీయ పరిస్థితులను అధిష్టానంకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్ హామీలను కార్యకర్తలు గడప గడపకు ప్రచారం చేసి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఆనంతరం తంగళ్ళపల్లి గ్రామంలోని బండిపల్లి నారాయణ, ఆర్శనపల్లి ముని కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, పీసీసీ సభ్యుడు కేడం లింగమూర్తి, హుస్నాబాద్ సింగిల్ విండో ఛైర్మన్ బొలిశెట్టి శివయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బండిపల్లి నారాయణగౌడ్, ఉపాధ్యక్షుడు బస్వరాజు శంకర్, చిగురుమామిడి మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, అక్కనపేట మండల అధ్యక్షుడు జంగపెల్లి ఐలయ్య, మాజీ జడ్పీటీసీ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్‌లు భీంరెడ్డి మల్లారెడ్డి, గౌరిట్యాల లక్ష్మణ్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు భీంరెడ్డి తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ జయరాజు, నాయకులు వెన్న రాజు, అబ్దుల్ రఫీ, గాజుల రవీందర్, దూలం శ్రీనివాస్‌గౌడ్, రాచూరి శ్రీనివాస్, తదితరులున్నారు.

## పేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ రావాలి

పేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాచరిక పాలన సాగుతుందన్నారు. పేదలను పట్టించుకోని కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. గుడిసేల్లో నివసించే వారికి ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు, పింఛన్ రూ.4 వేలు ఎస్సీ, రైతు డిక్లరేషన్‌లను అమలు చేస్తామన్నారు.

**- మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి**

## గొల్ల కుర్మలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం



కొండపాక, ఆగస్టు 30, మనం న్యూస్: గొల్లకురుమలకు సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేస్తామని చెప్పి డిడిలు కట్టించుకొని ఆరు నెలలు గడుస్తున్నా గొర్రెలను పంపిణీ చేయకుండా గొల్లకురుమలను బిఆర్ ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని కొండపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసరి లింగారావు అన్నారు. బుధవారం వెలికట్ట చౌరస్తాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సబ్సిడీపై గొర్రెలు వస్తాయని గొల్లకురుమ సోదరులు అప్పులు తెచ్చిమరీ డిడిలు తీశారని, ఆరునెలలు గడుస్తున్నా గొర్రెలు రాకపోవడంతో గొల్లకురుమలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు మాయమాటలు చెప్పి నమ్మించి మోసం చేయడం ఆయన నైజమని ఆరోపించారు. కాంగ్రెస్‌తోనే రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే గొల్లకురుమలకు గొర్రెలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్ల ఆంజనేయులు, సిద్ధులు, భాను ప్రకాష్, సతీష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు



తొగుట, ఆగస్టు 30, మనం న్యూస్: తొగుట మండల కేంద్రంలో ఇటీవల చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన తొగుట గ్రామానికి చెందిన దాకాని స్వామి కుటుంబ సభ్యులను తొగుట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగల సాయికుమార్ ముదిరాజ్ బుధవారం పరామర్శించి వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించారు. స్వామి మరణం వారి కుటుంబానికి తీరని లోటని, కుటుంబ సభ్యులు మనోధైర్యం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు అనిమొల్ల బాల్‌నర్సయ్య, ప్రధాన కార్యదర్శి చెరుకు నరేష్‌రెడ్డి, కార్యదర్శి జూపల్లి నర్సింలు, జాయింట్ సెక్రటరీ లింగాల మహేష్, సభ్యులు అల్వాల కృష్ణ, గంద్యాల నర్సింలు, మాదాసు నాగార్జున, షఫీతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి



చేర్యాల, ఆగస్టు 30, మనం న్యూస్: చేర్యాల, మద్దూరు, దూల్మిట్ట, కొమురవెల్లి మండలాలను కలుపుతూ చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నేటికి మూడవ రోజుకు చేరుకున్నాయి. పబ్లిక్ ప్రాసిక్యూటర్ భూమిగారి మనోహర్, బీజేపి రాష్ట్ర నాయకులు అంకుగారి శశిధర్‌రెడ్డి తదితరులు దీక్ష శిభిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఈ పారంత ప్రజల కోరిక మేరకు చేర్యాలను రెవెన్యూడివిజన్‌గా ప్రకటించాలని కోరారు.

## కాన్గల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎండి. బషీరుద్దీన్



తొగుట, ఆగస్టు 30, మనం న్యూస్: తొగుట మండలం కాన్గల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎండి. బషీరుద్దీన్ ఎన్నికయ్యారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు కాన్గల్ గ్రామంలో పార్టీ కమిటీ వేసినట్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బషీరుద్దీన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ సీనియర్ నాయకులు తెలిపారు. ఉపాధ్యక్షులుగా మరుపల్లి స్వామి గౌడ్, మాదారం చిన్న మల్లయ్య, సలహాదారులుగా సత్యంచారి, షఫీ ఉద్దీన్, సర్వం బిక్షపతి, మంచర్ల వెంకట్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ కమిటీ అధ్యక్షులుగా నాయిని మహేష్, ఉపాధ్యక్షులుగా ఎస్‌కె. చాంద్‌బి, శ్రీరామ్, కోశాధికారిగా పిట్ల నరేష్, ప్రధాన కార్యదర్శిగా ఎండి. సలీం, ప్రచార కమిటీ అధ్యక్షులుగా పిట్ల నగేష్, బూత్ అధ్యక్షులుగా బి. ఎలంధర్‌రెడ్డి, పిట్ల శ్రీకాంత్, ఎస్సీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షులు బత్తుల యాదయ్య, ఉపాధ్యక్షులుగా మాదారం అర్జున్, నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా మాదారం నర్సయ్య, సోషల్ మీడియా అధ్యక్షులుగా సోమగారి హనుమంతరెడ్డి, పిట్ల కుమార్, బిసి సెల్ అధ్యక్షులుగా రేపాక నరసింహులు, ఉపాధ్యక్షులుగా పిట్ల కుమార్, ప్రధాన కార్యదర్శిగా పోతురాజు నరేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి పిట్ల సత్తయ్య, తొగుట మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు స్వామి యాదవ్, మాజీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఎస్. కొండల్‌రెడ్డి, షఫీ ఉద్దీన్, సత్యంచారి, ఎస్. అంజిరెడ్డి, కిష్టారెడ్డి, నాయిని యాదగిరి, గిరి శ్రీనివాస్‌రెడ్డి, దేశిరెడ్డి, కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లిలో పౌర హక్కుల దినోత్సవం



చేర్యాల, ఆగస్టు 30, మనం న్యూస్: చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో ఎస్సీ కాలనీలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కత్తుల కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన సమావేశానికి తహసీల్దార్ రాజేశ్వర్‌రావు పాల్గొని మాట్లాడారు. పౌర హక్కులకు భంగం కలగకుండా కాపాడుకోవాలన్నారు. అంతేకాకుండా కులమత వర్గ భేదం లేకుండా అందరూ కలిసికట్టుగా జీవించాలన్నారు. మూఢనమ్మకాలను నమ్మకూడదని సూచించారు. గతంలో గుడిలో, బడిలో అంటరానితనం ఎక్కువగా ఉండేదని, నీళ్లు కూడా తాగనిచ్చేవారు కాదన్నారు. అందరూ కలిసికట్టుగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు తహసీల్దార్‌కు కత్తుల భాస్కర్‌రెడ్డి ధన్యవాదాలు తెలుపగా గ్రామస్తులతో కలిసి తహసీల్దార్‌కు అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, ఆర్ఐ, పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత, ఎంపిటిసి గూడూరు బాలరాజు, కత్తుల భాస్కర్‌రెడ్డి, ఉప సర్పంచ్ గూడెల్లి మాధవి, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 2న జిల్లా యోగాసన పోటీలు

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 30, మనం న్యూస్: జిలా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న జిల్లా స్థాయి యోగాసన పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, ప్రధాన కార్యదర్శి నిమ్మ శ్రీనివాస్‌రెడ్డిలు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ సిద్దిపేట కోమటి చెరువు సమీపంలోని చంద్రమౌళి గార్డెన్స్‌లో ఉదయం 9 గంటల నుండి పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. 9 -14 ఏళ్ల వారికి సబ్ జూనియర్, 14-18 ఏళ్ల వారికి జూనియర్, 18-28 ఏళ్ల వారికి సీనియర్, 28-35, 35-45, 45-55 ఏళ్ల వారికి మూడు విభాగాల్లో మాస్టర్స్ పోటీలు జరుగుతాయని తెలిపారు. బాలబాలికలకు వేరువేరుగా పోటీలు నిర్వహించడం జరుగుతాయని ట్రెడిషనల్ యోగాసన ఆర్టిస్టిక్ యోగాసన, రిథమిక్ యోగాసన విభాగాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు తమ వయసుధృవీకరణ పత్రాం, బోనఫైడ్‌తోపాటు ఫోటో ను సమర్పించాలని తెలిపారు. ప్రతి విభాగంలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 63022 27030, 91601 39889, 90001 90589 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## యోగా శిక్షకులు సతీష్‌కు జాతీయ అవార్డు

- అభినందనలు తెలిపిన పలువురు ప్రముఖులు





సిద్దిపేట, ఆగస్టు 30, మనం న్యూస్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర యోగా అధ్యయన పరిషత్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ యోగా శిక్షకులు తోట సతీష్‌ను 2023 సంవత్సరానికి గాను జాతీయ బెస్ట్ టెక్నికల్ అఫీషియల్ అవార్డు వరించింది. యోగాసన భారత్ అధ్యక్షులు ఉదిత్ సేథ్, ప్రధాన కార్యదర్శి డా. జయదీప్ ఆర్యలు బుధవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. తెలుగు రాష్ట్రాల నుండి తోట సతీష్‌కు ఈ అవకాశం లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. గత సంవత్సరం జాతీయ క్రీడలకు, ఖేలో ఇండియా గేమ్స్, ఫెడరేషన్ గేమ్స్‌లలో టెక్నికల్ అఫీషియల్‌గా విధులు సమర్థవంతంగా నిర్వహించి జాతీయ స్థాయిలో గుర్తంపు పొందారు. బాల్యంలోనే యోగ సాధనతోపాటు రాటుతేలి జాతీయ స్థాయియోగా పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మెడల్‌తో మెరిశాడు. గత రెండు దశాబ్దాల నుండి నిరంతరంగా యోగా శిక్షణ తరగతులను సిద్దిపేట జిల్లా కేంద్రంగా నిర్వహిస్తున్నారు. కరోనా సమయంలోనూ ఆన్‌లైన్ తరగతులు నిర్వహించి అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా ఖండాల్లోని వేలాదిమందికి భారతీయ యోగా శిక్షణను అందించారు.

### - తోట సతీష్‌కు అభినందనల వెల్లువ

సిద్దిపేటకు చెందిన యోగా శిక్షకులు తోట సతీష్‌కు జాతీయ స్థాయి అవార్డు రావడం పట్ల వివిధ వర్గాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్‌రావు, ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్, వైస్ ప్రెసిడెంట్ రామచంద్రం, జాయింట్ సెక్రటరీ రాంరెడ్డిలు సతీష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. తోట సతీష్‌కు తగిన గుర్తింపు లభించిందని మంత్రి హరీష్‌రావు, జెడ్పి ఛైర్‌పర్సన్ రోజాశర్మ, మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సుతోపాటు పలువురు తోట సతీష్‌ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు పొందాలని, యోగ విద్యతో సమాజాన్ని ఆరోగ్యవంతం చేయాలని ఆకాంక్షించారు.

# అన్నా, చెల్లెళ్ల అనుబంధమే రాఖీ

- నేను నీకు రక్ష..నీవు నాకు రక్ష
- అపూరపమైనది అన్నా, చెల్లెలి ప్రేమ
- అన్న ఆశీర్వాదమే చెల్లెకు బహుమానం
- రాఖీ పౌర్ణమికి మరో పేరు జంధ్యాల పౌర్ణమి
- అన్న ప్రేమకు చెల్లెలు కట్టే చిరుకానుకే రాఖీ
- రాఖీ పండుగ పై "మనం" ప్రత్యేక కథనం....



హుస్నాబాద్,ఆగస్టు 30,(మనం న్యూస్): రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పౌర్ణమి అని కూడా పిలుస్తుంటారు. అన్నా, చెల్లెళ్లు లేదా అక్కా, తమ్ముళ్ళ మధ్యన ప్రేమానురాగాలకు ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకు గాని తమ్మునికి గాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రధాన విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా, చెల్లెల్లు, అక్కా, తమ్ముళ్లు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే రాఖీ. చిన్నప్పటి నుంచి తమతో కలిసి పెరిగిన సోదరీమణులు పెళ్లి అయ్యి అత్తారింటికి వెళ్ళినప్పటికి అంతే రెట్టింపు ప్రేమానురాగాన్నీ అందించాలనే తత్వానికి రాఖీ నాంది అవుతుంది. రాఖీ పౌర్ణమి రోజున సుదూర ప్రాంతాల్లో ఉన్న పెళ్లయిన ఆడపడచులు తమ పుట్టింటికి వెళ్ళి అన్నా, తమ్ముళ్లకు రాఖీలు కట్టి తమ విశాల అనురాగాన్ని తెలియజేస్తారు. రాఖీ డబ్బు పెట్టి కొనే వస్తువు కాదు. కొలమానం లేని అన్న ప్రేమకు చెల్లెలు కట్టే చిరుకానుకే రాఖీ. వేద మంత్రాల సాక్షిగా భార్యకు భర్త కట్టే మంగళసూత్రానికి ఎంత పవిత్రత ఉందో అన్నయ్యకు ప్రేమతో చెల్లి కట్టే రాఖీకి కూడా అంతే పవిత్రత ఉంది. నేటి ఆధునిక కాలంలో బంధాలు, బంధుత్వాలు, మానవత్వాలు మరుగున పడుతున్న నేటి కాలంలో ఇంకా రక్త సంబంధపు వెలుగును సోదరీ, సోదరులలో రక్షబంధన్ మహోన్నతంగా నిలుపుతున్నది. అందుకే రాఖీ పౌర్ణమిని చాలా ఉత్సాహంతో జరుపుకుంటారు. సాధారణంగా జంధ్యాన్ని (జంజరం) ధరించే వారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు. ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజున గాయత్రీ దేవి పూజ చేసి కొత్త యజ్ఞోపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు.

### రక్షాబంధన్ ఎలా ప్రారంభమైందంటే...

పూర్వం దేవతలకు, రాక్షసులకు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీరుడై, తన పరివారమంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచు కుంటాడు. భర్త నిస్సాహయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది. రాక్షస రాజు అమరవాతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకుని భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహన్ని కల్పిస్తుంది. సరిగ్గా ఆరోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ, పరమేశ్వరులను, లక్ష్మీనారా యణులను పూజించి రక్షాను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించి రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు. శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనమే నేడు రాఖీ పండుగగా మనం జరుపుకుంటున్నామని పురాణాలు చెబుతున్నాయి. శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు అతనితో పాటు పాతాళంలో ఉండిపోతాడు. శ్రీమహాలక్ష్మి వెళ్లి బలి చక్రవర్తికి రక్షాబంధం కట్టి, తన భర్తను వైకుంఠానికి తీసుకొనిపోతుంది. అందుకే రక్షాబంధానికి ఇంత ప్రాధాన్యత ఏర్పడింది.

### చరిత్ర చెబుతున్నదేమిటి....

పురాణాలు, ప్రాచీన గ్రంథాలలోనే కాదు. రాఖీ సంప్రదాయం మన చరిత్రలో సజీవంగా సాక్ష్యరిస్తుంది. అలెగ్జాండర్ దేశం మీదకు దండెత్తి వచ్చినప్పుడు, అతడిని తక్షశిల రాజు పురుషోత్తముడు నిలువరించాడు. పురుషోత్తముని చేతిలో తన భర్త హతం అవుతాడనే భయంతో, అలెగ్జాండర్ భార్య రోక్సానా పురుషోత్తముని పతిభిక్ష పెట్టమని వేడుకుంటూ రాఖీ పంపిందట. మొఘల్ పాలనలో చిత్తోడ్ రాజ్యాన్ని ఏలుతున్న కర్నావటి అనే రాణి కూడా అప్పటి మొఘల్ చక్రవర్తి హుమాయున్కి రాఖీని పంపిందని చరిత్ర చెబుతుంది. ఇక రవీంద్రనాథ్ ఠాగూర్ సైతం స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చేందుకు రక్షాబంధాన్ని ప్రోత్సహించారట.

### రాఖీ కట్టే విధానం...

రాఖీ పౌర్ణమి రోజు మహిళలు వారి సోదరుల ఇంటికి వెళ్తారు. ముందుగా తమ సోదరుడికి కుంకుమ బొట్టు పెట్టాలి. కుంకుమ బొట్టు పెట్టిన తర్వాత తల పై అక్షింతలు వేయడం అనవాయితీ.

### రాఖీ కట్టే ముందు

**"యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహబలః"**
**"తేన త్వామభి బద్నామి రక్ష మాచల మాచల"**

అనే శ్లోకాన్ని చదివి రాఖీ కడతారు. రాఖీ కట్టిన తర్వాత తమ సోదరుడిని ఆశీర్వదిస్తూ అక్షింతలు వేయాలి. రాఖీ కట్టిన తర్వాత సోదరీ హరతి ఇస్తారు. ఆనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటారు.

### పలు విధాలుగా శ్రావణ పౌర్ణమి...

- శ్రావణపౌర్ణమి రోజు కేవలం రాఖీ మాత్రమే కాదు ఇతరత్రా ప్రత్యేకతలు కూడా ఆచరిస్తారు. జంధ్యం అనవాయితీ ఉన్న వారు నూతన జంధ్యాన్ని (జంజరం) ధరిస్తారు. అందుకనే దీన్ని జంధ్యాల పౌర్ణమి అని కూడా పిలుస్తారు. ఈ రోజున హయగ్రీవ జయంతిని కూడ జరుపుకుంటారు. బెంగాల్ రాష్ట్రంలో ఝూలన్ పౌర్ణమి పేరుతో రాధాకృష్ణుల విగ్రహాలను ఊయలలో ఉంచి ఉరేగిస్తారు. ఉత్తరాది రాష్ట్రాల్లో 'కజరి పౌర్ణమి' పేరుతో గోదుమ నాట్లు వేస్తారు. సముద్ర తీరంలో ఉండే వారు 'నరాళీ పౌర్ణమి పేరుతో సముద్ర దేవుడికి కొబ్బరికాయలను సమర్పిస్తారు. శ్రావణ పౌర్ణమి రోజున ఎన్ని ఆచారాలు ఉన్న, రక్షాబంధనానికే తొలి ప్రాధాన్యం.

4 మనం
Follow : @Manamnews
గురువారం | హైదరాబాద్
31 | 08 | 2023
www.manamnews.com
epaper.manamnews.com
వరంగల్

- బిఆర్ఎస్ పార్టీలో ట్రిపుల్ రైడ్
- కాంగ్రెస్, బిజెపి పార్టీలో అదే పరిస్థితి
- జనగామను ఏలేది ఏ రెడ్డో
- బిఆర్ఎస్ లో పల్లానా ... పోచంపల్లా ?
- ముత్తిరెడ్డి అవుట్ అన్నట్లేనా?
- ఇద్దరు ఎమ్మెల్సీలే .. ఎవరికి దక్కేనో జనగామ శాసనం
- నియోజకవర్గాన్ని పట్టుకొని పాకులాడే వారికే పట్టం
- గెలిచిన వారెవరైనా సరే నియోజకవర్గాన్ని పట్టించుకోకుంటే తిరగ బోనీయం
- బాస్ ఎవరికి ప్రియారిటి ఇస్తాడోనని కార్యకర్తల టెన్షన్ టెన్షన్

# జనగామ పీఠానికి చిక్కుముడి




పల్లా రాజేశ్వర్ రెడ్డి


పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి


ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి


పొన్నాల లక్ష్మయ్య


గిరి కొండల్ రెడ్డి


కొమ్మూరి ప్రతాపరెడ్డి


ఆరుట్ల దశమంత రెడ్డి


ముక్కెర తిరుపతిరెడ్డి


బేజాడి బీరప్ప

జనగామ, ఆగస్టు 30, మనం ప్రతినిధి : ఎత్తులకుపై ఎత్తులు వేసి ప్రతిపక్ష పార్టీలను ఎలా చిత్తు చేయాలని ఆలోచించే సమయంలో సొంత పార్టీలలోనే కొట్లాటలు ఎమ్మెల్యే అవడం దేవుడెరుగు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలలో టికెట్ దక్కించుకోవడం కోసం సొంత పార్టీలోనే తీవ్ర పోటీ నెలకొంది. జనగామ శాసనసభ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ టికెట్ కోసం ట్రిపుల్ రైడ్ నడుస్తుంది. ఒక బిఆర్ఎస్ పార్టీలోనే కాదు బిజెపి, కాంగ్రెస్ పార్టీలో అదే పరిస్థితి నెలకొంది. మూడు పార్టీల నుంచి అధిక సంఖ్యలో రెడ్డిలే. ఒక్కరు మాత్రమే గట్టి పోటీ నిచ్చే బిసి అభ్యర్థి. ఆ రెడ్డిలలో అందరూ హేమాహేమీలే కానీ టికెట్ దక్కేది ఎవరికో? జనగామ నియోజకవర్గాన్ని రెండు దఫాలుగా శాసనసభ సభ్యుడిగా ఎన్నికైన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పలు వివాదాల్లో చిక్కుకొని సొంత కూతురు తుల్జా భవాని రెడ్డితో విభేదాలు మొదలు కావడంతో టికెట్‌కే ఎసరు వచ్చింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయదుంది మోగించిన పళ్ళ రాజేశ్వర్ రెడ్డి జనగామ టికెట్ పై కన్నేశాడు. మరో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి గత కొంతకాలంగా జనగామ, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గాల్లోని కొన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ముందడుగు వేశాడు. దీంతో పోచంపల్లికి పలువురు బిఆర్ఎస్ కీలక నాయకులు, కార్యకర్తలు దగ్గర కావడంతో జనగామ టికెట్‌పై కన్నేశాడు. కానీ 10 సంవత్సరాలు గా జనగామ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానంటూ టికెట్ నాకు తప్ప ఎవరికి రాదంటూ ధీమా వ్యక్తం చేస్తున్న ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి సొంత పార్టీ కార్యకర్తలే ఈసారి కొత్త నాయకత్వాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. కొత్త నాయకత్వంలోనైనా జనగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకునేందుకు వీలుంటుందేమోనని ఆశలు వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయం నుంచి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి బిఆర్ఎస్ బాస్ కెసిఆర్ వెంటే ఉంటూ వెన్ను తట్టి ప్రోత్సహించ డంతోపాటు ఆర్థికంగా సహాయం అందించడంలో ముందుండేవాడని కానీ పది సంవత్సరాలలో జనగామ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో భూకబ్జాలు చేశాడంటూ తన సొంత కూతురే పోలీస్ స్టేషన్లలో కేసు పెట్టి తన పేరిట చేసిన టువంటి భూమిని తిరిగి మున్సిపాలిటీకి రాసిస్తున్నానని ప్రకటించడంతో అధిష్టానానికి తెలియడంతో జనగామ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ టికెట్‌కు ఎసరు పడింది. దీంతో జనగామ టికెట్ ఆశించేందుకు పలువురు బిఆర్ఎస్ నేతలు తమ తమ బలాలను చూపిం చుకుంటూ ర్యాలీలు నిర్వహిస్తూ టికెట్ తమకి ఇవ్వా లంటూ నినాదాలు చేస్తున్నారు. జనగా మ శా సనసభ టికెట్ కోసం పల్లా రాజేశ్వర్ రెడ్డి కేసీ ఆర్ వద్ద, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కేటీఆర్ వద్ద, ముత్తి రెడ్డి యాద గిరి రెడ్డి కవిత వద్ద పైర వీలు చేసుకుంటున్నారు. వీరే కాకుండా జనగా మ నియోజకవర్గానికి సు పరిచితులైన మండల శ్రీరాములు, మాజీ ఎమ్మె ల్యే నాగపురి రాజలిం గం కుమారుడు నాగపురి కిరణ్ కుమార్ టికెట్ ఆ శిస్తున్నారు. టిక్కెట్టు మాత్రం ఎవరికి వస్తుందో కొన్ని రోజులు వెచి చూడవలసిందేనని పార్టీ నాయకులే చెవులు కోరుకుంటున్నారు. జనగా మ బిఆర్ఎస్ పార్టీ మూడు వర్గాలు చిలిపోవడంతో కార్యకర్తలు ఆ యో మయంలో పడుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో ఇదే తీరు



జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు నాయకులు టికెట్ మాకు ఇవ్వాలంటూ పొన్నాల లక్ష్మయ్య, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఎర్రమల సుధాకర్, గిరి కొండల్ రెడ్డి అధిష్టానం వద్ద పడిగాపులు కాస్తు న్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో బీఫామ్ ఇచ్చేవరకు జనగా మ నియోజకవర్గం టికెట్ ఎవరికి అనేది తెలియదని చెప్తున్నారు.

## బిజెపిలో అదే పరిస్థితి



జనగామ జిల్లా సాధనలో భాగంగా ఆరుట్ల దశమంత రెడ్డి తీవ్రంగా కష్టపడి జిల్లా సాధించుకోవడంలో ప్రముఖ పాత్ర పోషించి బిజెపి టికెట్ కోసం ఆశావాపుల్లో అతను ఒకడి గా నిలిచాడు. బిజెపి అధిష్టానం వద్ద జనగామ టికెట్ నాకు ఇవ్వాలంటూ ముక్కెర తిరుపతి రెడ్డి, బెజాడి బీర ప్ప లైన్‌లో ఉన్నట్టు తెలుస్తుంది.



## పల్లారుగూడలో పర్యటించిన ఎమ్మెల్యే చల్లా

- రూ 85 లక్షలతో గ్రామంలో నూతనంగా వేసిన సిసి రోడ్ల ప్రారంభం
- 1264 మంది రైతులకు రూ 1 కోటి 7 లక్షలకు పైగా విలువైన పంట నష్టపరిహారం చెక్కులు అందుచేత



సంగెం, ఆగస్టు 30, మనం న్యూస్ : సంగెం మండలం పల్లారుగూడ గ్రామంలో బుధవారం స్థానిక శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. పలు కాలనీలలో కాలినడకన తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రూ 85 లక్షలతో నూతనంగా వేసిన సిసి రోడ్లు ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అకాల వర్షాలకు పల్లారుగూడ, విఆర్ఎన్ తండ, వంజరపల్లి, పోచమ్మతండ గ్రామాలలో పంటనష్టపోయిన 1264 మంది రైతులకుగాను 1 కోటి 7 లక్షల 4 వేల రూపాయల విలువచేసే నష్టపరిహారం చెక్కులు రైతులకు ఎమ్మెల్యే అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెకుంట గ్రామంలో పర్యటించిన...

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య, కమిషనర్ రిజ్వాన్ బాషా
- పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులు పరిశీలన



వరంగల్ టౌన్, ఆగస్టు 30, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15 వ డివిజన్ పరిధిలోని గొర్రెకుంట గ్రామంలో పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ రిజ్వాన్ బాషా బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అదేవి ధంగా గ్రామంలో రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోతున్న కు టుంబాలను కలిసి మాట్లాడారు. రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోతున్న వారందరికీ ప్రభుత్వం అందించే డబుల్ బెడ్రూమ్ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇంకా ఎవరైనా ఉన్న వారికి కూడా ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా అధికారులు, రెవెన్యూ అధికారులు, కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందిన కాడికి దోచేశారు

- ప్రభుత్వ భూములే లక్ష్యంగా అక్రమార్కుల ఆగడాలు
- పట్టాలిప్పిస్తామంటూ భారీ ఎత్తున వసూళ్లు ?
- భూమి చూపించకుండానే నకిలీ పాస్ బుక్‌ల సృష్టి
- విచారణ జరిపించాలని ప్రజల డిమాండ్

వెంకటాపురం నుగూరు, ఆగస్ట్ 30, మనం న్యూస్ : నీకు భూమి కావాలా. లక్ష రూపాయలు ఇస్తే ఎకరం భూమి నీ పేరు మీదనే పట్టా చేయిస్తా. మండలంలో ప్రభుత్వ భూమి చాలా ఉంది, అక్కడే నీకు భూమిపై హక్కులు వచ్చేలా చేస్తా. అంటూ మండలంలో కొందరు వ్యక్తులు రైతులను, అమాయక ప్రజలను మోసం చేస్తూ లక్షలాది రూపాయలు వసూలు చేసిన ఉదంతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ముందు పాస్ బుక్ వస్తుంది, తర్వాత ఆన్‌లైన్‌లో ఎక్కుతుంది, అనంతరం అవకాశాన్ని బట్టి భూమి మెల్లిగా మన ఆధీనంలోకి వస్తుంది. అంటూ కొందరు కేటుగాళ్లు మండలంలో దోపిడీకి మార్గం ఎంచుకున్నారు. పెట్టుబడి లేని వ్యాపారం కావడంతో తమ మాటలే పెట్టుబడిగా రైతులను మోసం చేసే పనిలో పడ్డారు. కొందరు వ్యక్తులు కేవలం ఈ వ్యవహారాలతోనే తమ జీవనాధారంగా మలుచుకొని రైతుల వద్దకు వెళ్లి భూమి, పట్టా ఇప్పిస్తామంటూ పలుమార్లు బ్రతిమిలాడి మరి వారి ఇళ్ళ చుట్టూ తిరిగారనే విషయాలు ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి. తప్పుడు మార్గంలో ధనార్జనే ధ్యేయంగా, మాటలే పెట్టుబడిగా రెవెన్యూ శాఖలోని కొందరు అధికారులతో ముందస్తు ఒప్పందాలు చేసుకొని ప్రజలను దోచుకోవడానికి ప్రణాళికలు రూపొందించుకున్నారు. ఇక వారు అనుకున్నదే తడవుగా తమ వ్యూహాలకు పదును పెడుతూ అమాయకులు ఎవరు దొరుకుతారా అని ఎదురుచూస్తూ, వారికి ఎర వేయడానికి ప్రయత్నాలు చేస్తూ ఉండే వారిని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ మాయగాళ్ల మాటలు ఉచ్చులో పడ్డవారు ఇప్పటికే లక్షల రూపాయలు నష్టపోయిన ఘటనలే అధికంగా ఉన్నాయని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ రెవెన్యూ భూములే లక్ష్యంగా గిరిజన ఇతరులను కొందరిని పట్టాల పేరుతో ఇప్పటికే వందల సంఖ్యలో ఈ మాయగాళ్లు మోసం చేశారు. మాయగాళ్ళ మాటలు నమ్మని అనేకమంది వారి వారి నుండి తప్పించుకున్నారు. కేటుగాళ్ల అక్రమ వ్యవహారాలు ఒక్కొక్కటిగా బయట పడుతుండడంతో వారి వారి నుండి తప్పించుకున్న కొందరు రైతులు ఇప్పుడు సంబరపడుతున్నారు. మాయగాళ్ళ మాటలు నమ్మి ఉంటే తాము సైతం తీవ్రంగా నష్టపోయి ఉండేవారని కొందరు రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికే మోసగాళ్ల మాటలు నమ్మి లక్షల రూపాయలు చెల్లించుకున్న వారు మాత్రం లబోదిబోమంటున్నారు. కానీ, బయటకు విషయాలు పొక్కితే తమ పరువు పోతుందని ఆందోళన చెందుతున్నారు.

## కేటుగాళ్ళు తగ్గేదే లేదు...

తమపై ఎవరెన్ని ఆరోపణలు చేసిన తమకేమీ కాదని కేటుగాళ్ళు వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే లక్షలాది రూపాయలు సంపాదించిన కొందరు కేటుగాళ్ళు, జనం సొమ్ముతో దర్జా వెలగబెడుతూ, అందిన కాడికి దోచుకోవడంతో వారి జీవితం సెటిల్ అయిపోయిన పరిస్థితి నెలకొన్నదని అభిప్రాయాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. అనతి కాలంలోనే అప్పుల బారి నుండి ఆదాయం బాటలో నిలిచిన రెవెన్యూ మాయగాళ్లు కొందరు తమకు అయ్యేదేముందని రీతిలో వ్యవహరిస్తున్నార నే విమర్శలు వినిపిస్తున్నాయి. రెండేళ్ల క్రితం వరకు రెండు మండలాల్లోని పలువురు రైతులకు లక్షలాది రూపాయల సొమ్ములు ఎగ్గొట్టిన వ్యక్తి ఇప్పుడు విలాసవంతమైన జీవితం అనుభవిస్తున్న వ్యవహారంపై సైతం ఈ ప్రాంత వాసులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు డబ్బులు చెల్లించకుండా తప్పించుకు తిరుగుతూ, రైతులను ఏడిపించిన వ్యక్తి నేడు రెవెన్యూ కార్యాలయం, అధికారులను నమ్ముకొని లక్షల రూపాయలు సంపాదించాడని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పుడు కూడా అమాయక రైతులు, ప్రజలను మోసం చేసి డబ్బులు సంపాదించాడని పలువురు వాపోతున్నారు. మరికొంతమంది మోసగాళ్లు కొందరు రైతులను బ్రతిమాలి మరి ప్రభుత్వ భూములకు పట్టాలి ఇప్పిస్తామని రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి మరి బ్రతిమాలుతున్నారట. అయితే ఈ వ్యవహారంలో కొందరు రైతులు తమ పేర్లు ఆన్లైన్లో నమోదు జరిగేట్టు చూస్తే డబ్బులు చెల్లిస్తామని ముందస్తుగానే కరాకండిగా తెలపడంతో ఆ కేటుగాళ్లు వారికి ఏమీ చెప్పలేక మెల్లిగా జారుకుంటున్నారని సమాచారం. పట్టాల పేరుతో లక్షలాది రూపాయలు మోసం చేసిన వ్యక్తులపై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, ఇటువంటి నకిలీ బ్రోకర్ల ఆగడాలు అరికట్టి ప్రజలు ఆర్థికంగా నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రజా సమస్యలపై బిజెపి పోరుబాట

- వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు దేవరకొండ అనిల్



హసన్‌పర్తి, ఆగస్టు 30, మనం న్యూస్ : ప్రజా సమస్యలపై బిజెపి పోరుబాట అనే నినాదంతో బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ పెగడపల్లిలో వర్ధన్నపేట నియోజకవర్గం నాయకులు దేవరకొండ అనిల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలోని అత్యధిక మెజార్టీతో గెలిచిన వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ విలీన గ్రామాలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడని ఆరోపించారు. పెగడపల్లి గ్రామంలో ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమైన 9 సంవత్సరాల నుండి పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకటో డివిజన్లో బిజెపి అభ్యర్థి కార్పొరేటర్ గా గెలిచిందనే అక్రోశంతో డివిజన్ అభివృద్ధిని పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలుగా కేవలము కార్పొరేటర్ నిధులైన 50 లక్షలతో కొన్ని అభివృద్ధి పనులు చేయడం జరిగిందని డివిజన్ అభివృద్ధికి నిధుల కోసం ఎమ్మెల్యే, మేయర్, మున్సిపల్ కమీషనర్లను కలిసి ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్ పరిధిలోని ముచ్చర్ల, పలివెలుపుల, ఎర్రగట్టు ప్రాంతాలలో డ్రైనేజీ, అంతర్గత రోడ్లలేక ప్రజలకు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు చేయలేని పని మరోసారి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన తర్వాత చేస్తారా అని తెలిపారు. 9 ఏళ్లుగా ఎలాంటి అభివద్ధి చేయని మిమ్మల్ని రాబోయే ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అనిల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నాంపల్లి శ్రీనివాస్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి జరిగే మాధవి, మాజీ సర్పంచ్ తాబేలు రమేష్, బిట్ల రాజేందర్, లింగాల కుమార్, చల్లా ప్రశాంత్ రెడ్డి, రుద్రారపు స్వామి, అలవాల రాజు, తిరుపతి యాదవ్, సకినాల లింగయ్య, ఎల్ల గౌడ్, బొంత మహిపాల్, పూజారి కుమార్ నందీష్ పాల్గొన్నారు.

## వయో వృద్ధులకు ట్రిబ్యునల్ బెంచ్ వరం

- వారి సమస్యలకు టోల్ ఫ్రీ నెంబర్ -14567
- డాక్టర్ అనితా రెడ్డి



బాలసముద్రం, ఆగస్టు 30, మనం న్యూస్ : అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సీనియర్ సిటిజన్స్ ఆక్ట్, ట్రిబ్యునల్ బెంచ్ పై అవగాహన, సీనియర్ సిటిజన్స్ ఓటు హక్కుపై అవగాహన హన్మకొండలోని లార్డ్ వద్ధాశ్రమంలో ఉన్న వద్ధులకి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ట్రిబ్యునల్ బెంచ్ వద్ధులకు ఎంతో ఉపయోగ పడుతుంది అన్నారు వివిధ వద్ధాశ్రమాలలో ఉన్న వారు తమకు ఎవరు లేరని, ఒంటరి వారిమనే దిగులు చెందవద్దని, వద్ధులకు చేయూత నివ్వడా నికి అందరం ఉన్నామని అన్నారు. నేటికాలంలో వయోవద్ధులను వేధించడం, నిర్లక్ష్యం చేయడం అనేది ఎక్కువగా జరుగుతుందని ఈ విషయం బయట ప్రపంచానికి చెప్పలేని సమస్యగా రూపుదాల్చిందని ఆవేదన వెలిబుచ్చారు. వయోవద్ధుల పట్ల సానుభూతితో కాకుండా సహానుభూతితో చర్యలు అందించాలని కోరారు. వేధింపులకు గురైన వయోవద్ధులు తగు సలహా పునరావాసం నిమిత్తం 14567 టోల్ ఫ్రీ నంబర్లలో సంప్రదించాలని కోరారు. వద్ధులు తమ ఓటు హక్కుని వినియోగించు కోవాలని, పోలింగ్ బూత్ దగ్గరకు రాలేని వారు దరఖాస్తు చేసుకుంటే వారి దగ్గరకు అధికారులు వచ్చి వేయించే వెసులుబాటు ఈసారి ప్రభుత్వం కల్పించిందని వినియోగించు కోవాలని డాక్టర్ అనితా రెడ్డి వద్ధులకు తెలియచేసారు. డాక్టర్ అనితా రెడ్డి తోపాటు, లార్డ్ వద్ధ ఆశ్రయం నిర్వహకులు నరేష్ గౌడ్, అజయ్, వద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## రెరా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తున్న రియల్ ఎస్టేట్ సంస్థలను నియంత్రించాలి

- డాక్టర్ పల్లెపాడు దామోదర్



శ్రీనగర్ కాలనీ, ఆగస్టు 30, మనం న్యూస్ : రెరా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తున్న రియల్ ఎస్టేట్ సంస్థలను నియంత్రించాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డా పల్లెపాడు దామోదర్ కోరారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని రెరా రాష్ట్ర కార్యాలయంలో రెరా చైర్మన్ డా ఎన్ సత్యనారాయణకి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిసిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, ఏఐసిడబ్ల్యూసీ ఉపాధ్యక్షుడు డా ఎం భీం రెడ్డి, సౌత్ రాష్ట్రాల కో– కన్వీనర్ డా హరిప్రియ నేటి కార్యక్రమం పాల్గొన్నారు. తెలంగాణా రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, వరంగల్ జిల్లాలు, పరిసర ప్రాంతాల్లో విచ్చలవిడిగా రియల్ ఎస్టేట్ సంస్థలు భారీ వ్యాపార ప్రకటనలతో, నిర్మాణాలు పూర్తి కాకున్నా, తప్పుడు వాగ్దానాలతో, అడ్వాన్స్ బుకింగ్‌లతో పెద్ద మొత్తంలో డబ్బులను వసూలు చేస్తూ, అనుచిత వ్యాపార విధానాలను అవలంబిస్తున్నారని రెరా చైర్మన్ కు విన్నవించడం జరిగింది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 20 నుండి 50 అంతస్తులకు పైగా హైరైస్ బిల్డింగ్ నిర్మాణాలలో కనీస నాణ్యత ప్రమాణాలు పాటించడం వినియోగదారుల ప్రతినిధులు రెరా చైర్మన్ సత్యన్నారాయణకు తెలిపారు. కాబట్టి వినియోగదారుల్లో రెరా చట్టం 2016 తోపాటు నేషనల్ బిల్డింగ్ కోడ్ 2005, బిల్డింగ్ రూల్స్ 2012, తెలంగాణా మునిసిపాలీటీల చట్టం 2019, వినియోగదారుల రక్షణ చట్టం 2019 అడ్వర్టైజ్‌మెంట్ స్టాండర్డ్స్ నిబంధనలుపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని రెరా చైర్మన్ ను కోరడం జరిగింది.

## గవర్నర్ ఆధ్వర్యంలో రక్షాబంధన్

- కార్యక్రమంలో పాల్గొన్న ఈవి శ్రీనివాస్ రావు



వరంగల్, ఆగస్టు 30, మనం న్యూస్ : బుధవారం రోజున హైదరాబాద్ రాజభవన్ లోని దర్బార్ హాల్లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు డా తమిళిసై సౌందర్ రాజన్ అద్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం జరిగింది. ఈ రక్షాబంధన్ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. రక్షాబంధన్ కార్యక్రమంలో ఈవి శ్రీనివాస్ రావుకు గవర్నర్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమలో తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ అజయ్ మిశ్రా, సీఈఓ మదన్ మోహన్ రావు, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఎం రమేష్, ఓ శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, జిఅమరేందర్ రెడ్డి, నటరాజ్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలానికి ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి కృషి ఫలితమే

- 30 పడకల ఆసుపత్రి మండలానికి జూనియర్ కాలేజ్ మండల కేంద్రంలో సిసి కెమెరాలు
- బషీరాబాద్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి (రాజు పటేల్)



బషీరాబాద్ ఆగస్టు 30 మనం న్యూస్ ;బషీరాబాద్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి (రాజు పటేల్) ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు అభినందనలు తెలపడం జరిగింది ఈ సందర్భంలో బషీరాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు విలేకర్ల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో బషీరాబాద్ మండల కేంద్రంలో 10 కోట్ల 60 లక్షల రూపాయలతో 30 పడకల ఆసుపత్రికి నిధులు మంజూరు చేయడం జరిగింది. మండలానికి జూనియర్ కాలేజ్, మండల కేంద్రంలో సీసీ కెమెరాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి,అలాగే తాండూరు ప్రాంతంలో వెనుకబడిన బషీరాబాద్ మండలానికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో అభివృద్ధిలో ముందడుగు వేస్తుంది. గతంలో ఈ ఆసుపత్రికి నోచుకోక ఎన్నో ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొన్నారు అలాగే రైతులు పాము కాటుకు గురై సకాలంలో వైద్య మందక ప్రాణాలు కోల్పోయిన రోజులు అలాగే గర్భిణీలు కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న రోజులు. కానీ ఎమ్మెల్యే ఇట్టి సమస్యల్ని అన్ని తానై ప్రతి సమస్యని తీర్చే దిశలో ముందున్నారు అందులో భాగమే ఈ 30 పడకల ఆసుపత్రి మంజూరు అలాగే తాండూర్ నియోజకవర్గంలోనే బషీరాబాద్ మండల్ ఎమ్మెల్యే చొరవతో ప్రథమ స్థానంలో ఉందని నాయకులు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో బషీరాబాద్ మండల్ సర్పంచ్ ప్రియాంక, ఎంపీటీసీ రేఖ ఠాకూర్, మాజీ మండల అధ్యక్షులు రాములు నాయక్, బషీరాబాద్ మండల్ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు శాంతాబాయి, కో ఆప్షన్ నెంబర్ రజాక్, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు తహెర్ బాండ్, పార్టీ సీనియర్ నాయకులు రాజన్న, ఎక్స్ ఎంపిటిసి నరేష్ చౌవాన్, సునీల్ ప్రసాద్, నర్సింలు జయరాం చారి, లిట్టు చారి, ఏఎంసీ డైరెక్టర్ జగన్నాథరావు, వార్డు మెంబర్స్ విష్ణు, రాజు గౌడ్, నిరంజన్ గౌడ్, శంకర్, మాజీ ఎంపిటిసి నాగరాజ్, మరియు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు రోహితన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సారూ....!

- మీరు బస్సు పాసుల సాయం ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం
- ప్రతి రోజూ నడుచుకుంటూ వెళుతున్న విద్యార్థులు
- తాండూరు మండల విద్యార్థుల ఆవేదన



తాండూరు ఆగస్టు 30 మనం న్యూస్ ;వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో మాకోసం బస్సు నడిపించేలా చూడాలని తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని మండలంలోని గ్రామాలకు చెందిన విద్యార్థులు వేడుకుంటున్నారు. గ్రామానికి బస్సులు రాకపోవడంతో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అందించిన బస్సు పాసుల సాయం ఫలితం లేకుండా పోతుందని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. తాండూరు మండలంలోని చెంగోల్, చింతామణి పట్నం, పర్వతాపూర్ గ్రామాలకు గత కొన్ని రోజుల నుంచి బస్సులు రావడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. ఆయా గ్రామాల నుంచి పదుల సంఖ్యల్లో విద్యార్థులు బస్సుల్లో వెళ్లివస్తూ చదువుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా చెంగోల్, పర్వతాపూర్, చింతామణి పట్నం గ్రామాల మీదుగా బస్సులు రాకపోవడంతో నడుచుకుంటూ వెళుతున్నారు. బ్యాగులు మోసుకుని ప్రతి రోజూ కిలో మీటర్లు నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అయితే కొన్ని నెలల క్రితమే తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆర్టీసీ బస్సుల్లో వెళ్లే విద్యార్థుల బస్సు ఫాసు ఫీజులను చెల్లించి విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. రూ. లక్షల్లో విద్యార్థుల కోసం చేసిన సాయం తాండూరు మండల విద్యార్థులకు అమలు కాకుండా వృధాగా పోతోంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే సారు స్పందించి గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం కల్పించేలా దృష్టిసారించాలని కోరుతున్నారు. మరోవైపు విద్యార్థుల బస్సు సమస్యను పరిష్కరించాలని,అంబేద్కర్ ప్రజా సంఘం తాండూర్ డివిజన్ కన్వీనర్ వెంకటేష్ మెమొరాండం అందజేశారు., ఆయా గ్రామాల యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు

## ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను రెండోసారి భారీ మెజార్టీతో గెలిపిస్తాం



వికారాబాద్ ఆగస్టు 30 మనం న్యూస్:వికారాబాద్ నియోజ కవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మెతుకు ఆనంద్ పోటీ చేసే అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్ కు ధారూర్ మండల బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు గోవిందరాజు గౌడ్,కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ మెతుకు ఆనంద్ అన్న ను రెండోసారి భారీ మెజార్జితో గెలిపిస్తామని అన్నారు. నాయకులు పార్టీ కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి గెలిపించుకుంటామని వికారాబాద్ నియోజక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్న తోనే సాధ్యం అని రాబోయే ఎన్నికలలో వికారాబాద్ గడ్డమీద గులాబీ జెండా ఎగరవేస్తామని అన్నారు.

# ఓటర్ నమోదుకు వారం రోజులు ప్రత్యేక డ్రైవ్

- ఆన్లైన్ లో ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా ఓటర్ గా నమోదు
- గ్రామపంచాయతీ నుండి జిల్లా స్థాయి వరకు ఓటరు అవగాహన సదస్సులు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి





వికారాబాద్,ఆగస్టు 30 మనం ప్రతినిధి: గ్రామపంచాయతీ నుండి జిల్లా స్థాయి వరకు ఓటరు అవగాహన సదస్సులు కార్యక్రమాలు చేపట్టాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఎన్నికల ప్రక్రియ, ఓటర్ జాబితా నమోదు , మార్పులు, చేర్పులతో పాటు స్వీప్ కార్యక్రమాలపై జిల్లా అధికారులు, ఈఆర్వో, ఏఈఆర్వో, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవో, ఏపీఎం, ఏపీవో, మెప్మా ఆర్పీలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు వీలుగా వారం రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ ను చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయం,ఇంచార్జ్ పేరు, హోదా తో పాటు మొబైల్ నెంబర్ తో కూడిన ఫ్లెక్సీలను ప్రతి కార్యాలయంలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఓటర్ నమోదు ప్రక్రియ సెప్టెంబర్ 19 వరకు ఉన్నందున క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి ఓటరుగా నమోదు కాని వారందరినీ ఓటర్ గా నమోదు చేయాలని అధికారులకు తెలిపారు. జిల్లాలో 18-19 సంవత్సరాలు నిండిన యువతీ, యువకుల ఓటర్ నమోదు తక్కువగా ఉన్నందున నేరుగా ఫామ్-6 ద్వారా లేదా ఆన్లైన్లో ఓటర్ హెల్ప్ లైన్ యాప్ డౌన్లోడ్ చేసుకుని ఓటరుగా నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిల్లో సమావేశాలు నిర్వహించి ఓటర్ నమోదు, మార్పులు చేర్పులు, తొలగింపులను చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఓటు హక్కును వినియోగించుకునే దివ్యాంగులు, 80 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు తమ ఓటు హక్కును వారి ఇంటి వద్ద నుండే వినియోగించుకునే విధంగా అవకాశం కల్పించడం జరుగుతుందని అందుకుగాను ఫారం-8 ద్వారా దరఖాస్తులు తీసుకున్నట్లయితే వారికి తగు సదుపాయం కల్పించేందుకు వీలుగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్వీప్ నోడల్ అధికారిగా అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్, కోఆర్డినేటర్ గా డిటిడిఓ, నియోజకవర్గాల్లో సిడిపిఓలు, మండలాల్లో ఏపీఎంలు, తాండూరు, వికారాబాద్ మున్సిపాలిటీలకు టౌన్ మిషన్ కోఆర్డినేటర్ లు, పరిగి, కొడంగల్ మున్సిపాలిటీలకు సీనియర్ అధికారులను నోడల్ అధికారులుగా నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఈఆర్వోలు, ఎఈఆర్వోలు సమన్వయంతో పని చేస్తూ ఓటర్ నమోదు 100 శాతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటింగ్ శాతం పెరిగేలా అదేవిధంగా ఎలాంటి ప్రలోభాలకు తలోగ్గకుండా ఓటు హక్కు ను వినియోగించుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు వారి కుటుంబ సభ్యుల్లో ఓటరుగా నమోదు చేసుకొని వారిని గుర్తించి నమోదు ప్రక్రియను ఏపిఎంలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మెప్మా పిడి రవికుమార్ ను కలెక్టర్ ఆదేశించారు. జాతీయ ఉపాధి హామీ కూలీలు, వారి కుటుంబాల్లో ఓటు హక్కు నమోదు చేసుకోని వారిని గుర్తించి బూత్ లేవల్ అధికారుల దగ్గర ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేసే బాధ్యత ఏపివోలు తీసుకుని పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్డిఓ ను ఆదేశించారు. ఏపీవో, ఏపీఎంలకు రెండు జతల ఓటర్ జాబితాలను అందించాలని కలెక్టర్ తాసిల్దారును ఆదేశించారు. వారం రోజులపాటు బిఎల్ఓలను అందు బాటులో ఉండే విధంగా తాసిల్దార్లు బాధ్యత వహించాలని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ , లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డిఓలు విజయకుమారి, శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సీలో ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ పోస్టులను భర్తీ చేయాలి

- గతంలో చాలీచాలని పోస్టులు.. నిరుద్యోగుల నిరాశలు...
- చిత్రకళ టీచర్స్ కావాలనే కలలు- కలగానే మిగిలిపోతున్నది...
- డ్రాయింగ్ టీటీసీ పూర్తి చేసుకున్న ప్రతి వ్యక్తి కీ నిరుద్యోగ భృతి అందించాలి
- చిత్రకళాకారుడు సున్నపు అశోక్ ఆవేదన



కోడంగల్ ఆగష్టు 30 మనం న్యూస్ : నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు పెద్దలు కానీ నేడు ఆ బాలల చేతిలో చరవాణి కంప్యూటర్ అంతర్జాలం కోరల్లో చిక్కుకొని తన మనసులో గల మెలకువలకు మభ్యపెడుతున్నారు ఎందుకు.. ఇది తల్లిదండ్రుల తప్పిదమా..చదువుల ఒత్తిడి వల్లనా..పిల్లల్లో సరైన క్రమశిక్షణ లేకపోవడమా.... కాదు. పిల్లల మెదడుకు మేత పెట్టిది, తనలోని ఊహ శక్తిని సృజనాత్మకతలను పెంపొందించేది చిత్రకళ కూడా ఒక భాగమే కాబట్టి పిల్లలకు పాఠశాల స్థాయి నుండి చిత్రకళ నైపుణ్యాలను పెంపొందించే డ్రాయింగ్ టీచర్ల అవసరం ఎంతైనా ఉన్నది. అప్పుడే పిల్లలు చరవాణి కంప్యూటర్ల పై ఆధారపడకుండా తన మెదడుకు పదును పెట్టి కొత్త ఆలోచనల వైపు దృష్టి సారిస్తారు కాబ్బటి సమాజంలో మార్పు రావాలంటే నూతన విద్యా విధానంలో మార్పు రావాలి ఎన్నో ఉన్నతమైన విద్యలు చదివిన లాభం లేకుండా పోతుంది. సరైన ప్రతిభను ప్రోత్సహించే నూతన వ్యవస్థ ఏర్పాటు కావాలి. ఇకనైనా ప్రభుత్వ పాఠశాలల నుండి స్కిల్ డెవలప్మెంట్ విద్య విధానం పటిష్టంగా అమలు చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఊహలకు అందని ఎన్నో పథకాలను ప్రవేశపెడుతు న్నాయి కానీ విద్య విధానంలో సృజనాత్మకతను పెంపొందించే చిత్రకళ ఉపాధ్యాయ వ్యవస్థను ఎందుకు పటిష్టం చేయడం లేదు. మీరు తలుచుకుంటే ఒక్క గురుకులం రెసిడెన్షియల్ స్కూల్ లోనే కాకుండా మా విద్య అర్హతలను బట్టి పల్లెల నుండి పట్టణంలో గల ప్రాథమిపాఠశాల స్థాయి నుండి ఉన్నత పాఠశాలలో కూడా ఎక్కువ మొత్తంలోప్రతేకంగా చిత్రకళ ఉపాధ్యాయ పోస్టులను పెంచి మమ్మల్ని ఆదుకోలేరా..! స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎందరో డ్రాయింగ్ టిటిసి పూర్తి చేసుకున్న నిరు ద్యోగ చిత్రకారుల మనస్సులో కొత్త ఆశలు చిగురించాయి..కాని చాలీచాలని పోస్టులతో మా ఆశలన్నీ నీరు గారి పోతున్నవి.1996- 98 లో డ్రాయింగ్ టిటిసిని పూర్తి చేసుకున్న చిత్రకారులు ఎందరో వయస్సు పైబడిపోయారు. అప్పటి నుండే డీఎస్సీలో ఆర్ట్ టీచర్ పోస్టులను భర్తీ చేయడం లేదు.నాటి నుండి నేటి వరకు పరిస్థితు లు ఇలా ఉంటే భవిష్యత్ లో నేటి తరం నిరుద్యోగ చిత్రకారుల పరిస్థితు లు ఊహకందని ఎత్తులో ఉన్నవి.కాబట్టి ప్రభుత్వ పెద్దలు మాపై పెద్ద మనసు చేసుకొని మా ఆలోచనలను అర్థం చేసుకొని వచ్చే డిఎస్సి నోటిఫికేషన్ లో ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ పోస్టులను ఎక్కువ మొత్తంలో భర్తీ చేయాలని డ్రాయింగ్ టీటీసీని పూర్తి చేసుకున్న ప్రతి నిరుద్యోగ చిత్రకారుడుకి నిరుద్యోగ భృతిని అందించి ఆదుకోవాలని వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం యాంకి గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన నిరుద్యోగ చిత్ర కారుడు డాక్టర్. సున్నపు అశోక్ మీడియా ముందు తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఇది నా ఒక్కడి పరిస్థితి కాదని రాష్ట్రంలో ఎందరో డ్రాయింగ్ టిటిసి పూర్తి చేసుకున్న నిరుద్యోగ చిత్రకారుల మనసులో గల ఎతలు అని ప్రభుత్వం పెద్దలకు కరములెత్తి విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక మన గులాబీ జెండా

- ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,



వికారాబాద్ ఆగస్టు 30 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా,భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి సమక్షంలో బుధవారం నాడు బంట్వారం మండల కేంద్రంలోని సుధాకర్ గౌడ్ ఫంక్షన్ హాల్లో మండల పరిధిలోని మాలసోమారం కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ చెంద్రయ్య తొర్మామిడి వార్డు సభ్యులు సార దీపక్ రొంపల్లి వార్డు సభ్యులు సర్దార్, వెంకటయ్య, నర్సింలు, అనంతయ్య, నర్సిములు బస్వాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటీసీ బాలయ్య,మాజీ వార్డు సభ్యులు మాణెయ్య సీనియర్ నాయకులు మైపాల్ రెడ్డి, మరియు వివిధ గ్రామాల వార్డు మెంబర్లు, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు వారి అనుచరులు మొత్తం కాంగ్రెస్,బిజెపి,బీఎస్పీ పార్టీల నుండి 500 ఐదు వందలు మంది భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, భారత రాష్ట్ర సమితి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ... వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.- పేదింటి ఆడబిడ్డల పెళ్లికి కళ్యాణ కానుకతో నిండు దీవెనలు పంపుతున్న కేసీఆర్ సార్.- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, బుధవారం నాడు వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, బంట్వారం మండల కేంద్రంలోని సుధాకర్ గౌడ్ ఫంక్షన్ హాల్లో బంట్వారం మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూ రైన 34,03,944.రూపాయలు ముప్పై నాలుగు లక్షల మూడు వేల తొమ్మిది వందల నలభై నాలుగు విలువ గల 34 కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండల కేంద్రంలో మూడు కోట్ల నిధులతో అభివృద్ధి

- పనులు ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి ( రాజు పటేల్)

బషీరాబాద్ ఆగస్టు 30 మనం న్యూస్ బషీరాబాద్ మండల కేంద్రంలో సీఎం ప్రత్యేక నిధులతో ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సహకారంతో బషీరాబాద్ మండల కేంద్రంలో బుధవారం రోజు మూడు కోట్ల నిధులతో అభివృద్ధి కొరకై పోచమ్మ దేవాలయం దగ్గర నుండి సిసి రోడ్స్, కు పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, సర్పంచ్ ప్రియాంక శ్రావణ్, బిఆర్ఎస్ పార్టీమాజీ మండల అధ్యక్షుడు రాము నాయక్, మాట్లాడుతూ బషీరాబాద్ మండల కేంద్రంలో అభివృద్ధి కొరకై ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సహకారంతో మూడు కోట్ల నిధు లు అభివృద్ధి కొరకై నిధులు పెద్దగా మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గత ప్రభుత్వాలు అభివృద్ధి కొరకై చాలిచాల నటువంటి నిధులు ఇచ్చేది కానీ మన బషీరాబాద్ మండల ముద్దుబిడ్డ పైలట్ రోహిత్ రెడ్డి ప్రత్యేకంగా మండల కేంద్రానికి మూడు కోట్ల నిధులు ఇచ్చారంటే ఆ ఘనత వారికే దక్కిందని పేర్కొన్నారు. ప్రతి వార్డులో సిసి రోడ్ ము రుగు కాలువలు ఇట్టి నిధులతో బషీరాబాద్ మండల కేంద్రాన్ని అభివృద్ధిలో పతంలో ముందు ఉండాలని వారి ఆకాంక్షాన్ని అన్నారు. ఇన్ని నిధులు మండల కేంద్రానికి ఒకేసారి ఇచ్చినందుకు బషీరాబాద్ మండల కేంద్రం వాసులు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రేఖ పవన్ ఠాకూర్ ,మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు శాంతి భాయ్, నరేష్ చౌహాన్,అబ్దుల్ రజాక్, తాహెర్, రాజన్న నర్సింలు సునీల్ ప్రసాద్, జయరాం చారి, లిట్టు చారి, జగన్నాథరావు, నిరంజన్ గౌడ్, నాగయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## పట్నం మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

కోడంగల్ ఆగష్టు 30 మనం న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఇటీవల మంత్రివర్గంలో సమాచార పౌరసంబం ధాల శాఖ, గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి గా స్థానం పొందిన మంత్రి పట్నంమహేందర్ రెడ్డి బుధవారం రోజు డా'బి ఆర్ అంబేద్కర్ సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరిం చారు. అనంతరం కోడంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తోపాటు పలువురు బిఆర్ ఎస్ నాయకులు మం త్రి పట్నం మహేందర్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి శుభా కాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కోడంగల్ మున్సిపల్ కౌన్సిలర్ ఆర్. మదుసూదన్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, కోట్ల యాదగిరి, మడిగె శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, బాబర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మైకు బహూకరించిన కౌన్సిలర్ శంకర్



కోడంగల్ ఆగష్టు 30 మనం న్యూస్ : కోడంగల్ పుర పాలక మూడవ వార్డు కౌన్సిలర్ శంకర్ నాయక్ పాతకోడంగల్ ప్రాథమిక పాఠశాలకు తన సొంత డబ్బులతో మైకు అందజేశారు. పాఠశాల ప్రార్థనా సమయంలో ప్రార్థనా గీతం పాడుటకు, సాం స్క ృతిక కార్యక్రమాలు నిర్వహించే సమ యంలో మైకు తప్ప కుండా అవసరమవుతుందని గుర్తించిన తాను మైకు అంద జేయడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు శంకర్ నాయక్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇల్లూరి క్రాంతి కుమార్, ఉపాధ్యాయురాలు సంధ్య, పాఠశాల చైర్మన్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

కోడంగల్ ఆగష్టు 30 మనం న్యూస్ : భార తీయ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతిరూపంగా భావించే,రక్షాబంధన్ వేడుకను బుధవారం బొంరాస్ పేట్, దుద్యాల మండలాల కేంద్రాలలోని రెయిన్ బో,నేతాజీ విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా జరుపుకు న్నారు. విద్యా ర్థులకు బాలికలు రాఖీలు కట్టి,నాకు నువ్వు రక్ష,నీకు నేను రక్ష, మనమందరం దేశానికి రక్ష అని చెప్పుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి.రాఘవేందర్ యాదవ్, శ్వేత యాదవ్, ఉపాధ్యాయులు పార్వతి, హైమద్, కవిత,స్వరూప, యాదమ్మ, శ్రీవాణి, నవనీత, సన, శ్రీనివాస్, శ్యామ్, అన్వర్, సాగరిక, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## కిండర్ క్లే స్కూల్‌లో రక్ష బంధన్ వేడుకలు



ఎల్బీనగర్, ఆగస్టు 30(మనం న్యూస్) : చైతన్య పురి పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త పెట్ కిండర్ క్లే స్కూల్‌లో బుధవారం రోజున రక్ష బంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. రక్ష బంధన్ వేడుకలకు చైతన్యపురి పోలీస్ స్టేషన్ సిబ్బందిని స్కూల్ యాజమాన్యం ఆహ్వానించారు.. స్టేషన్ సిబ్బందికి స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, రాఖీలు కట్టి, తిలకం పెట్టి, హారతి ఇచ్చారు. అనంతరం స్టేషన్ సిబ్బంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు స్వీట్ బాక్స్‌లు.. ఇచ్చారు.. ఈ సంద్భంగా స్కూల్ యాజమాన్యం వారు మాట్లాడుతూ.. రక్ష బంధన్ ప్రత్యే కతతో బొట్టువులు రక్షణగా జరుపుకునే వేడుక..రక్ష బంధన్.. ప్రతి విద్యార్థి, తోటి విద్యార్థినిలకు రక్షణగా ఉండాలని అన్నారు.. రక్ష బంధన్ వేడుకల్లో చైతన్యపురి ఇన్స్పెక్టర్ నాగార్జున, సబ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ స్టేషన్ సిబ్బంది, ఇతర పోలీస్ స్టేషన్ సిబ్బంది.. స్కూల్ కరస్పాం డెంట్స్ సునీల్ మొర, రజిత మొర, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో బీఎస్పీ నేతల అరెస్టు

- స్థానిక జనగాం క్రాస్‌రోడ్డులో బైటాయించి రహదారి దిగ్బంధం
- జానయ్యపై అక్రమ కేసులను ఎత్తివేయాలంటు నినాదాలు
- కక్షసాధింపు చర్యలు మంత్రి జగదీష్‌రెడ్డి మానుకోకపోతే బీఎస్పీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా
- ఆందోళనలకు సిద్ధం





సూర్యాపేట ఆగస్టు 30 మనం ప్రతినిధిః ఇటీవల మంత్రి జగదీష్ రెడ్డి సూర్యాపేట జిల్లా కేంద్రంలో డి సిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ పై 70కి పైగా అక్రమ కేసులను పోలీసులతో నమోదు చేయించి కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారంటు జానయ్యకు మద్దతుగా బహుజన్ సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కన్వీనర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపుమేరకు ఆ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు బుధవారం చలో సూర్యాపేట కార్యక్రమంలో భాగంగా మంత్రి జగదీష్‌రెడ్డి క్యాంపు కార్యాలయం ముట్టడించేందుకు జిల్లా నలుమూలల నుండి తరలివచ్చి నిరసన వ్యక్తం చేశారు. మంత్రి క్యాంపు కార్యాలయానికి చేరుకోక ముందే పోలీసులు బిఎస్పీ నాయకులను ఎక్కడిక్కడ అరెస్టులు చేసి సంబంధిత ఠాణాలకు తరలించారు. ఈ సందర్భంగా జనగాం క్రాస్ రోడ్డులో కొంతమంది నాయకులు, కార్యకర్తలు చేరుకుని బిఎస్పీ జెండాలతో రాస్తారోకో నిర్వహించి రోడ్డు పై బైటాయించారు. వెంటనే స్థానిక పోలీసులు అక్కడికి చేరుకుని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ...... మంత్రి జగదీష్‌రెడ్డి బహుజన్ బిడ్డఅయిన వట్టె జానయ్య యాదవ్‌పై అక్రమ కేసులు పెట్టి కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని, దీనిని వెంటనే ఆపకపోతే రాష్ట్ర వ్యాప్తంగా తమ పార్టీ ఉద్యమం ఉదృతం చేస్తుందని హెచ్చరించారు. గత 9 ఏండ్లుగా మంత్రికి అడుగులో అడుగై ఆయన గెలుపుకోసం ఆహర్నిశలు కృషి చేసిన వట్టె జానయ్య ఇప్పుడు భూ కబ్జా దారుడు ఏలా అయ్యాడో ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రికి సవాలు విసిరారు. బహుజనులకు రాజ్యాధికారం దక్కాలనే ఉద్దేశ్యంతో సూర్యాపేట నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో బడుగుబలహీన వర్గాల మద్దతుతో పోటీలో నిలబడతాడనే ఉద్దేశ్యంతో మంత్రి జగదీష్‌రెడ్డి బయపడి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నాడని విమర్శించారు. అంతేకాకుండా జానయ్య అనుచరులను, కుటుంబ సభ్యులను పోలీసులు అరెస్టు చేసి ఎక్కడదాచారో తెలియకుండా మంత్రికి పోలీసులు వత్తాసు పలుకుతూ నియంతలా వ్యవహరిస్తున్నారని ద్వజమెత్తారు. వెంటనే బేషరతుగా మంత్రి ప్రోద్భలంతో పెట్టించిన కేసులను వెనక్కు తీసుకుని జానయ్య తన అనుచరులను విడుదల చేయా లని డిమాండ్‌చేశారు. ఈ ఆరచాక పాలన చేస్తున్న జగదీష్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి ప్రజలకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడిందని విమర్శి ంచారు. నిరసన తెలిపినవారిలో బీఎస్పీ పార్టీ నాయకులు బుడిగ మల్లేష్, దాసారి శ్రీను, యాతకుల సునిల్, లక్ష్మణ్‌స్టాలిన్, శ్రీనివాస్ యాదవ్, కావలి మహేష్, భానుప్రకాశ్, ఎర్ర కృష్ణ, రమేష్, శ్రీనివాస్, మహిళనాయకులు ఉప్పల మంజుల, తదితరులు పాల్గోన్నారు.

పెన్‌పహాడ్‌లో బిఆర్ఎస్ నాయకులు ఉమ్మడి జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ పై కేసులు పెట్టడాన్ని నిరసిస్తు బిఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడి పిలుపు మేరకు బయలుదేరిన ఆ పార్టీకి చెందిన మండల నాయకులను, స్థానిక పోలీస్‌స్టేషన్‌కు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో ఆ పార్టీ నాయకులు రణపంగ శ్రావణ్, బుచ్చిబాబు, రాకేష్, నవీన్, చింటు తదితరులు పాల్గోన్నారు.

## కిడ్జీ ప్లే పాఠశాల నందు ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



సూర్యాపేట టౌన్ ఆగస్టు 30 మనం న్యూస్ః పట్టణంలోని 45వ వార్డులోని కిడ్జీ ప్లే పాఠశాలలో రాకీ పండుగను పురస్కరించుకుని స్థానిక కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ స్నేహ, సోదర భావం పెంపొందించే విధంగా విద్యార్థులకు రక్షాబంధన్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు పరస్పరం రాకీలు కట్టుకుని, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, కరస్పాండెంట్ ఉజ్వల్,ప్రిన్సిపాల్ నిత్య, పంతుళ్లు స్వప్న, స్వాతి, తదితరులు పాల్గోన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన జెట్టి గణేష్ ముదిరాజ్



మునుగోడు ఆగష్టు 30(మనం న్యూస్) : చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన కళ్యాణి అనారోగ్యం సమస్యతో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్నారు వాటికి సంబందించిన మెడికల్ బిల్స్ ,ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రివర్యులు హరీష్ రావు గారి సహకారంతో ప్రభుత్వానికి పంపి వారికి చేయూతగా వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ 60,000 వేల రూపాయల చెక్ నేడు వారి స్వగృహానికి వెళ్లి బాధితురాలికి అందజేసిన హరీష్ అన్న సేవ సమితి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు పార్టీ మునుగోడు మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ జెట్టి గణేష్ ముదిరాజ్.ఈ కార్యక్రమంలో హరీష్ అన్న సేవా సమితి జిల్లా కమిటీ సభ్యులు గోదాల హరీష్ రెడ్డి, ఆఖిల పార్టీ మునుగోడు మండలం కార్మిక విభాగం అధ్యక్షులు కట్కూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ గ్రామ శాఖ అధ్యక్షుడుగా శ్రీకాంత్



తిరుమలగిరి ఆగస్టు 30 మనం న్యూస్ః మండల పరిధిలోని గుండెపురి గ్రామ యూత్ కాంగ్రెస్‌అధ్యక్షుడుగా మేడిదే శ్రీకాంత్ ఎన్ఎస్‌యుఐ గ్రామ శాఖ అధ్యక్షుడుగా అవిరబోయిన సందీప్‌ లను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గుండెపురి ఎంపిటిసి ధారవత్ జమ్మిలాల్, అంబేద్కర్, మీరేష్, బాలకృష్ణ, శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్ భాస్కర్ తదితరులు పాల్గోన్నారు.

## కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



తిరుమలగిరి ఆగస్టు 30 మనం న్యూస్ఃతెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, జగదీష్‌రెడ్డి, సాంస్కృతిక చైర్మన్ ఎమ్మెల్యే రసమయి కిషన్, స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ల చిత్ర పటాలకు మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ..... కళాకారులకు పిఆర్‌సి జీఓ అమలు చేసేందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా పని చేసిన కళాకారుల సేవలను గుర్తించి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 30 శాతం పిఆర్‌సిని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గడ్డం ఉదయ్, రాము, సుధాకర్, నరేందర్, ఉపేందర్, మంజుల, నాగలక్ష్మీ తదితరులు పాల్గోన్నారు.

## స్వయం సేవ సంఘ్ ఆధ్వర్యంలో రక్షా బంధన్



తిరుమలగిరి ఆగస్టు 30 మనం న్యూస్ః మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవ సంఘ్ తిరుమలలో ఎల్సోజు ఆశోక్ ఆధ్వర్యంలో రక్షబంధన్ ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... అలగ్జెండర్ కోసం రోక్సాన తక్షశిల రాజు అయిన పురుషోత్తముని తన సోదరు డిలా భావించి రాకీ కడుతుందని, విశ్వవిజేతగా నిలువాలనే తలంపుతో గ్రీకు యువరాజు అలగ్జండర్ క్రీస్తు పూర్వం 326లో భారత దేశంపూ దండెత్తుతు వచ్చాడని, అప్పటికే పురుషోత్తముడి పరక్రామల గురించి తెలుసుకున్న రోక్సనా ఆయనను అన్నలా భావించి రాఖీ కడుతుందని అన్నలా భావించి ఓడిపోతే చంపవద్దని అలగ్జెండర్ ఓడిపోతే తనకు చూపోద్దని కోరుతుందని తెలిపారు.

## సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలి

- టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



చింతపల్లి ఆగస్టు 30 (మనం న్యూస్): ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలని టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఆరోపించారు. చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వర్ నగర్ (మాల్) పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊరే లక్ష్మణ్ హైదరాబాద్ స్వగృహంలో కలిశారు. అనంతరం ఆయన మాటా డుతూ ..... ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, సంక్షేమ పథకాల విషయంలో కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారికే అందించడం భావ్యం కాదన్నారు. డిండి ఎత్తిపోత ల ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో నిర్వహించకుండా నిలిపివే యడం సరి కాదన్నారు. భూములు కోల్పోయిన రైతులకు పోషిస్తాయిలో నష్టపరిహారం చెల్లించి సత్వరమే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నల్లగొండ, సూర్యాపేట మిర్యాలగూడ, నాగార్జునసా గర్ దేవర కొండ, భువనగిరి, మునుగోడు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ బలప రిచిన అభ్యర్థులను సంపూర్ణ మద్దతు ప్రకటించి గెలుపునకు కృషి చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థా పితం చేసేందుకు ప్రజలందరూ సంఘటితం కావాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏఐసిసి అధినేత్రి సోనియా గాంధీ నేతృత్వంలో ప్రకటిస్తే కెసిఆర్ కేవలం కుటుంబ పరిపాలన చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు నిరంతరం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం :పిల్లుట్ల శ్రీనివాస్



కోదాడ,ఆగష్టు 30మనం న్యూస్: బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయించడం ఆ ప్రజాస్వామ్యమని కోదాడ నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ ఇన్చార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు.బుధవారం నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ ను బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి నాన ఇబ్బందులకు గురిచేస్తుంది దానికి నిరసనగా బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపు మేరకు సూర్యపేటలో బుధవారం మహాధర్నాను ఏర్పాటు చేసినారు. ఈ ధర్నాకు బిఎస్పీ నాయకులు వెళ్లకుండా ఉదయం నాలుగు గంటలకు పిల్లుట్ల శ్రీనివాస్ నివాసంలో ముందస్తు అరెస్ట్ చేసి పట్టణ పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ మహాధర్నా విజయవంతం అయితే బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభు త్వం చేసిన అవినీతి అక్రమాలు బయటకు వస్తాయని ఈ ధర్నాను చెడగొట్టాలనే ఉద్దేశంతో ముందస్తు అరెస్టులు చేస్తున్నారని ఆయన అన్నారు. అధికార పార్టీ ధర్నాలు చేస్తే తప్పులేదు కానీ మేము చేస్తే ముందస్తు అరెస్టు చేయడం ప్రజాస్వామ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నెమ్మాది సురేష్, చంటి తదితరులులను స్టేషన్‌కు తరలించారు.

## నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

- సెప్టెంబర్ రెండో వారంలో ఐటి హబ్ ప్రారంభం
- మున్సిపల్ కమిషనర్ కెవి రమణ చారి



నల్గొండ, ఆగష్టు 30( మనం ప్రతినిధి) : నల్లగొండ పట్టణంలో నీ హైదరాబాద్ రోడ్డులో గల ఐటీ హబ్, ఎస్ ఎల్ బి సి కెనాల్ మధ్య ఉన్న రోడ్డు వెడల్పు పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కె.వి రమణ చారి సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. బుధవారం ఐటి హబ్, రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ రెండో వారంలో ఐటి హబ్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు జరుగుతున్నందున ఐటి హబ్ నుండి ఉదయ సముద్రం వరకు జరుగుతున్న రోడ్డు పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ప్రభుత్వంతో చర్చించి రోడ్డు నిర్మాణ పనులకు 30 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారని తెలిపారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ త్వరగా పూర్తి చేయాలి అన్నారు. పాలిటెక్నిక్ కళాశాల పక్కనే ఉన్న వైకుంఠధామంలో కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. మొక్కలు నాటాలని హరితహారం సిబ్బందికి, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు మున్సిపల్ ఏఈ దిలీప్, ఎస్ఐ శ్రీనివాస్, రోడ్డు కాంట్రాక్టర్,తదితరులు పాల్గొన్నారు.

## యాదవ కులస్తుల ముందస్తు అరెస్ట్

అడవిదేవులపల్లి, ఆగస్టు 30 (మనం న్యూస్): సూర్యాపేట జిల్లాలో డిసిఎంఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ పై అక్రమ కేసులు మోపి అరెస్టు చేసినందుకు నిరసనగా అడవిదేవులపల్లి మండలం నుంచి బయలుదేరిన యాదవ కులస్తులను ముందస్తుగా అడవిదేవులపల్లి పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యాదవ కులస్తులు మాట్లాడుతూ ప్రభుత్వానికి, మంత్రికి యాదవుల భయం ప్రారంభమైంద ని,యాదవుల యొక్క ధైర్యం వారు అనుకుంటే ఏదైనా సాధిస్తారనే విషయం తెలుసు కనుకనే ముందస్తుగా అక్రమంగా అరెస్టులను చేస్తున్నారని అన్నారు . అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేనట్లుగానే అరెస్టులతో యాదవుల చైతన్యాన్ని ఆపడం ఎవరి తరం కాదుఅని, ఈ విషయాన్ని ప్రభుత్వం గ్రహించి వెంటనే జరిగిన దానికి క్షమాపణలు చెబుతూ, ఒట్టే జానయ్య యాదవ్ ఎక్కడున్నారో తెలుపాలని డిమాండ్ చేసినారు.

## మున్నురుకాపు జర్నలిస్టుల ప్లినరీని జయప్రదం చేయాలి



సూర్యాపేట టౌన్ ఆగస్టు 30 మనం న్యూస్ః సెప్టెంబర్ 6న హైదారాబాద్‌లో జరుగు మున్నురుకాపు తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు ప్లినరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర మున్నురుకాపు జర్నలిస్టుల సంఘం కో ఆర్డినేటర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తూడి జనార్ధన్ అన్నారు. బుధవారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో ప్లిన రీ సమావేశానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ... రాష్ట్రంలో పని చేస్తున్న మున్నురుకాపు జర్నలిస్టుల ఐక్యత తెలియజేసేందుకు ఈ ప్లినరీ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుం దని, దీనిలో భాగంగా ప్రస్తుతం జర్నలిస్టులు ఎదుర్కోంటున్న ప్రధాన సమస్యలు హెల్త్ కార్డు, డబుల్ బెడ్‌రూమ్, అక్రిడేషన్, ఇన్సరెన్స్ వంటి సౌకర్యాలను ప్రభుత్వం కల్పించేవిధంగా ప్లీనరీలో తీర్మానం చేయబడు తుందని, దీంతోపాటుగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తు ప్రత్యేక చట్టం తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీటితో పాటు మున్నురు కాపు సంఘానికి సంబంధించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముఖ్యంగా మున్నురు కాపు కార్పోరేషన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరడం జరుగుతుందని పేర్కోన్నారు. అనంతరం మున్నురుకాపు రాష్ట్ర ఉపాధ్యాక్షుడు పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ..... రాష్ట్రంలో మండల పట్టణ, జిల్లా కేంద్రాలలో సూమారు 5000వేల మందికి పైగా జర్నలిస్టులుగా విధులు నిర్వహిస్తున్న మున్నురు కాపు సోదరులంతా సంఘటితమై ప్లినరీకి తరలి వెళ్లాలని సూచించారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలి స్టులకు ప్రభుత్వం చేయుతను ఇవ్వాలని వారికి రావాల్సిన హక్కులను గుర్తించి అమలు అయ్యేవిధంగా చూడాలని సర్కార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మున్నురుకాపు జర్నలిస్టు సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ కొ క్కు ఫణింద్ర, ఆర్గనైజేషన్ సెక్రటరీ బుక్క రాంబాబు, ఉపాధ్యాక్షులు గట్టు ఆశోక్, జైకిసాన్ శ్రీను, కార్యదర్శి చల్ల రామారావు, యూత్ మున్నురుకాపు అధ్యక్షుడు నల్లకుంట్ల సంధీప్, సెక్రటరీ కొండేటి సతీష్, మహ సభ పట్టణ జరనరల్ సెక్రటరీ ఎలిమినేటి రవి తదితరులు పాల్గోన్నారు.

## కిడ్నీ వ్యాధుల సమస్యలపై అవగాహనా సదస్సు



అడవిదేవులపల్లి, ఆగస్టు 30, (మనం న్యూస్) : ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (నేషనల్ ఇన్సిట్యూట్ అఫ్ న్యూట్రిష న్) హైదరాబాద్ టీం ఆధ్వర్యంలో బుధవారం అడవిదేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గోన్య తాండ గ్రామములో ప్రాజెక్ట్ అసిస్టెంట్ హుస్సేన్ , శ్రావణి , ప్రీతి, స్వప్న మూత్రపిండ వ్యాధులు వాటి సమస్యల గురించి అవగాహన కార్యక్రమం మరియు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీ నాయక్, వైద్యాధికారి నిపున్ అర్థర్, మౌనిక, సైదమ్మ ఆశాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



ఆత్మకూర్ ఎస్, ఆగస్టు 30 మనం న్యూస్ః రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై చికిత్స పొందుతు వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని పాతర్లపహాడ్ గ్రామానికిచెందిన పెద్దింటి లింగమల్లు(38) ఈ నెల 20 తేదిన సూర్యాపేటలో నిర్వహించిన సిఎం కేసిఆర్ ప్రగతినివేధిక సభకు తన స్వంత ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా నిమ్మికల్ శివారులో వాహనం అధుపుతప్పి కిందపడటంతో తల, కాళ్లు, చేతులకు బలమైన గాయాలు కావడంతో వెంటనే సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కొరకు అక్కడి నుండి హైదారాబాద్ యశోద ఆసుప్రతికి తరలించి చికిత్స తీసుకుని అనంతరం ఖమ్మంలోని తెలంగాణ ఆసుపత్రిలో చేరారు. అక్కడే చికిత్స పొందుతున్న లింగమల్లు బుధవారం మృతి చెందారు. మృతుని భార్య సుజాత పిర్యాధుమేరకు కేసును నమోదు చేసి, ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు. మృతునికి కుమారుడు, కూతురులు ఉన్నారు.

# వృద్ధుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో చర్యలు

- సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వృద్ధుల కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్
- ప్రతి సీనియర్ సిటీజన్‌కు గుర్తింపు కార్డు జారీ
- రాబోయే ఎన్నికలలో వృద్ధులంతా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలి
- వృద్ధుల కేసులను సకాలంలో పరిష్కరించేలా కట్టుదిట్టమైన చర్యలు
- వృద్ధుల సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నం.14567
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్





పెద్దపల్లి,ఆగస్టు 30, (మనంప్రతినిధి): వృద్ధుల సమస్యలను పరిష్కరించడంలో చి త్తశుద్ధితో చర్యలు తీసుకుంటామని జిల్లా క లెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవా రం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వయోవృ ద్ధుల పోషణ సంక్షేమ చట్టం అ మలుపై ని ర్వహించిన సీనియర్ సిటీజెన్ జిల్లా కమిటి సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జే.అరు ణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈసమావేశం లో వృద్ధులు తమ సమస్యలను తెలిపారు. వృద్ధులకు ఆర్టీసీ బస్సులలో రాయితీ క ల్పించాలని, బస్సులలో వృద్ధులకు కొన్ని సీ ట్లు కేటాయించాలని, ఆసుపత్రిలో ప్రత్యేక క్యూల్‌లైన్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో ప్ర త్యేక డేకేర్ సెంటర్లు, వెల్నెస్ సెంటర్లు ఏ



ర్పాట్లు చేయాలని వృద్ధులు కోరారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ తల్లిదం డ్రుల వయో వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం, నియ మావళి కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుం టామని అన్నారు. వృ ద్ధులు, పిల్లలు సరిగ్గా చూసుకోని పక్షంలో రెవె న్యూ డివిజన్ అధికారికి దరఖాస్తు అందిస్తే నిర్దేశిత సమయంలో హియ రింగ్ ఏర్పాటు చేసి ఆర్డర్‌పాస్ చేసే విధంగా ఆదేశాలు జారీ చేశామని, పిల్లలకు ఇచ్చిన ఆస్తుల ను సైతం వెనక్కి తీసుకునే అవకాశాన్ని చట్టం కల్పించిందని కలెక్టర్ అ న్నారు. తల్లిదండ్రుల, వయోవృద్ధుల సంక్షేమ పోషణ చట్టంపై విస్తృతంగా ప్రచారం కల్పించే దిశగా చర్యలు తీసుకుం టామని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 186మంది సీనియర్ సిటీజన్ కు గుర్తింపు కార్డులు ఇచ్చా మని, వచ్చే సమావేశం నాటికి ప్రతి సీని యర్ సిటీజన్‌కు గుర్తింపు కార్డు అందించే విధంగా చర్యలు తీసుకోవా లని కలెక్టర్ అధికారులకు సూచిం చారు. వృద్ధుల కోసం ప్రభుత్వ ఆసు పత్రులలో ప్రత్యేక కౌంటర్లు, క్యూలై న్ ఏర్పాటు చేస్తామని, వృద్ధులకు అవసరమైన వైద్య సదుపాయాలు స కాలంలో అందించే దిశగా చర్యలు తీసుకుంటామని, సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వృద్ధులకు ఉండే వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమ అధి కారి కార్యాలయంలో వృద్ధుల కోసం ఏ ర్పాటు చేసే డెస్క్‌లో వృద్ధులు వారి దరఖాస్తులు అందిస్తే, వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసి ఆ దరఖాస్తు పరిష్కారం అయ్యే దిశగా హెల్ప్ డెస్క్ పరిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిధిలో ఆర్టీసీ బ స్సులలో వృద్ధులకు సీట్లుకే టాయించే దిశగా డిపో మేనేజర్ల ద్వారా చర్య లు తీసుకుంటామని, వృ ద్ధులకు బస్సు, రైల్ ప్రయాణంలో రాయితీ క ల్పన ప్రభుత్వ పాలసీ అంశమని దానిపై ప్రభుత్వానికి లేఖ పంపుతా మని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వృద్ధుల కోసం రెండు ప్రత్యేక సెంటర్ల్‌లో ప్రత్యేక ట్రైనర్ల ద్వా రా యోగ, లాఫింగ్ క్లాసెస్ శిక్షణ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రాబోయే ఎన్నికలలో భాగస్వామి అ య్యేందుకు వృద్ధులంతా ఓటరు జాబితాలో తమ పేర్లను చెక్ చేసుకో వాలని, తమ ఇంటితో పా టు, చుట్టుప్రక్కల వారు, స్నేహితులు, బం దువులు, ఆర్హత ఉన్న ప్ర తి ఒక్క రూ ఓటర్‌గా నమోదు అయ్యేలా చూ డాలని, పోలింగ్ రోజున వృద్ధు లంతా తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకొని యువ తకు మార్గ దర్శకంగా నిలవాలని కలెక్టర్ కోరా రు. వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం అమలుపై ప్రతినెల సమావేశం నిర్వహించు కొని పనుల పు రో గతిపై చ ర్చించుకోవడం జరుగుతుందని తెలి పారు. స్థానిక సంస్థల అదనపు కలె క్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ వృద్ధు ల పోషణ సంరక్షణ చ ట్టం ప్రకారం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పు డు పరిశీలిస్తూ పరిష్క రించే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. వృద్ధులు ఓ టరు జాబి తాలో తమ పేర్లు సరిచూసుకోవాలని, రాబోయే ఎన్నికలలో ఓటు హ క్కు తప్పనిస రిగా వినియోగించు కోవాలని అద నపు కలెక్టర్ సూచిం చారు.

ఈసమావే శంలో జిల్లా సంక్షేమ, స్వీప్ ఆక్టివి టీస్ జిల్లా నో డల్ అధికారి రౌఫ్‌ఖాన్, గోదావరిఖని సీనియర్ సిటీజన్ అసోసియేషన్ అధ్య క్షులు పి.టి. స్వామి, కల్వచెర్ల సమాజ అవగాహన సేవ నిర్వహుకు లు నూనె రాజేశం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయ్ అసోసి యేష న్ పెద్దపల్లి జిల్లా ప్రెసిడెంట్ జీవన్‌రాజు, రిటైర్డ్ టీచర్ ఏసుందరి, రెడ్ క్రాస్ కన్వీనర్ కావేటి రాజగోపాల్, సంబంధిత అధికారులు, తదిత రు లు పాల్గొన్నారు.

## రేణికుంటలో పౌర హక్కుల దినోత్సవం



తిమ్మాపూర్, ఆగస్టు 30, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తి మ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో బుధవారం సర్పంచ్ బో యిని కొమురయ్య ఆధ్వర్యంలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్ అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలవేసిన అనంతరం సభ కా ర్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు, సర్పంచ్ బోయిని కొమురయ్య మాట్లాడుతూప్రతి నెల 30వ తేదీన పౌర హ క్కుల దినోత్సవంగా నిర్వహిస్తూ అంటరానితనాన్ని, అస్పృశ్యకతను రూపు మాపడామే పౌర హక్కుల దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని, గ్రామంలో ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా క లిసి మెలిసి మేమంతా ఒకటే అనే భావనతో ఉండాలని, అంటరా నితనం పట్ల ఆమడ దూరంలో ఉండాలని, రాజ్యాంగం ద్వారా పొందిన హక్కుల ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవా లని అన్నారు. అనంతరం వైస్ ఎంపీపీ ల్యా గల వీరారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండా లని, కుల,మతాల తార తమ్యం లేకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కిరణ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అనీల్, ఉ ప సర్పంచ్ కుంభం శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువ జన సంఘం మండల అధ్యక్షులు పారునంది జలపతి, ఎండోమెంట్ అధి కారి శ్రీనివాస్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కుంబాల లత, పం చాయతీ కార్యదర్శి రమేష్, వా ర్డు సభ్యులు, ఆశా కార్యకర్తలు, అంగ న్వాడి, మహిళా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రేకుర్తి కంటి ఆసుపత్రిని సందర్శించిన వైస్ ఛాన్సలర్



కొత్తపల్లి, ఆగస్టు 30. (మనం న్యూస్): శాతవాహన యూనివర్సి టీ వైస్ ఛాన్సెలర్ శంకసాల మల్లేష్ బుధవారం సతీస మేతంగా ల గీయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ ఉదారనేత్ర వైద్యశాలను సందర్శించా రు. మరియు కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఆ తరువాత ఆసుప త్రి లోని ప్రతివిభాగాన్ని సందర్శించి ఆసుపత్రి చేస్తున్న సేవలను కొ ని యాడారు. ఆసుపత్రిలో ప్రారంభించిన నూతన విభాగాలైన మెల్లక న్ను, రెటిన మరియు గ్లాకోమా గురించి ఆయా పరీక్ష పరికరాలను నేత్ర జ్యోతి పథకానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ కొండ వేణు మూర్తి, ట్రస్ట్ సభ్యుడు కోలఅన్నా రెడ్డి మరియు యూనివర్సిటీ అధికారులు, రిజిస్ట్రార్ వరప్రసాద్, ఫైనాన్స్ ఆఫీసర్ రవీందర్ మరియు సూపరింటెండెంట్ హరికిషన్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఆడబిడ్డలకు అండగా ఉంటా

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, ఆగస్టు 30. (మనం న్యూస్) : రామగుండం ని యోజకవర్గంలోని ఆడబిడ్డలకు ఒక అన్నగా ఎల్లప్పుడూ అండగా ఉం టానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రాఖీ పౌ ర్ణమిని పురస్కరించుకొని బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో ఎమ్మెల్యే చందర్‌కు అధిక సంఖ్యలో మహిళలు రాఖీ లు కట్టారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృ త్వంలో తెలంగాణ ఆడపడుచులందరూ ఎంతో సంతోషమైన జీ వితాన్ని గడుపుతున్నారని అన్నారు. నిరుపేద యువతి పెళ్లికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేరిట లక్షా 116 రూపాయలను సీఎం కేసీఆర్ ఒక పెద్దన్నగా అందిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా రామగుం డం నియోజకవర్గంలోని నిరుపేద ఆడపడుచులు ఆర్థికంగా నిలదొ క్కుకోవడం కోసం విజయమ్మ ఫౌండేషన్ ద్వారా అనేక సాధికారత కేంద్రాలను ఏర్పాటు చేసి కుట్టు మిషన్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, బ్యూటీషియన్ కోర్సులను ఉచితంగా అందిస్తున్నామని, ప్రతి మహిళా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరా రు. విజయమ్మ ఫౌండేషన్ బాధ్యులు ఎడెల్లి శ్యాం ఆధ్వర్యంలో జరి గిన ఈ కార్యక్రమంలో సత్యవతి, శ్రీదేవి, రెహనా, కవిత తదితరులు పాల్గొన్నారు.

## సుందరగిరిలో హోమియోపతి వైద్య శిబిరం

చిగురుమామిడి, ఆగస్టు 30, (మనం న్యూస్): సుందరగిరిలో హోమియోపతి డిస్పెన్సరీ డాక్టర్. అఫ్సన సుందరగిరి గ్రామంలోని బుధవారం ప్రజలకు వైద్య సేవలు అందించి, సీసనల్ వ్యాధుల గు రించి అవగాహన కల్పించారు. వృద్ధులు ఎక్కువగా నొప్పులకు పెయి న్ కిల్లర్స్‌మందులు వాడటానికి బదులు, హోమియోపతి మందులు వాడటం మంచిదని తెలిపారు. అదే విధంగా హోమియోపతి మందు ల అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిగురు మామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దర్మ నాయక్, గ్రా మ ప్రజలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ కబ్జాలు ప్రోత్సహిస్తున్న మంత్రి కొప్పుల

- హామీల అమలు పై బహిరంగ చర్చకు సిద్ధం
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మన్ కుమార్



వెల్గటూర్, ఆగస్టు 30. (మనం న్యూస్): అధికార పార్టీ నాయకుల భూ కబ్జాలను మంత్రి కొప్పుల ప్రోత్సహిస్తున్నారని, బీ ఆర్ ఎస్ ఎన్నికల మేనిఫెస్టో హామీల అమలులో బహిరంగ చర్చకు తాము సిద్దమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మన్ కుమార్ మంత్రి కొప్పుల ఈశ్వ ర్‌కు సవాల్ విసిరారు. బుధవారం రాజారాంపల్లి గ్రామంలోని ఎండపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ హామీల అమలులో మాట తప్పదు మడమ తిప్పదు అని, మంత్రి హరీష్ రావు కర్ణాటక ప్రభుత్వ పథకాలను విమర్శిస్తున్నార ని అక్కడ ప్రభుత్వం హామీలను అమలు చేస్తుందని గుర్తు చేశారు, బుధ వారం గృహలక్ష్మి పథకాన్ని చారిత్రాత్మకంగా ప్రారంభించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట తిప్పని మడమ తిప్పని పార్టీ అని, తెలంగాణ రా ష్ట్రం ఇస్తే ఆంధ్రాలో పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా ఇచ్చిన మాట కు కట్టుబడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రైతు డిక్లరేషన్, యువత డిక్లరేషన్, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లను అధికారంలోకి వచ్చిన తక్షణమే అమలు పరుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం ధర్మపురికి 500 కోట్ల రూపాయలు ఇస్తామని, నీటి పారుదల విషయంలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రక టించినప్పటికీ ఇప్పటికీ హామీలు నెరవేర్చలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన దళితులకు మూడు ఎకరాల భూమి హామీ ఏమైందని ప్రశ్నిం చారు నియోజకవర్గంలో ధర్మారం, ఖిలా వనపర్తి, నర్సింగాపూర్, గాదేప ల్లి గ్రామాలలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి బీఆర్ఎస్ ప్రజాప్రతిని ధుల చేతుల్లో కబ్జాకు గురైన మంత్రి ఎందుకు మౌనంగా ఉన్నారని ప్ర శ్నించారు. కరోనా సమయంలో ఎల్ ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ ద్వా రా ఎంత మందికి వైద్య సదుపాయం అందించారో చెప్పాలని సవాల్ చే శారు. ధర్మపురిలో నిర్వహించిన జాబ్ మేళాలో ఎంతమంది యువతకు ఉద్యోగాలు ఇప్పించారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చే శారు. త్వరలో ధర్మపురి నియోజక వర్గంలో టి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పర్యటిస్తారని పిసిసి అధ్యక్షుడి సమక్షంలో ధర్మపురి డిక్లరేషన్ ప్రక టించి అమలు చేసి చూపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి గాజుల విజయ్, గాజుల లక్ష్మణ్, సోమిశెట్టి రమేష్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మాచర్ల సంజీవ్, గెల్లు శ్రీనివాస్, వెంకటస్వామి, గాజుల శ్రీ నివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే రమేష్ బాబు



వేములవాడ టౌన్, ఆగస్టు 30, (మనం న్యూస్): వేముల వాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు బుధవారం ప్రగతిభ వన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు (వ్యవసా యరంగ వ్యవహారాలు)గా తనను నియమించినందుకు ము ఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎమ్మెల్యే రమేశ్ బాబు ధన్యవాదాలు తెలి పారు. ఈ సందర్భంగా రమేశ్ బాబు మాట్లాడుతూ వ్యవసా య రంగంలో నెలకొన్న ఆరు దశాబ్దాల వ్యవసాయ సంక్షోభా న్ని, స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కేవలం ద శాబ్ధికాలంలోపే అధిగమించిందని తెలిపారు.సిఎం కేసీఆర్ దా ర్శనికతతో తెలంగాణ రాష్ట్రం నేడు వ్యవసాయ విధానాల అమలు, వ్యవసాయాభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచిం ద ని రమేశ్ బాబు తెలిపారు. సిఎం సారథ్యంలో వ్యవసాయ అభి వృద్ధి, రెండవ దశలో భవిష్యత్తు సవాళ్లకు సిద్ధమౌతున్న సమ యంలో సిఎం కేసీఆర్ తనకు అప్పగించిన బాధ్యతను చిత్తశు ద్ధితో నిర్వ హిస్తానని ఎమ్మెల్యే రమేశ్ బాబు తెలిపారు. అనంత రం సిఎం కే సీఆర్ చెన్నమనేనికి శుభాకాంక్షలు తెలిపార

# నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపిన కేసీఆర్, కేటీఆర్

- పద్మశాలీల సంక్షేమానికి కృషి
- రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్



గోదావరిఖని,ఆగష్టు 30, (మనం న్యూస్): నేతన్నలను కడుపులో పె ట్టుకుని కాపాడుతుంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని ... నెతన్నల జీవి తాల్లో వెలుగులు నింపింది సిఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్ లని రామగుం డం శాసనసభ్యులు కోరుకంటి చందర్ అన్నారు.బుధవారం 26 వ డి విజన్‌లో 20 లక్షల రూపాయల నిధులతో పద్మశాలి సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో నెతన్నలను పట్టించుకోలేదని, తె లంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెత కార్మికులకు ఆసరా పథకం,భీమా అంది స్తుందని అన్నారు. ఆర్థికంగా అదుకోవాలనీ బతుకమ్మ చీరాల తయారికి నేత కార్మికులకు అందించడం జరిగిందన్నారు. రామగుండం నియోజక వర్గం పద్మశాలి కులబంధవులకు కమ్యూనిటీ భవన నిర్మాణం ,మార్కం డేయ దేవాలయంలో బోర్ వెల్ ఏర్పాటు చేయాలనీ కోరిన వెంటనే వా రికి 20 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, బోర్ వెల్ ఏర్పాటు చేయిం చడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సకల వర్గాల సంక్షేమ కోసం అహర్నిషలు కృషి చేస్తున్న కేసీఆర్ని హ్యాట్రిక్ సిఎంగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కు మార్, మున్సిపల్ కమీషనర్ నాగేశ్వరరావు, కార్పొరేటర్లు బాదె అంజలి దేవి, బాల రాజ్ కుమార్, పద్మశాలి కుల సంఘ నాయకులు ఆడప శంక ర్ ,మండల సత్యనారాయణ, సిరిమల్ల జయరాములు, నూతి తిరుపతి, చిప్ప రాజేశం, అనుముల భద్రయ్య, అందె సదానందం, అనుముల క శావతి, తౌటం రాజేష్, కనుగంటి నారాయణ, నంబయ్య, రాజబాబు, కొండ సంపత్, సిరిమల్ల మధు, గాలి లింగయ్య, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో రక్షాబంధన్ వేడుకలు

- అన్నాచెల్లెళ్ల ప్రేమానురాగాలే ఈ రక్షాబంధన్
- గాయత్రి విద్యాసంస్థల ఆధినేత అల్లెంకి శ్రీనివాస్



పెద్దపల్లి, ఆగష్టు 30, (మనం ప్రతినిధి): అన్నా చెల్లెళ్ల ప్రే మానురాగాలే ఈరక్షాబంధన్ అని గాయత్రి విద్యాసంస్థల ఆధి నేత అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ,ఫీజీ కళాశాలలో మరియు గాయత్రి విద్యానికేత న్‌లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రక్షబం దన్ వేడుకల సందర్బంగా మహిళా ఉపాధ్యాయురాలు అంద రూ పాల్గొని కళాశాలలోని ఉపాధ్యాయులకు మరియు గాయత్రి విద్యాసంస్థల ఆధినేత అల్లెంకి శ్రీనివాస్‌కు సోదరా భావంతో రాఖి కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ల ప్రేమానురాగాలకు, అప్యా యత, అనురాగాలకి ప్రతీక ఈరాఖీ బంధన్ అని అన్నారు. పా ఠశాల పిల్లల్లో కూడా సోదర సోదరీమణుల మధ్య ఉండే ప్రే మ, అప్యాయతలను కలిగించి, ఒకరి పట్ల ఒకరికి, మన యొ క్క సంస్కృతీ సాంప్రదాయాలు, పండుగల పట్ల నేటి తరం పిల్లలకి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, పిఇటి నవీన్, ఉపాధ్యాయ బృందం, మ హిళా ఉపాధ్యాయురాళ్లు శారద, రజిత, ఆమని, శ్రీవిద్య, సర స్వతి, రవళి పాల్గొని అక్కాచెల్లెళ్ల మరియు అన్నాదమ్ముల ప్రా ముఖ్యతను తెలియజేశారు. నీకునేను రక్షా, నాకు నువ్వు రక్ష, మనము దేశానికి రక్ష అని నినాదంతో రాఖి పౌర్ణమి శుభాకాం క్షలు తెలిపారు.

# మోసపూరిత వాగ్దానాలు చేసి ముఖం చాటేసిన కెసిఆర్

- ఛాయ్ విత్ పొన్నం కార్యక్రమం
- ఘన స్వాగతం పలికిన కార్యకర్తలు



చిగురుమామిడి, ఆగస్టు 30, (మనంన్యూస్)దత్తత తీసుకుంటున్నాని దావత్ ఇచ్చి చెప్పి ముఖం చాటేసిన మోసకారి కేసీఆర్ అని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అ భ్యర్థిగా దరఖాస్తు చేసుకుని తొలిసారిగా చిగురుమామిడి మండలం చిన్న ములుకనూర్ గ్రామానికి వచ్చిబస్టాండ్ చౌరస్తా నుండి శ్రీ వేంకటేశ్వరస్వా మి దేవాలయం వరకు గ్రామస్థులతో కలిసి కాలినడక శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బస్టాండ్ చౌరసా ్తలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పూదరి వేణుగోపాల్ ఆధ్వర్యంలోపొ న్నంకు కార్యకర్తలు, గ్రామస్తులు బుధవారం ఘన స్వాగతం పలికారు. అ భిమానులు పొన్నంకు పూలమాల వేసి శాలువా సత్కరించారు. అనంత రం బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఛాయ్ విత్ పొన్నం కార్యక్రమం లో పాల్గొన్న పొన్నం ప్రభాకర్ గ్రామస్థులతో కలిసి ఛాయ్ తాగారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో పొన్నం మాట్లాడుతూచిన్న ములుకనూర్ గ్రామాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత తీసుకుని ఎన్నెన్నో మోసపూరిత వాగ్దానాలు చేసి ముఖం చాటేసిన ఆయన పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నా రు. ఫంక్షన్ హాల్ కట్టిస్తానని, మినీ ట్యాంక్ బండ్ చేస్తానని, ఊరును అ ద్దం తునకలాగా చేస్తానని ఊరందరికీ దావత్ ఇచ్చి చెప్పి అడ్రస్ లేకుం డా పోయాడని ఎద్దేవా చేశారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మం చిరోజులు వస్తాయని మీబిడ్డగా హామీ ఇస్తున్నట్లు పొన్నం ప్రభాకర్ చె ప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికారప్రతినిధి దాస రి ప్రవీణ్ కుమార్ నేత, ఉప సర్పంచ్ పైడిపల్లి నరేష్, వార్డు సభ్యులు అనీల్, చివరాల వంశీకృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిట్టల రాజు, మాజీ ఉపసర్పంచ్ సాంబారి బాబు, గజ్జల రాములు, ముస్కుల ప్రభా కర్ రెడ్డి, వంగపల్లి సాయిలు, బూస చంద్రయ్య, రంగు శ్రీధర్, వంగల రాము, బండారుపెల్లి ఆంజనేయ గౌడ్, చిలువేరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగాల సంక్షేమానికి కృషి చేస్తా

- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు



తొర్రూరు, ఆగస్టు 30, (మనం న్యూస్): బేడ బుడగ జంగాల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి దయాకర్ రావు చొరవతో తొర్రూరు లోని అన్నారం రోడ్డులో బేడ బుడగ జంగాలకు ఫంక్షన్ హాల్ నిర్మాణం నిమిత్తం ఎకరా భూమి, రూ. 1 కోటి కేటాయించారు. దానికి హర్షం వ్యక్తం చేస్తూ హనుమకొండలో మంత్రిని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, తొర్రూరు మున్సిపల్ కౌన్సిలర్లు తూర్పాటి సంగీత రవి, పేర్ల యమునా జంపన్నల ఆధ్వర్యంలో బేడ బుడగ జంగాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. భూకేటాయింపు, నిధుల మంజూరుకు సంబంధించిన ఉత్తర్వుల ప్రతులను మంత్రి జంగాల నాయకులకు అందజేశారు. అనంతరం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రి దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. బేడ బుడగ జంగాల సామాజిక వర్గానికి సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యమిస్తున్నట్లు, దళిత బంధు లబ్ధిదారుల ఎంపికలోనూ వారికి సముచిత ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. తొర్రూరు మండలంలో ఎంపీపీ, మూడు కౌన్సిలర్ పదవులు బేడ బుడగ జంగాలకు కేటాయించి వారి రాజకీయ అభ్యున్నతికి పాటుపడుతున్నట్లు తెలిపారు. 30 ఏండ్ల కిందటే కేసీఆర్ ఎస్సీల ఉన్నతికి దళిత చైతన్య జ్యోతిని తీసుకొచ్చారని, దాని స్ఫూర్తితోనే దళిత బంధుకు శ్రీకారం చుట్టారని వెల్లడించారు. పథకం అమలుకు ఇప్పటి వరకు రూ.3,600 కోట్లు వెచ్చించి 35 వేల యూనిట్లను గ్రౌండింగ్ చేశారని చెప్పారు. ఈ ఏడాది బడ్జెట్లో పథకానికి రూ.17,700 కోట్లు కేటాయించినట్టు వివరించారు. మొత్తం రాష్ట్రంలోని సుమారు 19 లక్షల కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనున్నదని తెలిపారు. ఈ సందర్భంగా సానిక ప్రజాప్రతిని మాట్లాడుతూ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ బేడ బుడగ జంగాలకు డివిజన్ కేంద్రంలో స్థలం కేటాయించి, ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం అభినందనీయమని, రాబోయే రోజుల్లో బేడ బుడగ జంగాలు మంత్రి దయాకర్ రావు వెంట ఉండి భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ అల్లం అర్జున్ రాజ్, అమ్మపురం సర్పంచ్ కడెం యాకయ్య, నాయకులు కిన్నెర పాండు,చార్ల కృష్ణ,గంధం గోపాల్, తూర్పాటి నాగరాజు, పత్తి శ్రీనివాస్,పస్తం సైదులు, లింగమల్లు,కిన్నెర గురవయ్య, చిల్లా వెంకటేశ్వర్లు, సాయి ముఖేష్,శ్రీపాటి ముఖేష్, సిరిపాటి లచ్చన్న, గురువయ్య, అల్లం మస్తాన్,తులసి రామ్, మస్తాన్, రేబల్లి కృష్ణమూర్తి, వస్తం శశాంక్, శీను,కళ్యాణి నగేష్,తోట సాగర్,రూబేష్ లు పాల్గొన్నారు.

## తాళ్లపూసపల్లిలో జడ్పీ నిధులతో సోలార్ లైట్ సిస్టం ఏర్పాటు



కేసముద్రం, ఆగస్టు 30,(మనం న్యూస్): తాళ్ల పూసపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ రావుల విజిత రవిచందర్ రెడ్డి కోరి న వెంటనే జడ్పీటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి స్పందించి ఆయన ని ధుల నుంచి లక్ష్య ముప్పాయి వేల రూపాయలతో సోలార్ లైట్ సిస్టమ్‌ను మంగళవారం రోజున గ్రామంలోని బొడ్రాయి దగ్గర ఏర్పాటు చేశారు. దీంతో గ్రామ సర్పంచ్ రావుల విజిత రవిచం దర్ రెడ్డి గ్రామ అభివృద్ధికి సహకారం చేస్తున్న జెడ్పిటిసి శ్రీనా థ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ సోలార్ లైట్ సిస్టంతో రాత్రిపూట కరెంటు లేకున్నా కూడా వెలుగు ఉంటుందని, గ్రామ ప్రజలకు, రైతులకు, వాహదారులకు తేలుకాటు, పాముకాటు, ఇతరత్రా ప్రమాదాలు జరగకుండా కాపాడుకోవచ్చని ఆయన తెలిపారు.

## బిఆర్ఎస్‌లో పలు పార్టీల నుండి చేరిక



కురవి, ఆగస్టు 30, (మనం న్యూస్): కందికొండ గ్రామం నుంచి కాంగ్రెస్, సిపిఎం నుండి 20 కుటుంబాలు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి రెడ్యా నాయక్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కందికొండ గ్రామ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి సురేష్, వడ్డూరి మహేష్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

- పార్టీలోకి ఆహ్వానించిన ఝాన్సీ రెడ్డి



పెద్దవంగర, ఆగస్టు 30, (మనం న్యూస్): మండలంలోని పోచంపల్లి గ్రామం నుండి బుధవారం రోజున కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. బిఆర్ఎస్ మాజీ ఎంపిటీసీ భాస్కర్, సీనియర్ నాయకులు కనుకుంట్ల వెంకన్న, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సుదగాని నరసయ్య, యూత్ అధ్యక్షులు సుధగాని కార్తీక్, లకు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో సుధాగాని అశోక్, శ్రీకాంత్, హరీష్, మల్లేష్, శ్రీకాంత్ తదితరులు చేరారు

## బీఎస్పీ నాయకుల అరెస్ట్

పెద్దవంగర, ఆగస్టు 30, (మనం న్యూస్): రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తలపెట్టిన చలో సూర్యాపేట సభకు బుధవారం రోజున బయలుదేరిన పెద్దవంగర బీఎస్పీ మండల అధ్యక్షులు రాంపాక కిరణ్‌తో పాటు రాంపాక అనిల్, అనిల్ నాయక్, సందీప్ తోపాటు మరికొంతమందిని బీఎస్పీ చలో సూర్యపేట సభకు వెళ్లకుండా అడ్డుకొని పెద్దవంగర పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాంపాక కిరణ్ మాట్లాడుతూ ఇలా సభలకు వెళ్లకుండా అడ్డుకోవడం నీచమైన చర్య అని, ప్రభుత్వానికి త్వరలో తగిన గుణపాఠం చెబుతామని, ఇలాంటి అక్రమ అరెస్టులను సహించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## డబల్ బెడ్ రూమ్‌లు నిర్మించిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



కురవి, ఆగస్ట్ 30, (మనం న్యూస్): మండల కేంద్ర పరిధిలోని 30 డబుల్ బెడ్ రూమ్ లను నాసిరకంగా నిర్మించిన కాంట్రాక్టర్ పై సమగ్ర విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గిరిజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ లను సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు పునరావాసం కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా రూ.1.50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 30 డబల్ బెడ్ రూమ్ లను కాంట్రాక్టర్ కాసులకు కక్కుర్తి పడి నిర్మాణ పనులు నాసిరకంగా చేపట్టి ప్రభుత్వాన్ని మోసం చేశాడని, నియంత్రించాల్సిన అధికారులు చూసి చూడనట్టుగ వదిలేయడంతో కాలని లో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్తితి నెలకొందని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తిస్థాయిలో పనులు పూర్తవక ముందే నిరుపేద గిరిజనులు, చెంచు, ఎరుకల కులాల కు చెందిన వారికి కేటాయించి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోక నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విద్యుత్ సౌకర్యం లేక అంధకారంలో నే జీవించాల్సిన దుస్థితి నెలకొందని, దీనికి తోడు అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కురుస్తున్న వర్షాలకు కాలనీ మొత్తం బురదమయంగా మారి నివాస ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నిర్మాణ పనులు పూర్తవకముందే ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలకు కేటాయించారంటే డబల్ బెడ్ రూమ్ ల నిర్మాణంలో ఎంత స్థాయిలో అవినీతి జరిగిందో అద్దం పట్టినట్లు కనిపిస్తుందని. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరువ తీసుకొని కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. డబల్ బెడ్ రూమ్ నిర్మాణంలో జరిగిన అవినీతిపై న సమగ్ర విచారణ చేపట్టి కాంట్రాక్టర్ పై చట్ట రిత్యా చర్యలతో పాటు లైసెన్సును కూడా రద్దు చేయాలని, నిర్మాణ పనులకు సంబంధించిన సంబంధిత అధికారులపై కూడ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, సీతారాం నాయక్, దేవా నాయక్, రాజా, కాలనీవాసులు రాములమ్మ, రమేష్, విజయ పాల్గొన్నారు.

## అలుపెరగకుండా ఎంఎల్ఏ వనమా విస్తృత పర్యటనలు

- మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- వార్డుల్లో పాదయాత్రల ద్వారా ప్రజలతో మమేకం
- 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 30, (మనం ప్రతినిధి): కొత్తగూడెం పట్టణంలోనో మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో అలుపెరగకుండా కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు విస్తృత పర్యటనలు చేస్తున్నారు. బుధవారం మున్సిపాలిటీలోని పలు వార్డులలో వనమా పాదయాత్ర నిర్వహించి ప్రజలతో మమేకమయ్యారు. ఏడు పదులు దాటిన వయసులో కూడా ఎమ్మెల్యే వనమా అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ఔరా అనిపించుకుంటున్నారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ, కొత్తగూడెం అభివృద్ధిలో తన ముద్ర చెరగనిదని తెలిపారు. రామవరం పట్టణంలో ఎమ్మెల్యే వనమా విస్తృతంగా పర్యటించి సుమారు రూ.30 కోట్ల అభివృద్ధిపనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అభివృద్ధి చేసిన తనకు మాత్రమే ప్రజల మద్దతు కోరే హక్కు ఉందని, చివరి రక్తపు బొట్టు వరకు కొత్తగూడెం ప్రజలకు సేవ చేస్తానని, ప్రజలే దేవుళ్లు నేను పూజారిని మాత్రమేనని వనమా తెలిపారు. తెలంగాణ సిఎం కే.సి.ఆర్, మంత్రి కేటిఆర్ల సూచనలే తనకు ఆదర్శమని, తానున్నా లేకున్నా అభివృద్ధి చిరస్మరణీయంగా నిలిచిపోవాలన్నదే తన ధ్యేయమని వనమా తెలిపారు. పదవులున్నా లేకున్నా 40 సంవత్సరాల నుండి కొత్తగూడెం ప్రజలకు సేవ చేస్తునే ఉన్నానని, వార్డు మెంబర్ నుండి మంత్రి స్థాయి వరకు కొత్తగూడెం ప్రజలు ఆశీర్వదించబట్టే ఎదిగినా, ఒదిగి ఉన్నానని వనమా తెలిపారు. కొత్తగూడెం పాల్వంచ పట్టణాలను జంటనగరాలుగా తీర్చిదిద్దుతున్నానని 25 కిలోమీటర్ల దూరం సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశానని, కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఆదర్శనియోజకవర్గంగా తీర్చిదిద్దుటకు సాయశక్తులా పనిచేస్తున్నానని, కొత్తగూడెం అభివృద్ధిలో తనకు ఎవరు సాటిలేరని ఎంఎల్ఏ వనమా ఛాలెంజ్ విసిరారు.రాబోయే ఎన్నికల్లో నిలబడేవాళ్లు, ఏమి అభివృద్ధి చేశారని ఆత్మవిమవర్శ చేసుకోవాలని, కొత్తగూడెం ప్రజలు చైతన్యవంతులు డబ్బు సంచులకు అమ్ముడుపోయేవారు కారని వనమా గుర్తుచేశారు.తనకంటే ఎవరైనా కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని నిరూపిస్తే రాజకీయాలనుండి విశ్రమిసానని వనమా సవాల్ చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రతి బస్తీలు, ప్రతి గ్రామాల్లో తాను చేసిన అభివృద్ధి కనబడుతుందని, ఎవరెన్ని కుట్రలు చేసినా, కేసిఆర్ చలువతో విజయం సాధిస్తానని వనమా ఆత్మవిశ్వాసంతో పేర్కొన్నారు.ఎమ్మెల్యే వనమా విస్తృత పర్యటన సందర్భంగా వార్డులలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు, అభిమానులు వనమాకు అపూర్వ స్వాగతం పలికారు.రామవరంలో ఉదయం నుండి సాయంత్రం వరకు వయస్సును లెక్కచేయకుండా వనమా విస్తృతంగా పర్యటించారు. చిట్టిరామవరంలో ఎమ్మెల్యే వనమా బంజార మహిళలతో నృత్యం చేసారు. రామ వరం వనమా పర్యటన ముందు భారీ ద్విచక్రవాహన ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేంద్రరావు, మున్సిపల్ చైర్పర్సన్ కాపుసీతాలక్ష్మి, కౌన్సిలర్లు మోరె రూప, కూరపాటి విజయలక్ష్మి, కోలాపురి ధర్మరాజు, వేముల ప్రసాద్, పల్లపు లక్ష్మణ్, పులిగీత, పరమేష్ యాదవ్, కంచర్ల జమలయ్య, మునిగడపు పద్మ, భూక్యా శ్రీను, బి.ఆర్.ఎస్. నాయకులు ఎంఏ రజాక్, కాసుల వెంకట్ , జేవిఎస్ చౌదరి, మోరె రమేష్, గౌస్, కూరపాటి సుధాకర్, బాలాజీనాయక్, భూక్యా శ్రీను, మజీద్, సురేందర్, పురుషోత్తం, రెడ్డి బ్రదర్స్, తొగరు రాజశేఖర్, ఆవునూరి చంద్రయ్య, కొయ్యాడ శ్రీను, దొమ్మేటి నాగేశ్వరరావు, సూర్యనారాయణ, పితాని సత్యనారాయణ, అరుణ్ మరియు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు మరియు మున్సిపల్ శాఖాధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బేషరత్‌గా రెగ్యులరైజ్ చేస్తాం !

- సెకండ్ ఏఎన్ఎంలకు పొంగులేటి శ్రీనివాస రెడ్డి హామీ

ఖమ్మం, ఆగస్టు 30, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని... రాగానే ఎటువంటి షరతులు లేకుండానే సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేస్తామని... పార్టీ పక్షాన ఇది తన హామీ అని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. గత పదిహేను రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలకు సంఘీభావం తెలుపుతూ ఖమ్మం సమీకృత కలెక్టరేట్ ఎదుట ధర్నాచౌక్ లో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ గత 15,16 ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 4500 మందిని రెగ్యులరైజ్ చేయాలని కోరితే అందుకు రాష్ట్ర ప్రభుత్వం పరీక్షలు పెడతామని, ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఇలాంటి షరతులు విధిస్తుందని ఇది సమంజసం కాదని మండిపడ్డారు. ఏళ్లుగా పనిచేస్తున్న వారికి ఖచ్చితమైన అవగాహన ఉంటుందని బేషరత్తుగా వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేయకపోయినా ఖచ్చితంగా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వారి డిమాండ్లను బేషరత్తుగా పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఏఎన్ఎం సోదరీమణులు పొంగులేటి శీనన్నకు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సంఘీభావం తెలిపిన వారిలో పొంగులేటితో పాటు కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ బాబు తదితరులు ఉన్నారు.

### సల్లంగ చూడు తల్లి...!

ఖమ్మం రూరల్ : తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఎదులాపురం గ్రామంలోని సూర్యనగర్ లో జరిగిన శ్రీ ముత్యాలమ్మతల్లి, పోతురాజు స్వామి వార్ల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ప్రజలందరినీ సల్లంగ చూడు తల్లి అని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు పొంగులేటిని ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, కల్లెం వెంకట రెడ్డి, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, సుదగాని ఉపేందర్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మెండె వెంకటేష్ యాదవ్, కర్లపూడి భద్రకాళి, గునిగంటి రమేష్, మహేష్, బాణోతు హరి, సురేష్ తదితరులు ఉన్నారు.

## గ్యాస్ ధర తగ్గింపుపై హర్షం

- మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం



తొర్రూర్, ఆగస్టు 30, (మనం న్యూస్): దేశ వ్యాప్తంగా రక్షాబంధన్ పండుగ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ వంట గ్యాస్ ధరను రూ'200/తగ్గించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తొర్రూరు లో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా తొర్రూరు అర్బన్ మండలం అధ్యక్షురాలు పల్లె రజిత మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ రక్షాబంధన్ పండుగ కానుకగా గ్యాస్ ధరను తగ్గించారని, పేద ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించే నిర్ణయం ప్రధాని మోడీ తీసుకున్నారని తెలిపారు. పది కోట్ల మంది ఉజ్వల యోజ నలబ్ధిదారులకు రూ'400/మేరకు గ్యాస్ ధరను తగ్గించడం హర్షణీ యం అని తెలిపారు. 33 కోట్ల మంది పేద, మధ్యతరగతి కుటుంబాల కు, 10 కోట్ల మంది ఉజ్వల యోజన లబ్దిదారులకు తీవ్ర ఆర్థిక భారం తగ్గించే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ ఈ నిర్ణయం తీసుకోవడం మహిళా లోకానికి రాఖీ పండుగ శుభ కానుక ఇచ్చినందుకు వారికి మ హిళా లోకం తరుపున ధన్యవాదాలు తెలిపారు. పేదల కష్టాలు తెలిసిన వ్యక్తిగా, స్వయంగా పేదరికాన్ని అనుభవించిన వ్యక్తిగా మోడీ అనుని త్యం పేదల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని తెలి పారు. మహిళలంతా ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ వారికి ఎల్లవేళలా అండగా ఉండి మరిన్ని అభివృద్ధి, సంక్షే మ కార్యక్రమాలను చేపట్టేందుకు తోడ్పాటు అందించాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, సరస్వతి, నాగలక్ష్మి, కీర్తి, యమున, రజియా, వరలక్ష్మి, ఉమ, యశోద, మంజుల, రామతార, తదితరులు పాల్గొన్నారు.

## వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ విగ్రహ పునఃప్రతిష్టకు ప్రతి ఒక్కరూ రావాలి



పెద్దవంగర, ఆగస్టు 30, (మనం న్యూస్): ఆదికావ్యం రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షిపుట్టిన ఊరుగా ప్రసిద్ధి చెందిన వల్మిడి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహాల ప్రతిష్టాపనకు ప్రతి ఒక్కరూ రావాలని బిఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు, బుధవారం రోజున మండలంలోని వడ్డేకొత్తపల్లితో పాటు వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు కరపత్రాలను పంచుతూ సెప్టెంబరు ఒకటో తేదీ నుండి నాలుగో తేదీ వరకు జరిగే అత్యంత వైభవోపేతంగా, అంగరంగ వైభవంగా విగ్రహాల ప్రతిష్టాపన జరుగుతుందని, నాలుగో తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు, శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి వారు మంగళ శాసనములతో శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహాల ప్రతిష్టాపన జరుగుతుందని, ఈ మహత్తర కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు కేశబోయిన కుమారస్వామి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, రైతు కోఆర్డినేటర్ మల్లికార్జున చారి, ఊషయ్య, సుభాష్, వెంకటేశ్వర్లు, శ్రీను, నవీన్, యాదగిరి, మహిళా సంఘం సిఏలు కామరతి, నిర్మల, మహిళ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి



తొర్రూరు, ఆగస్టు 30, (మనం న్యూస్): విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు దిడ్డి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి మోత్కూరి వెంకటేశ్వర్లు తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్నతి పేరిట కొనసాగుతున్న ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం ప్రతినిధులు సందర్శించారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ....విద్యార్థులకు చదవడం, రాయడం వచ్చేలా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రయోగాత్మక బోధనకు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో మార్పు తీసుకురావడానికి, వారి భవితకు బాటలు వేయడానికి ఉన్నతి కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ గుగులోతు రాము, హెచ్ఎం బీవీ రావు, ఉపాధ్యాయులు సుధాకరాచారి, దామోదర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

## కొత్త పుంతలు తొక్కుతున్న రేషన్ మాఫియా

అశ్వాపురంచ, ఆగస్టు 30, (మనం న్యూస్) : రూట్ మార్చిన రేషన్ బియ్యం మాఫియా డాన్‌లు కొత్త అవతారం పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారానికి అడ్డాగా మారింది. గ్రామస్తులు నిత్యం ఆదే పనిగా వ్యాపారం కొనసాగిస్తూ టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యం సేకరించి నిల్వ చేసి గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్నారు. పోలీసులు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నా వ్యాపారం మాత్రం ఆపడంలేదు. బియ్యం కొనుగోలులో బడా నాయకుల హస్తం ఉందని తెలుస్తుంది వివరాల్లోకి వెళితే రేషన్ బియ్యాన్ని 25 కేజీల బ్యాగులు. చేసుకొని. భద్రాచలంలో పలు కాలనీలో విక్రయిస్తున్న రేషన్ మాఫియా డాన్‌లు ఒక్కొక్క బ్యాగు 1175 రూపాయలకు విక్రయిస్తున్నారు ఈ విక్రయిస్తున్న సదరు వ్యక్తి ఫోన్ నెంబర్ కూడా వాళ్ళకి ఇచ్చినట్టు. చెపుతున్నా బాధితులు తనది అశ్వాపురం అని చెప్పి మహిళలను మోసం చేసిన సదరు విక్రయదారుడు. అసలు ఈ రేషన్ బియ్యం ఎక్కడినుంచి వస్తున్నాయి ఎవరు ఇస్తున్నారు అనేది తెలియాలి.

# ప్రతి మున్సిపాలిటీలో నిరంతరాయంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు

- నిర్వహణకు రెండు మోడల్ వార్డులను ఎంపిక
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక

భద్రాద్రి కొత్తగూడెం, ఆగష్టు 30, (మనం ప్రతినిధి) : ప్రతి మున్సిపాల్టీలో నిరంతరాయంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు మోడల్గా రెండు వార్డులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక మున్సిపల్ కమిషనర్లును ఆదేశించారు . బుధవారం ఐడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలులో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ, హరితహారం, సమీకృత మార్కెట్లు నిర్మాణం, వైకుంఠదామాలు, టిఎస్బి పాస్, స్పోరట్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, పట్టణ ప్రగతి, సియం హామీలు, స్వచ్ఛ సర్వేక్షన్ అర్బన్, ఇంటిపన్నులు వసూళ్లు, మరణ ధృవీకరణ పత్రాలు జారీ, మెప్మా తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుద్య కార్యక్రమాలు నిర్వహణకు ప్రతి మున్సిపాల్టీలో రెండు వార్డులను మోడల్గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. మురుగునీటి నిల్వలు పేరుకుపోయిన ప్రాంతాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ వేయాలని చెప్పారు. దోమలు వ్యాప్తి జరుగకుండా విస్తృతంగా ఫాగింగ్ చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. డిఆర్సిసి కేంద్రాల్లో పొడి వ్యర్థాలు విక్రయాలు చేపట్టాలని చెప్పారు. స్వచ్ఛ వాహనాలు నిర్వహణతీరును పరిశీలించిన కలెక్టర్ మరమ్మత్తులకు గురైన వాహనాలకు మరమ్మత్తులు నిర్వహించి వినియోగంలోకి తేవాలని చెప్పారు. హరితహారంలో నిర్ధేశించిన మేర మొక్కలు నాటాలని, నాటిన



ప్రతి మొక్క సంరక్షణ చర్యలు చేపట్టడంతో పాటు జియో ట్యాగింగ్ చేయాలని చెప్పారు. వారం రోజుల్లో హరితహారంలో కేటాయించిన లక్ష్యం మేర మొక్కలు నాటే ప్రక్రియను పూర్తి చేయాలని చెప్పారు. మున్సిపాల్టీలోని 103 వార్డుల్లో బృహాత్ పకృతి వనాలు ఏర్పాటు చేయాల్సి ఉన్నందున ఇప్పటి వరకు 91 పూర్తి చేసి 158092 మొక్కలు నాటినట్లు చెప్పారు. 103 ప్రాంతాల్లో తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 67 ప్రాంతాల్లో ప్రాంగణాలు ఏర్పాటు చేశామని, మిగిలిన 36 ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. సమీకృత నాన్ వెజ్ బ్లాకులు సెప్టెంబర్ నెలాఖరు వరకు పూర్తి చేయాలని చెప్పారు. మార్కెట్లు ఏర్పాటు ఆవశ్యకత ఎంతో ఉందని, పనులు వేగవంతం చేయాలని సూచించారు. నిరంతరం పనులు పర్యవేక్షణ చేస్తూ వేగవంతం చేయాలని ప్రజారోగ్య ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాల్వంచ, ఇల్లందు, మణుగూరులలో యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు . గ్రీన్ బడ్జెట్ కేటాయింపుపై నివేదికలు అందచేయాలని చెప్పారు. నిర్మాణాలు పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు, మంజూరైన పనులను గ్రౌండింగ్ చేయాలని చెప్పారు. సియం హామి పనులు తక్షణం ప్రారంభించాలని చెప్పారు. స్వచ్ఛ సర్వేక్షన్ అర్బన్ కార్యక్రమంలో నిర్దేశించిన విధంగా సిటిజన్స్ ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సూచించారు. పారిశుద్య కార్యక్రమాలు, ఇంటిపన్నులు వసూళ్లపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని స్పష్టం చేశారు. వృద్ధాప్య పింఛన్లు తీసుకుంటూ మరణించిన స్పౌజ్లకు పింఛను మంజూరుకు విచారణ ప్రక్రియ పూర్తి చేసి పోర్టల్లో అప్లోడ్ చేయాలని చెప్పారు. పింఛన్లు అప్లోడ్ ప్రక్రియపై ప్రతి రోజు నివేదికలు అందచేయాలని చెప్పారు. పెండింగ్ ఉన్న వృద్ధాప్య పింఛను స్పౌజ్ దరఖాస్తులు శుక్రవారం వరకు విచారణ నిర్వహించి అప్డేట్ చేయాలని చెప్పారు. మున్సిపాల్టీలలో జరుగుతున్న పనుల్లో ప్రగతి రావాలని, నత్తనడకన జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇల్లందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, మున్సిపల్ ప్రత్యేక అధికారులు అర్జున్, పురందర్, అలీం, మున్సిపల్ కమిషనర్లు రఘు, స్వామి, కుమారస్వామి, ఉమామహేశ్వరావు, ప్రజారోగ్య ఈఈ రంజిత్, డిఈ శ్రీనివాస్, డిఈలు, ఏఈలు, టిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రాజ్యం రావాలని.. శీనన్న మంత్రి కావాలని...

- ఇనుగుర్తి నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర
- క్యాంపు కార్యాలయంలో యువకులను అభినందించిన పొంగులేటి



ఖమ్మం, ఆగష్టు 30, (మనం న్యూస్) : కాంగ్రెస్ రాజ్యం రావాలని... పొంగులేటి శీనన్న మంత్రి కావాలని కాంక్షిస్తూ మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం నుంచి ఖమ్మం వరకు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గుజ్జునూరి వినోద్ ఆధ్వర్యంలో పలువురు యువకులు పాదయాత్ర నిర్వహించారు. ఈ నెల 28న (సోమవారం) మొదలైన పాదయాత్ర బుధవారం ఖమ్మం చేరుకుంది. ఖమ్మంలోని పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయంలో ఆయన్ను కలుసుకోని తమ ఆకాంక్షను వెలిబుచ్చారు. ప్రజల ఆశీస్సులు, దీవెనలతో తప్పకుండా కాంగ్రెస్ పార్టీనే రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వస్తుందని పొంగులేటి శీనన్న పేర్కొన్నారు. పాదయాత్ర గా వచ్చిన వారిని పేరుపేరునా శీనన్న అభినందించారు. పాదయాత్రగా వచ్చిన వారిలో గుజ్జునూరి వినోద్ తో పాటు దండు అజయ్, నకిరకంటి బాబు, ఇసంపల్లి సంపత్, ఇసంపల్లి గణేష్, తమ్మడపల్లి రాకేష్, దేవులపల్లి ప్రవీణ్, నాగెల్లి సుధీర్ తదితరులు ఉన్నారు.

## ధూపదీప నైవేద్యం కింద ఇచ్చే మొత్తం పెంపు

- హర్షం వ్యక్తం చేసిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ



ఖమ్మం, ఆగష్టు 30, (మనం బ్యూరో) : రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయంలో ధూపదీప నైవేద్యం కింద నెలకు ఇచ్చే మొత్తం 6000 నుంచి పది వేల రూపాయలకు పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఆలయానికి రూ.2వేల నుండి రూ.4000 రూపాయలకు, అర్చకులకు గౌరవ వేతనం రూ.2,500 నుండి రూ.6000 రూపాయలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని వివరించారు.విప్రహిత బ్రాహ్మణ సంక్షేమ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు దాన్ని అమలు చేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి హామీకి అనుగుణంగా దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. అర్చకుల దీర్ఘకాలిక సమస్యను నేడు ఆచరణలోకి తేవడంతో రాష్ట్ర వ్యాప్తంగా అర్చకులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, వారందరి తరుపున సిఎం కేసీఆర్కు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## సెప్టెంబర్ నెలాఖరుకు అన్ని హంగులతో 108 ఇళ్లు అందించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



భద్రాద్రి కొత్తగూడెం, ఆగష్టు 30, (మనం ప్రతినిధి): సెప్టెంబర్ నెలాఖరు వరకు అన్ని హంగులతో 108 ఇళ్లు అందచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కొత్తగూడెం మున్సిపాల్టీ పరిధిలోని పాతకొత్తగూడెంలో నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో 828 ఇళ్ల నిర్మిస్తున్నామని వీటిలో 108 ఇళ్లు వచ్చే నెలాఖరు వరకు అన్ని హంగులతో మున్సిపాల్టీకి అప్పగించాలని చెప్పారు అంతర్గత రహదారులు వెంబడి ఉన్న పిచ్చి మొక్కలు పరిశుభ్రం చేపించాలని చెప్పారు ఇళ్ల నుండి వచ్చే మురుగునీరు వెళ్లేందుకు వీలుగా సైడ్ కాలువలు నిర్మించాలని చెప్పారు చాలా పనులు పెండిం గ్ ఉన్నాయని పనులు పూర్తి చేసేందుకు తక్షణం ప్రారంబించడంతో పాటు ప్రత్యామ్నాయంగా పనులు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. విద్యుత్, మంచినీరు, వీధి దీపాలు ఏర్పాటు వంటి అన్ని సౌకర్యాలుండాలని, అపుడు మాత్రమే మున్సిపల్ అధికారులు ఇళ్లను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ నుండి ఇళ్లు అప్పగించిన తదుపరి నిర్వహణ భాద్యతలు మున్సిపాల్టీకి అప్పగించనున్నట్లు చెప్పారు. మంచినీటి పైపు లైన్లు ఏర్పాటులో ఎలాంటి లీకేజిలు ఉండకుండా చూడాలని చెప్పారు. ఇసుక కొరతను తీర్చేందుకు మైనింగ్, టిఎస్యండిసి అధికారులను సంప్రదించాలని చెప్పారు. ఫ్లైయాష్ ప్రయార్టి మీద సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల బ్లాకులను పరిశీలించిన కలెక్టర్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్ధేశం చేశారు. అనంతరం మొక్కను నాటి ఈ ప్రాంతంలోని ఎక్కడా ఖాళీ ప్రదేశం ఉండటానికి వీల్లేకుండా చెట్లును నాటి ఆహ్లాదకరంగా తయారు చేయాలని చెప్పారు. మొక్కలు నాటడంతో పాటు పరిరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతిరాజ్ ఈఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ రఘు, కొత్తగూడెం ఆర్డీఓ శిరీష, తహసిల్దార్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి





ఖమ్మం, ఆగస్టు 30, (మనం బ్యూరో): డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచి, త్వరితగతిన లబ్దిదారులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలోని అల్లిపురం, వైఎస్సార్ నగర్ లో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. అల్లిపురంలో 8 బ్లాకుల్లో 192 గృహాలను జి ప్లస్ 2 పద్ధతిలో నిర్మాణాలకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్లాస్టరింగ్ పూర్తయి, పెయింటింగ్ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. బ్లాకుల వారిగా పనులు పూర్తిచేసి, పూర్తి అయిన బ్లాకులను వెంట వెంటనే అందజేయాలన్నారు. వైఎస్ఆర్ నగర్లో 4 బ్లాకుల్లో జి ప్లస్ 2 పద్ధతిలో 96 గృహాలు నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. ఇట్టి గృహాల్లో పెయింటింగ్ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. డోర్ షట్టర్స్, కిటికీలు, సానిటరీ సామాగ్రి వెంటనే సమకూర్చుకోవాలన్నారు. సెప్టిక్ ట్యాంకులు, అంతర్గత సిసి రోడ్డు, డ్రైనేజీ పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వర్కర్లను పెంచాలని, అన్ని బ్లాకుల్లో పనులు చేపట్టాలని ఆయన అన్నారు. పనుల్లో రోజువారి పురోగతి ఉండాలని, అధికారులు రోజూ పనులు జరిగేట్లు పర్యవేక్షణ చేయాలన్నారు. వైఎస్సార్ నగర్ పిల్లలకు అందుబాటులో ఉండే విధంగా పాఠశాల ఏర్పాటుకు గాను డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల్లో ఏర్పాట్లు చేయాలన్నారు. పాఠశాల స్థాపనకు గాను అనువుగా ఏర్పాట్లు చేయాలన్నారు. రెండు చోట్ల డబల్ బెడ్ ఇండ్ల నిర్మాణాలు సెప్టెంబర్ 15 కల్లా పనులన్నీ పూర్తి చేసి, లబ్ధిదారులకు అందజేసే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, డిఇ చంద్రశేఖర్, డబల్ బెడ్ రూమ్ డిఇ టి. కృష్ణారెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

### 1 నుండి ప్రభుత్వ వైద్య కళాశాల తరగతుల ప్రారంభం

సెప్టెంబర్ 1 నుండి ప్రభుత్వ వైద్య కళాశాల తరగతులు ప్రారంభం కానున్న దృష్ట్యా పనులన్ని బుధవారం కల్లా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ ప్రభుత్వ కళాశాల సందర్శించి, పనుల పురోగతిని పరిశీలించారు. లెక్చర్ హాల్ కు సంబంధించి ఏసీ, ఫర్నీచర్ ఏర్పాటుతో సహా పనులన్ని పూర్తి చేయాలన్నారు. ఆర్ అండ్ బి శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న బాలికల, పాత జిల్లా వైద్య ఆరోగ్యాధికారి కార్యాలయం మొదటి అంతస్థులో ఏర్పాటుచేస్తున్న బాలుర హాస్టళ్లను కలెక్టర్ పరిశీలించారు. డైనింగ్ హాల్, కిచెన్ రూమ్, డార్మెటరీలను పరిశీలించారు. డోర్, కిటికీలకు వైర్ మెష్ లు ఏర్పాటు చేయాలన్నారు. టాయిలెట్లు పూర్తి స్థాయిలో పనులు పూర్తి కాలేదని, బుధవారం రాత్రి కల్లా పనులు పూర్తి చేయాలని అన్నారు. హాస్టళ్ల లోపల శుభ్రపరచాలని, పరిసరాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని అన్నారు. సెప్టెంబర్ 1 నుండి తరగతులు ప్రారంభం కానున్నందున విద్యార్థులు గురువారం నుండే వచ్చే అవకాశం ఉందని, స్థానికేతరులను ఫోన్ ద్వారా సంప్రదించి, హాస్టల్ సౌకర్యం గురించి వివరించి ప్రభుత్వ హాస్టల్ లో చేరేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిగులు పనులన్ని యుద్ధప్రాతిపదికన గురువారంలోగా పూర్తి చేయాలని, కళాశాల ప్రారంభ దినాన మంచి వాతావరణం స్ఫూరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

### రైల్వే ఓవర్ బ్రిడ్జి రిహాబిలిటేషన్ పనుల పురోగతిని తనిఖీ

ఖమ్మం మయూరి సెంటర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి రిహాబిలిటేషన్ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం తనిఖీ చేశారు. ప్రధాన గిర్డర్లు, బీమ్ లు , క్రాస్ గిర్డర్లు, డయాఫర్మ్ బీమ్ ల ట్రీట్మెంట్ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. గిర్డర్ల గ్రౌటింగ్ 45 స్పాన్స్ లకు గాను 35 పూర్తయ్యాయన్నారు. కంటిలివర్ స్లాబ్ లకు షార్టుక్రెట్ కాంక్రీటు పనులు 15 స్పాన్స్ లకు పూర్తయినట్లు ఆయన తెలిపారు. పనుల్లో వేగం పెంచాలని, మెన్, మెటీరియల్ పెంచి, సెప్టెంబర్ 15 కల్లా పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఆర్ అండ్ బి ఇఇ శ్యామప్రసాద్, డిఇ చంద్రశేఖర్, ఏఇఇ విశ్వనాథ్, అధికారులు తదితరులు ఉన్నారు.

### ఈ.వి.ఎం గొడౌన్ పనుల పరిశీలన

నూతన కలెక్టరేట్ ఆవరణంలో నిర్మితమవుతున్న ఈ.వి.ఎం గొడౌన్ పనులను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ బుధవారం తణిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆర్అండ్బి శాఖ అధికారులు, గుత్తేదారులకు పలు సూచనలు చేశారు. నూతన ఇవిఎం గొడౌన్ పనులు సాధారణ ఎన్నికల నోటిఫికేషన్కు ముందే పూర్తయ్యేల కార్యాచరణ చేయాలన్నారు. లేబర్ ఎక్కువమందిని వినియోగించి, పనులు వేగవంతం చేయాలని ఆయన అన్నారు. వచ్చే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని అప్రోచ్ రహదారి, పనులకు ఆటంకాలు కలగకుండా ముందస్తు పనులను సెప్టెంబర్ నెలకారి వరకు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. కలెక్టర్ వెంట డి.ఈ.చంద్రశేఖర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాంబాబు, గుతేదార్లు, అధికారులు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ చేరికల జోరు

- పినపాక నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు



మణుగూరు, ఆగస్టు 30, (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పగిడేరు గ్రామపంచాయతీలో కాంగ్రెస్ సహా వివిధ పార్టీల నుంచి సుమారు 50 కుటుంబాలు అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరాయి. వారికి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మణుగూరు మండలంలోని పగిడేరు గ్రామపంచాయతీ పరిధిలోని పలు గ్రామాలలో ఎంఎల్ఏ సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 కుటుంబాలు చేరాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాంతారావు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పలు పార్టీల నాయకులు కార్యకర్తలు గులాబీ తీర్థం పుచ్చుకున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు బిఆర్ఎస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందన్నారు. శ్రమించి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు, దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు.

## మానవ సంబంధాలకు ప్రతీక రాఖీ పండుగ

- ప్రేమ, ఆప్యాయతకు నిలువెత్తు నిదర్శనం రాఖీ పండుగ
- ఐకమత్యంతో ఘనంగా జరుపుకోవాలి
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు ఎంపీ నామ శుభాకాంక్షలు



ఖమ్మం, ఆగస్ట్ 30, (మనం బ్యూరో): మనసున మమతని నింపుకున్న ప్రతి అక్కా చెల్లెళ్ల, అన్నా దమ్ములం దరికి బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయ కులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నా మ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో రాఖీ పౌర్ణమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చిరునవ్వుకు చిరునామా, మంచికి మారు పేరు, మమతకు ప్రతి రూపం ఆప్యాయతకు నిలు వెత్తు రూపమే అన్నా చెల్లెళ్ళ అనుబంధమని అన్నారు. ఆత్మీయ అనుబంధాలకు రాఖీ పండుగ ఒక తీపి గుర్తు అన్నారు. అన్నకు చెల్లెలు కష్టాల్లో తోడుగా నిలుస్తాననే నమ్మకం, భరోసానే ఈ రక్షా బంధన్ పండుగ అన్నారు. ఏటా శ్రావణ పౌర్ణమి రోజున దేశవ్యాప్తంగా ఈ పండుగను జరుపు కుంటారని తెలి పారు. సంప్రదా యాలు ఉట్టిప డేలా రాఖీ పౌర్ణమిని ఘనంగా జరుపుకోవా లన్నారు. మానవ సంబంధాలకు, అనుబంధాలకు ప్రతీగా ని లిచే పండుగ అన్నా రు. ఎంతో విశిష్టత కలిగిన రాఖీ పం డుగ వెనుక పెద్ద చరిత్ర నే ఉందని నామ నాగేశ్వర రావు పేర్కొన్నారు.

## మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు 78వ జయంతి వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 30, (మనం ప్రతినిధి): కొత్తగూడెం సూపర్ బజార్ సెవెన్ హిల్స్ ఏరియా లో గల మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరావు విగ్రహానికి బుధవారం అభిమానుల నడుమ ఆయన కుమారులు ఘనంగా నివాళులర్పించారు. కొత్తగూడెం ప్రాంత సుపరిచితులు మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరావు 78వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మరియు మా జీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు, కోనేరు నాగేశ్వరరావు, అగ్రవాల్, స్మార్ట్ శీను, ఆవాల శ్రీను, రవి గౌడ్, మైనార్టీ నాయకులు ఆఫీస్ బాయ్, స్టీవెన్ లాజరస్, హరిహరన్ యాదవ్, జోగు ప్రదీప్, ప్రభాకర్, గుమలాపురం సత్యనారాయణ, కిరణ్, మధుర బస్తి సాయి, బుడగం మల్లయ్య, అల్లి వినయ్, వడ్డేపల్లి జాను, హరీష్, ఉదయ్ కుమార్, రహీం జానీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీఆర్ఎస్

- ప్రతి పక్ష ప్రజా ప్రతినిధులపై చిన్న చూపు
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
- మొక్కుబడి పనులకు ఇక చెల్లు చీటీ
- కాంగ్రెస్ ప్రభుత్వంలో అసలైన అభివృద్ధి ఏంటో చూపిస్తాం
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్



ఖమ్మం, ఆగస్టు 30, (మనం న్యూస్) : బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆరోపించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రతిపక్ష కార్పొరేటర్లపై బిఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ సమావేశాలకు ఆయా డివిజన్ల కార్పొరేటర్లను పిలిచి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చించాల్సి ఉన్నప్పటికీ అల చేయకుండా ఇష్టా రీతిన చేసే పనిలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. 54వ డివిజన్లో సిసి రోడ్డు నిర్మాణంలో అధికార పార్టీకి సంబంధించిన కాంట్రాక్టర్లు చేతివాటం ప్రదర్శిస్తూ రోడ్డు పరిమాణం తగ్గిస్తున్నారని విమర్శించారు. ఇదేంటని అడిగిన ఆ ఏరియా కార్పొరేటర్లను అక్రమ అరెస్టులు చేయించారని మండిపడ్డారు. మహిళా కార్పొరేటర్లు అని కూడా చూడకుండా పోలీస్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపించారు. బీఆర్ఎస్ 9 ఏండ్ల కాలంలో అవినీతి అక్రమాలే రాజ్యమేలాయని అన్నారు. నియంతృత్వ ప్రభుత్వానికి రోజుల దగ్గర పడ్డాయని అసహనం వ్యక్తం చేశారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ మొక్కుబడిగా పనులు చేసి చేతులు దులుపుకుంటున్న ప్రభుత్వానికి కాలం దగ్గర పడిందని అన్నారు. 54వ డివిజన్లో ఏసీబీ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ లతో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం అని ఆ ప్రాంతంలో నాణ్యత కూడిన 30 అడుగుల రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేస్తుంటే అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారం ఒక్కల్లికే పరిమితం కాదనే విషయం పోలీస్ లు అధికారులు గుర్తించాలని హెచ్చరించారు. రాబోవు కాంగ్రెస్ ప్రభుత్వంలో అసలైన అభివృద్ధి ఏంటో చూపిస్తాం అని అన్నారు. అనంతరం నాగండ్ల దీపక్ చౌదరి, మిక్కిలినేని మంజుల మాట్లాడుతూ.. తన పరిధిలో జరుగుతున్న అవినీతిపై ఒక మహిళను అర్ధ రాత్రి వరకు పోరాడినా కనీసం ప్రభుత్వం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పక్ష నాయకులు అన్నా మహిళలు అన్నా ఈ ప్రభుత్వానికి చిన్న చూపు ఉందని అన్నారు.ఈ ప్రెస్ మీట్ లో వీరితో పాటు నగర కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, రఫేదాబేగం, మలీదు వెంక టేశ్వర్లు, మలీదు జగన్, రాష్ట్ర మైనారిటీ నాయకులు బి.యచ్. రబ్బానీ, మిక్కిలినేని నరేందర్,పల్లె బోయిన చంద్రం తదితర నాయకులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలి

- సకాలంలో చార్జ్‌షీట్ దాఖలు చేయాలి
- విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్



నిజామాబాద్, ప్రతినిధి ఆగస్టు 30, (మనం న్యూస్): ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు వీలుగా కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులోపు చార్జ్ షీట్ దాఖలు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అట్రాసిటీ కేసుల పురోగతి పై నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ డివిజన్ ల వారీగా కలెక్టర్ సమీక్షించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చేపట్టిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు వీలుగా పకడ్బందీగా దర్యాప్తు జరిపి పూర్తి ఆధారాలను సేకరించి సకాలంలో చార్జ్ షీట్ ఫైల్ చేయాలన్నారు. పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. బాధితులకు ప్రభుత్వం తరపున అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. పోలీస్ శాఖ ద్వారా అందించాల్సిన నివేదికలను సత్వరమే పంపించాలని, తద్వారా పెండింగ్ లో ఉన్న బాధితులకు కూడా ఎక్స్ గ్రేషియా అందించే ఏర్పాటు చేస్తామని జిల్లా పోలీసు కార్యాలయ అధికారులకు సూచించారు. పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, అట్రాసిటీ కేసుల్లో నిందితులు తప్పించుకోకుండా వారికి తగిన శిక్షపడేలా పూర్తి ఆధారాలు సేకరించి న్యాయస్థానంలో సమర్పించాలని అన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారిణి శశికళ, ఏసీపీ కిరణ్ కుమార్, ఆర్డీవో రాజేంద్రకుమార్, డీటీడబ్ల్యుఓ నాగూరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రషీద్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు, విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నగరాభివృద్ధికి పుష్కలంగా నిధులు

- రానున్న ఎన్నికల్లో గులాబీ జెండాకే పట్టం కట్టాలి
- పాతబజార్ శివాలయం-కాపువాడ లింకు రోడ్డు పనులను పరిశీలించిన మంత్రి గంగుల



కరీంనగర్‌బ్యూరో, ఆగస్టు 30, (మనం న్యూస్): కరీంనగర్ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అత్యధికంగా నిధులు కేటాయి స్తుందని నగరంలోని లింక్ రోడ్లన్ని పూర్తి చేసుకున్నామని మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. బుధవారం నగరంలోని పాత బజార్ శివాలయం – కాపు వాడ లింక్ రోడ్డు పనులను నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలసి బిసి సంక్షేమ పౌర సర ఫరాల శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ పరిశీలించారు. ఈ సందర్బంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూదశాబ్ద కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కరీంనగర్ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే మళ్లీ గెలిచి అభివృద్ధిని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే రూ.2,500 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో అభివృద్ధి చేసే పార్టీకే పట్టం కట్టాలని అన్నారు.కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభి వృద్ధి చేయడమే కాకుండా నగరాన్ని రాష్ట్రంలోనే రెండో నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొ రేటర్లు నేతి కుంట యాదయ్య, కోలమాలతి సంపత్ రెడ్డి, మున్సి పల్ డి ఈలు మసూద్ నాగ మల్లేశ్వరరావు ఏఈ వాణి తదితరులు ఉన్నారు.

## వ్యాపారాన్ని విస్తరింపజేసే ఆలోచనలు పెరగాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి




కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 30, (మనంన్యూస్): స్వయం సహాయక సంఘాల మహిళలు నూతన వ్యాపారాలను ప్రారంభించడం మాత్రమే కాకుండా ఆ వ్యాపారాలను విస్తరింపజేసే ఆలోచనలు కూడా పెరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి. గోపి తెలిపారు. బుధవారంకరీంనగర్ లోని స్వశక్తి కళాశాలలో డిఆర్డిఏ అద్వర్యంలో సెర్ప్ సంఘాలు వి హబ్ సహకారంతో కొత్త సంస్థల ఏర్పాటు చేసేలా ఎపియం, సిసి లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఒకే విధమైన వ్యాపారాన్ని వివిధ ప్రదేశాలలో నిర్వహించే స్వయం సహాయక సంఘాలను ఏకం చేసి మరో పెద్ద యూనిట్ గా మార్చి కరీంనగర్ బ్రాండ్‌గా గుర్తింపును తీసుకురావాలని అన్నారు. ఒక చోట చిన్నగా వ్యాపారాన్ని ప్రారంబించి ప్రజలను ఆకట్టుకునేలా వ్యాపారాలను విస్తరింపజేస్తున్న కెఫ్ సి చికెన్, రిలయన్స్ మొబైల్ లను ఉదాహరణగా చూపిస్తు ఆ విధంగా ప్రజలను ఆకర్షిస్తూ ప్రస్తుత మార్కెట్ కు అనుగుణంగా వ్యాపారాలు, ఉత్పత్తులను కరీంనగర్ జిల్లాలో జరిపేలా ఆలోచనలు పెరగాలన్నారు. పెట్టుబడి వ్యయం తగ్గి ఉత్పాదకతను పెంచడం ద్వారా లాభం చేకూరే ఎకనామిక్ స్కేల్ ను అనుసరించాలని, వ్యాపారాన్ని కేవలం డబ్బు ప్రామాణికంగానే కాకుండా కొనుగోలు దారులకు ఖచ్చితమైన ఉత్పాదనలు అందించేలా ఉండాలన్నారు. దినదినాభివృద్ధి జరిగి ఉత్పత్తి దారుల నుండి సరుకులను అందించే దిగుమతి దారులుగా కూడా ఎదిగి పెద్ద యూనిట్ గా విస్తరింపజేసేలా చర్యలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఒ శ్రీలత, ఎల్డియం ఆంజనేయులు, వి హబ్ ప్రతినిధులు, ఎపియం లు, సిసి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాన్సువాడ నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దుతా

- స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి



నిజామాబాద్ ఆగస్టు 30, (మనం న్యూస్): అభివృద్ధి పనులు నిమగ్నమైన తెలంగాణ రాష్ట్ర స్పీకర్, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి. బుధవారం రుద్రూరు మండలం అక్బర్ నగర్ లో రూ. 2.50 కోట్లతో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలలో ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస రెడ్డి, మంతెన సత్యనారాయణ రాజు తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, గ్రామస్తులు, సంస్కార్ ఆశ్రమం ఉద్యోగులు, సిబ్బంది. అనంతరం సంస్కార్ ప్రకృతి ఆశ్రమంలో రూ. 50 లక్షల ఎస్డిఎఫ్ నిధులతో నిర్మించిన పోచారం శ్రీనివాసరెడ్డి యోగశాలను ప్రారంభించుకోవడం జరిగిందని పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా జరిగిన గ్రామ సభలో స్పీకర్ పోచారం మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో బాన్సువాడ నియోజకవర్గానికి మంజూరైన రూ.600 కోట్ల స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ నిధులతో ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన పనులను చేశామని ఆయన సూచించారు. నేను 1994లో మొదటిసారి ఎమ్మెల్యేగా అయినప్పుడు బాన్సువాడ నియోజకవర్గంలో కేవలం ఒక్కటే జూనియర్ కాలేజీ ఉండేది. ఇప్పుడు అన్ని కలిపి 31 ఉన్నాయన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రేమతో మన బాన్సువాడ నియోజకవర్గానికి 11,000 డబుల్ బెడ్ రూం ఇళ్ళను మంజూరు చేశా మన్నారు. ఇందులో 4000 ఇళ్ళను కాంట్రాక్టర్లు నిర్మిస్తే మిగితా 7000 ఇళ్ళు లబ్ధిదారులు స్వంతంగా కట్టుకున్నారని ఆయన గుర్తు చేశారు.ఇంకా ఎవరైనా పేదలు మిగిలితే గృహలక్ష్మి పథకంలో వారికి ఇంటిని మంజూరు చేస్తానని ఆయన అన్నారు.తక్కువ ఖర్చుతో రోగులకు అద్భుతమైన ప్రకృతి వైద్యాన్ని అందిస్తున్నది సంస్కార్ ఆశ్రమం అని ఆయన అన్నారు.ఇంత బాగా సేవలను అందిస్తున్న ఈ సంస్కార్ ఆశ్రమం దేశంలోనే మొదటిదని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచించారు.ఈ సంస్కార్ ప్రకృతి ఆశ్రమం ద్వారా వంద కుటుంబాలకు జీవనోపాధి కలుగుతుందని ఆయన అన్నారు. పెద్ద జబ్బులకు కూడా ఇక్కడ చికిత్స చేస్తున్నారని స్పీకర్ గుర్తు చేశారు. నగరాలలో ఉన్న ప్రకృతి చికిత్స కేంద్రాలు వ్యాపారాత్మక ధోరణి లో ఉంటాయని ఆయన అన్నారు. ఈ ఆశ్రమంలో మాత్రం సేవాభావంతో సేవలు చేస్తున్నారని వారికి సహృదయంతో కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. సేవా దృక్పథంతో, ఎలాంటి లాభం ఆశించకుండా సంస్కార్ ఆశ్రమం అభివృద్ధికి తోడ్పడుతున్న మంతెన సత్యనారాయణ రాజుకి మన అందరి తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.ఇంత మందికి ఉపాధి కలిగిస్తున్న సంస్థకు అండగా ఉండడం ప్రభుత్వం బాధ్యత అని ఆయన అన్నారు.ఆశ్రమంలో వసతుల కల్పనకు నా వంతుగా ఎస్ డి ఎఫ్ ద్వారా నిధులు మంజూరు చేయిస్తానని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## నిజామాబాద్ ఐటీ హబ్‌కు హిటాచి గ్రూపు సబ్సిడరీ సంస్థ గ్లోబల్ లాజిక్

- నిజామాబాద్ ఐటీ హబ్‌లో కంపెనీ ఏర్పాటుకు నిర్ణయం
- 29 రోజుల్లోనే నిజామాబాద్‌లో కంపెనీ ఏర్పాటు
- నిజామాబాద్ యువత ఉపాధి కల్పన కోసం కట్టుబడి ఉన్నాం
- ఎమ్మెల్సీ కవిత



నిజామాబాద్, ఆగస్టు 30, (మనం న్యూస్): అంతర్జాతీయ సంస్థ గ్లోబల్ లాజిక్ నిజామాబాదులో కంపెనీ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని ఎమ్మెల్సీకవితస్పష్టం చేశారు .ఇటీవల ప్రారంభమైన నిజామాబాద్ ఐటి హబ్ లో కంపెనీలను ఏర్పాటు చేయడానికి ప్రముఖ సంస్థలు ఆసక్తి కనబరుసుస్తున్నాయి. ఇప్పటికే అనేక సంస్థలు తమ కంపెనీలను ఏర్పాటు చేయగా తాజాగా అంతర్జాతీయంగా పేరొందిన ప్రముఖ హిటాచి గ్రూపు సబ్సిడరీ సంస్థ గ్లోబల్ లాజిక్ తన కంపెనీ ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.అమెరికాలోని కాలిఫోర్నియాలో ప్రధాన కార్యాలయం కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న గ్లోబల్ లాజిక్ సంస్థకు హైదరాబాద్లో రెండు క్యాంపస్లు ఉన్నాయి. గచ్చిబౌలి, జూబ్లీహిల్స్ లో వారి కంపెనీలో ప్రస్తుతం దాదాపు 3,000 మంది పనిచేస్తున్నారు. నిజామాబాద్ ఐటీ హబ్ లో కంపెనీ ఏర్పాటు చేయడంపై ఈనెల మొదటి వారంలో ఆ సంస్థ ప్రతినిధులు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలుసుకుని చర్చలు జరిపారు. పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని కవిత ఇచ్చిన హామీ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు నిజామాబాద్ ఐటి హబ్ ను ఇటీవల సందర్శించారు. అనంతరం కంపెనీ ఏర్పాటుకు ప్రతిపాదించగా కాలిఫోర్నియాలోని వారి ప్రధాన కార్యాలయం అనుమతులు ఇచ్చింది.కల్వకుంట్ల కవితతో సమావేశమైన కేవలం 29 రోజుల్లోనే సంస్థ ఏర్పాటు కావడం విశేషం. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూఅంతర్జాతీయ సంస్థ గ్లోబల్ లాజిక్ నిజామాబాదులో కంపెనీ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని స్పష్టం చేశారు. ఐటీ అభివృద్ధి ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే అపూర్వ స్పందన వస్తోందని తెలిపారు. ఇప్పటికే అనేకమందికి ఉద్యోగాలు లభించాయని, రెండు జాబ్ మేళాలు నిర్వహించామని వివరించారు. గ్లోబల్ లాజిక్ కంపెనీ ఏర్పాటుతో స్థానిక యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని అన్నారు. ఉపాధి కోసం హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలకు వెళ్లకుండానే యువతకు స్థానికంగానే ఉద్యోగ కల్పన లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఐటి హబ్ ఆలోచన చేశారని చెప్పారు. నిజామాబాద్ ఐటీ హబ్ ను భవిష్యత్తులో మరింతవిస్తరిస్తామని, భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ కంపెనీలు ఏర్పాటు అవుతాయని తెలిపారు.

## ప్రతి ఒక్కరి ముఖంలో సంతోషమే ప్రభుత్వ ధ్యేయం

- అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా



నిజామాబాద్, ఆగస్టు 30, (మనం న్యూస్): తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలని గమనిస్తున్నారని, దేశానికి కేసీఆర్ నాయకత్వం కావాలని ఆకాంక్షిస్తున్నారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా అన్నారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా మాట్లాడుతూసంక్షేమ పథకాలే తెలంగాణకి రోల్ మోడల్ అని ఆయన అన్నారు. అడా బిడ్డల పెళ్లి చేసే బాధ్యతని రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్నారని ఆయన గుర్తు చేశారు. మహిళలు లేకుండా సృష్టి లేదని ఆయన అన్నారు.ఆడబిడ్డ పుట్టిన మగ బిడ్డ పుట్టిన సంతోషంగా దైవ ఆజ్ఞగా స్వాగతం స్వాగతించాలని ఆయన అన్నారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా నిజామాబాద్ నగరానికి చెందిన లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులని న్యూ అంబేద్కర్ భవన్ లో పంపిణీ పంపిణీ చేశారు.190 చెక్కులు ఒక్క కోటి 90 లక్షల ఇరవై రెండు వేల 40 రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.˝గర్భిణి స్త్రీలకు అంగన్ వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవిస్తే కేసీఆర్ కిట్‌తో పాటుగా విడతల వారీగా 12000/-రూ. నగదు అందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రతి బతుకమ్మ పండుగకు ప్రభుత్వం కానుకగా బతుకమ్మ చీరను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ ,మాజీ మేయర్ ఆకుల సుజాత ,బి.ఆర్.ఎస్ నాయకులు భైఖాన్ సుధ మధు,చంద్రకల, సుజిత్ సింగ్ ఠాకూర్, సూదం రవి చందర్, సత్య ప్రకాష్, దారం సాయిలు, సిర్ప రాజు, .దర్మపురి, పంచారెడ్డి సూరి, మాయవార్ సాయి రాం, అంతరెడ్డి దేవి,మల్లేష్ యాదవ్,వెల్డింగ్ నారాయణ, ఆకుల శ్రీను, ఎర్రం గంగాధర్, మాకు రవి, మల్కాయి మహేందర్,కులచరి సంతోష్, యమగంటి నరేందర్ గౌడ్, సదనంద్, కరిపేరాజు, మహేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈడబ్ల్యుఎఫ్ రుణం కోసం దరఖాస్తులు చేసుకోవాలి

నిజామాబాద్, ఆగస్టు 30, (మనం న్యూస్): ఈ.డబ్ల్యు.ఎఫ్ రుణం కావాల్సిన నాన్ గెజిటెడ్, నాల్గవ తరగతి ఉద్యోగులు తమ దరఖాస్తులను డ్రాయింగ్ ఆఫీసర్ల ద్వారా జిల్లా ట్రెజరీ కార్యాలయానికి పంపించాలని జిల్లా ట్రెజరీ కార్యాలయ ఉప సంచాలకులు బి.కోటేశ్వర రావు బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. సంబంధిత ట్రెజరీ, సబ్ ట్రెజరీ కార్యాలయాల నుండి దరఖాస్తు ఫారాలు పొందవచ్చని తెలిపారు.

రుణాలు పొందగోరే జిల్లాలోని నాన్ గెజిటెడ్, నాల్గవ తరగతి ఉద్యోగులు సెప్టెంబర్ 20వ తేదీ లోపు దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

## శర వేగంగా అభివృద్ధి పనులు

- మౌలిక సదుపాయాలకు పెద్దపీట
- అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా



నిజామాబాద్, ఆగస్టు 30, (మనం న్యూస్): నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా నిజామాబాద్ నగరం పలు అభివృద్ధి పనులను బుధవారం ప్రారంభించారు.36వ డివిజన్‌లో 1 కోటి రూ.లతో నిర్మిస్తున్న రోడ్లు మరియు డ్రైనేజి పనులను ప్రారంభించారు. 37వ డివిజన్ అంబేద్కర్ కాలనీ లో 1 కోటి రూ.లతో నిర్మిస్తున్న రోడ్లు మరియు డ్రైనేజి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా మాట్లాడుతూనిజామాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.మౌలిక సదుపాయాలకు పెద్ద పీట వేస్తూ ప్రతి డివిజన్ లో రోడ్లు మరియు మురుగు కాలువలు నిర్మించామనీ తెలిపారు.మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందిస్తున్నామన్నారు.చివరి మజిలీ ఘనంగా సాగేందుకు స్మశాన వాటిక అనే భయం లేకుండా ఆధునిక సదుపాయాలతో వైకుంఠదామాలు నిర్మించామని,ప్రభుత్వ స్థలాలలో పార్కు లు నిర్మించి ప్రజలకు అందుబాటులో కి తెచ్చామన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను ఛాలెంజ్ గా తీసుకొని పూర్తి చేసామన్నారు.. యువతకు ఉజ్వల భవిషత్తు అందించేందుకు ఐటి హబ్ నిర్మించి స్థానిక యువతకు కొలువులు అందించామన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మోడల్‌గా వైకుంటాదామలు,మున్సిపల్ భవనాలు ఉన్నాయన్నారు. నిజామాబాద్ అభివృద్ధిని చూసి కితాబునిచ్చిన మంత్రి కేటీఆర్ నగరంలో ప్రతి డివిజన్ కి కోటిరూ. లు మంజూరు చేశారనీ తెలిపారు. నిజామాబాద్ నగరాన్ని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని ప్రజలందరు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, మాజీ మేయర్ ఆకుల సుజాత, 36వ కార్పొరేటర్ మాస్టర్ శంకర్ మాజీ కార్పొరేటర్ ధాత్రిక రేవతి పరమేశ్వర్, బి.ఆర్.ఎస్ నాయకులు ఆర్ ఎల్ నర్సింహ, కొవూరి జగన్, బొబ్బిలి మురళి, అనిల్ యాదవ్, 37వ డివిజన్ కార్పొరే టర్ కంపల్లి ఉమ రాణి ముత్యాలు, బి.ఆర్.ఎస్ నాయకులు ప్యాట సంతోష్, గెంటాల వెంకటేష్,నరేష్ యాదవ్ పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే కచ్చితంగా నిలదీస్తాం



బోధన్, ఆగస్టు 30, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పై నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బోధన్ యువజన కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. టిఆర్ఎస్ పార్టీకి అడ్డువస్తే కాల్చిపారేస్తామంటూ మర్రి జనార్ధన్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల మండి పడ్డారు. బుధవారం పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ అధికార బలం ఉంది కదా అని నోటికొచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని, టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే నాయకులు ఎంతటి వారైనా కచ్చితంగా ఎక్కడికక్కడ నిలదీస్తామని ఈ సందర్భంగా దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో టౌన్ యూత్ ప్రెసిడెంట్ తలారి నవీన్,మైనార్టీ డిస్టిక్ వైస్ చైర్మన్ బడు,జహీర్,రిజ్వాన్, సద్దాం, కళ్యాణ్, రాజు, సత్యం, వినోద్, రాకేష్ పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో నిరసన

- టిఎస్ఎస్‌యు ఉద్యోగులు

నిజామాబాద్, ఆగస్టు 30, (మనం న్యూస్): గత 15 సంవత్సరాల నుంచి సేవలు అందిస్తున్న తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ప్రధాన కార్యదర్శి కె.రాజు అన్నారు. జిల్లా అధ్యక్షుడు దిలీప్ ఆధ్వర్యంలో మూడు రోజుల నుంచి నిరసన కార్యక్రమాన్ని ధర్నా చౌక్ లో చేపట్టారు. ఈ రిలే నిరాహార దీక్షకు టీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ గౌడ్, ఎస్ టీయూ అధ్యక్షులు శ్రీకాంత్, తపస్ కృష్ణవేణి సంఘీభావం తెలిపారు. బుధవారం ఒంటి కాలుపై నిల్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కె.రాజు మాట్లాడుతూ తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్ల సాధన కొరకు గత మూడు రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామని ప్రభుత్వం చర్చలకు పిలువకుండా, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. తాము విద్యాశాఖ తెలంగాణ సమగ్ర శిక్ష ఒప్పంద పద్ధతిలో అర్హతలతో ఇంటర్వ్యూ ద్వారా ఎంపికైనట్టు తెలిపారు. పలు హోదాల్లో 21 వేలకుపైగా ఉద్యోగులను 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అర్హతలు ఉన్నప్పటికీ ఉద్యోగ భద్రతకు నోచుకోకపోవడం ఏందని ప్రశ్నించారు. వేరే రాష్ట్రాలలో క్రమబద్ధీకరణ చేయడం జరిగిందని గుర్తు చేశారు. కనీస వేతన స్కేలు అమలు చేయడం లేదని ఉద్యోగ భద్రత, ఆరోగ్య ప్రమాద బీమా సౌకర్యాలు కూడా లేవని పేర్కొన్నారు. రానున్న డీఎస్సీలో వెయిటేజ్ ఇవ్వాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం చర్చలకు పిలవకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ఉధృతం చేస్తామన్నారు. అధ్యక్షులు అష్రఫ్ అలీ, కోశాధికారి ప్రసాద్, రవి రమేష్ చిన్నయ్య పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

శంకరపట్నం, ఆగస్టు 30, (మనం న్యూస్): తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని మానకొండూరు శాసనసభ్యులు రసమయి బాలకిషన్ అన్నారు.శంకరపట్నం మండల పరిధిలోని వంకాయ గూడెం పరిధిలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో వికలాంగుల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రసమయి బుధవారం వికలాంగులకు పెరిగిన ప్రోసిడింగ్ కాపీలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో వికలాంగుల పరిస్థితి చాలా అధ్వానంగా ఉండేదని కానీ కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందని వికలాంగులకు 4016 ల రూపాయలు పెంచిందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఎంపీడీవో ఎండి బషీరుద్దీన్, ఎంపీపీ ఉమ్మెంతల సరోజన, తాసిల్దార్ అనుపమ, జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ పులికోట రమేష్, సొసైటీ చైర్మన్లు సర్పం చులు, ఎంపీటీసీలు వివిధ గ్రామాల ప్రజలు పార్టీ నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాల వారాంతపు పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించండి

- జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య





కర్నూలు, ఆగస్టు, 30, మనం న్యూస్ : ఇళ్ల నిర్మాణాలలో వారాంతపు పురోగతిపై ప్రత్యేక దష్టి సారించాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య హౌసింగ్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ అధికారులతో జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణాలను కూడా సంబంధిత కాంట్రాక్టర్లచే వేగవంతంగా పూర్తి చేసేలా చూడాలన్నారు. కౌతాళం మండలంలో ఇళ్ల నిర్మాణాలను పెంచే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయిన వాటికి త్వరితగతిన విద్యుత్ సరఫరా అందజేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు గాను స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా బ్రిక్ ప్లాంట్స్ ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సూచించారు. ఆదోని లేఅవుట్ పరిసరాల్లో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం జరుగుతున్నందున పనులలో కొంత మేరకు జాప్యం జరిగింది హౌసింగ్ అధికారులు జిల్లా ఇంఛార్జి కలెక్టర్‌కు తెలుపగా ప్రత్యామ్నాయంగా వేరొక చోట నుండి లైన్ ఏర్పాటు చేసుకొని పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆలూరు, చిప్పగిరి మండలాల నందు బేస్మెంట్ లెవెల్‌లో ఉన్న నిర్మాణాలను రూఫ్ లెవెల్‌కు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓర్వకల్లు లేఅవుట్ నందు పూర్తి అయిన ఇళ్ల నిర్మాణాలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందజేయడంతో పాటు రూఫ్ లెవెల్ స్థాయిలో ఉన్న నిర్మాణాలను పూర్తి చేయడంతో పాటు ఆర్చి నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఎస్ఈ ని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ అడుగగా, ఇసుకకు సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేదని హౌసింగ్ అధికారులు తెలిపారు. సమావేశంలో హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ మల్లిఖార్జునుడు, పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, హౌసింగ్ ఇంఛార్జి పిడి సిద్ధలింగ మూర్తి, ఈఈ నాగరాజు, ఆదోని, ఎమ్మిగనూరు మండలాల హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితులు వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య డిమాండ్



హోళగుంద, ఆగస్టు 30, మనం న్యూస్: వర్షభావ పరిస్థితుల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, సిపిఐ మండల కార్యదర్శి మారెప్ప, రైతు సంఘం మండల కార్యదర్శి కష్ణయ్య, మౌలా సాబ్ డిమాండ్ చేశారు. వర్షాలు కురవక నష్టపోయిన పంట పొలాలను బుధవారం నాడు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్, జులై మాసాలలో అరకొర వర్షాలు కురవడం తో పంటలులి పెరగలేదని, ఆగస్టు మాసంలో అసలే వర్షాలు లేక పత్తి, వేరుశెగ, సజ్జ, జొన్న, కంది, ఆముదం పంటలు ఏమాత్రం ఎదుగుదల లేక,పూత,కాయలు లేక ఏ మాత్రం పంట దిగుబడి వచ్చే పరిస్థితి లేదని అన్నారు.పత్తి వేరుశెగ, జొన్న, సజ్జ, ఆముదం పంటలను సాగుచేయడానికి సుమారుగా ఎకరానికి ముప్పై వేల నుండి యాభై వేలు వరకు ఖర్చు అవుతుంది అని అన్నారు. గత మూడు సంవత్సరాల నుండి పంటలు పండక పెట్టుబడులుకు వడ్డీలేక రైతు సుంకమ్మ అనే మహిళ తన కొడుకులు పెట్టుబడి పెట్టలేక అప్పులపాలై పురుగులు మందు తాగే పరిస్థితి వచ్చిందిని ఆమె బాధతో ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారుల దగ్గర అప్పులు చేసిన అప్పులకు వడ్డీ చెల్లించే పరిస్థితి లేదని అన్నారులిఅందుకనే పంటలు సాగుచేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అలాగే 60 సంవత్సరాల పైబడిన కౌలు రైతులకు నెలకు 5000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఇబ్రహీం, సలాం సాబ్, ఇనాయత్, మల్లికార్జున, రుద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులను తోబుట్టుల్లాగా చూసుకుంటున్న జగనన్న

- కంగాటి శ్రీదేవి



వెల్దుర్తి, ఆగస్టు 30, (మనంన్యూస్):విద్యార్థినులను సొంత తోబుట్టుల్లాగా చూసుకుంటున్న ముఖ్యమంత్రి జగనన్న పట్ల రాష్ట్రంలోని విద్యార్థినులు చూపిస్తున్న ఆదరణ వెలకట్టలేని అభిమానమని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. బుధవారం అన్నా, చెల్లెలు అనుబంధానికి ప్రతీకగా నిలుస్తున్న రక్షాబంధన్ సందర్భంగా వెల్దుర్తి పాఠశాలల విద్యార్థినిలు ఎమ్మెల్యే శ్రీదేవి ఆధ్వర్యంలో జగనన్నకు వినూత్న రీతీలో శుభాకాంక్షలు తెలిపారు. క్రీడా మైదానంలో రక్షాబంధన్ ఆకారంలో విద్యార్థులు ఏర్పడి రాష్ట్రానికి రక్ష జగనన్న అంటూ నినాదాలు చేశారు. పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినుల భవిష్యత్తును దష్టిలో ఉంచుకుని యోగక్షేమాలుతెలుసుకుంటూ అనేక కార్యక్రమాలు చేపడుతున్న ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉంటూ సేవలందించే భాగ్యం కలిగినందుకు గర్వంగా ఉందని తెలుపుతూ రాఖీ పౌర్ణమి సందర్భంగా జగనన్నకు ఎమ్మెల్యే శ్రీదేవి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మండల కేంద్రమైన వెల్దుర్తి మహిళ సమాఖ్య అఫీస్ ప్రాంగణంలో లబ్ధిదారులకు పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమంలో పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలకు జీవనోపాధుల లో భాగంగా వెల్దుర్తి మండలానికి100 యూనిట్లను, లబ్ధిదారులకు పంపిణీ చేయడం చేశారు.ప్రతి మహిళ జీవనోపాధుల లో భాగంగా ప్రతి యూనిట్ ద్వారా గుడ్లు,మాంసం విక్రయించుకొని సంవత్సరానికి సుమారుగా రూ 50000/- ఆదాయం పొందవచ్చునని ఈ అవకాశాన్ని బాలింతలు, రెండు సంవత్సరాల లోపు పిల్లల తల్లులు, మహిళలు తప్పకుండ వినియోగించుకోవలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిదా దిపోగు సుంకన్న,వైఎస్సార్ పార్టీ నాయకులు, అధికారులు, సిబ్బంది, ఏపియం, సిసిలు, వివోఏలు లబ్ధిదారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యత లోపంతో ఎస్ఎస్ ట్యాంక్ కుంగుబాటు

- గతంలో పని చేసిన కాంట్రాక్టర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి
- కెపాసిటీ తగ్గ నిర్మాణం జరగలేదు





ఆదోని, ఆగస్టు 30, మనం న్యూస్: రెండవ ముంబాయిగా పేరుగాంచిన ఆదోని పట్టణంలోహా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఎద్దడిని పరిష్కరించేందుకు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 2004లో 104 బసాపురం ఎస్ఎస్ ట్యాంకును రూ,,20 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టడం జరిగిందని,గతంలో పనిచేసిన శాఖా పరమైన అధికారులు, పాలకులు, కాంట్రాక్టర్ తో కుమ్మక్కై నాసిరకమైన పనులు చేపట్టడంతో ఎస్ఎస్ ట్యాంక్ రివిట్మెంట్ వాల్ కుంగబాటకు గురైందని ఆర్సిసి రాష్ట్ర అధ్యక్షుడు రాజన్న,ఆర్సిసి రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం కుంగబాటకు గురైన ఎస్ఎస్ స్టాక్ నిర్మాణాన్ని ఆర్సీసీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ నేటి వసతి కెపాసిటీ తగ్గట్టు కట్ట నిర్మాణం జరగలేదని, కట్ట నిర్మాణం సందర్భంలో రోలింగ్ జరపకుండా ఏవిధంగా నిర్మాణం చేపడతారని నిలదీశారు.కట్ట నడిబొడ్డున బీట్లు ఏర్పడి కుంగిపోయేందుకు సిద్ధంగా ఉందని, ఫ్లోటింగ్ వైపు కట్ట కుంగిపోయి నెలరోజులు గడుస్తున్నా ఎందుకు పాలకులు అధికారులు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. కట్ట నిర్మాణంలోపంతో తరచుగా సమస్యలు ఎదురవుతున్నాయని, పట్టణ ప్రజల దాహార్తిని ఏ విధంగా తీరుస్తారని ప్రశ్నించారు. అధికారులు పాలకుల, పర్సెంటేజీలతోనే నాసిరకమైన పనులు చోటు చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. పాలకులు, శాఖాపరమైన అధికారులు చేసిన తప్పిదాలకు మునిసిపల్ కమిషనర్‌పై మాత్రమే ఎందుకో రాద్ధాంతం చేస్తారని, (కలగుల్ల ఎలుకలు)అన్నట్టు వైఖరిని చాటుకోవడం సరైనది కాదని సామెత రూపంలో తెలియజేశారు. ప్రస్తుత జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఒక టీఎంసీ నీటిని నిలుపుకునే విధంగా కట్ట నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. పక్కనే ఎల్ఎల్సీ కాలువ ప్రవహిస్తున్న పట్టణ ప్రజలకు సంపూర్ణమైన త్రాగునీరు అందించడంలో పాలకులు విఫలం చెందారన్నారు. పట్టణ సరిహద్దున ఉన్న కాలనీలకు వారానికి ఒక్కోసారి కూడా త్రాగునీరు అందించడం కఠినమైన చర్యగా భావిస్తామన్నారు. జరిగిన అవినీతిపై మునిసిపల్ అధికారులు విచారణ చేపట్టి శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి గతంలో పనిచేసిన కాంట్రాక్టర్‌పై రికవరీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రజలు ఆయా కాలనీలలో అధికారులపై పాలకులపై తిరగబడితే తప్ప తాగునీటి సమస్య పరిష్కారం అయ్యే ప్రసక్తి లేదని చెప్పుకొచ్చారు.104 బసాపురం గ్రామానికి పొంచి ఉన్న ప్రమాదంబీ గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతత్వంలో 104 బసాపురం గ్రామ రైతుల పంట పొలాలను కొనుగోలు చేసి పట్టణ దాహార్తి తీర్చేందుకు 150 ఎకరాల విస్తీర్ణంలో ఎస్ ఎస్ ట్యాంకును నిర్మాణం చేపట్టడం జరిగిందని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.పొలాలను త్యాగం చేసిన గ్రామానికి త్రాగునీరు అందించలేని దౌర్భాగ్య పరిస్థితిలో పాలకులు ఉన్నారన్నారు.ప్రస్తుతం ఎస్ ఎస్ ట్యాంకు కంగిపోవడంతో 104 బసాపురం గ్రామానికి, ట్యాంకు చుట్టుపక్కల ఉన్న పంట పొలాలకు ప్రమాదం పొంచి ఉందని చెప్పుకొచ్చారు.మునిసిపల్ అధికారులు, పాలకులు మేల్కొని సంక్షోభం నెలకొనక ముందే సమస్యను సరిదిద్దే విధంగా ముందస్తు జాగ్రత్తలతో ఎస్ఎస్ ట్యాంక్ మరమ్మత్తులను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్ ట్యాంక్ సందర్శనలో రాజ్ కుమార్,షేక్ షావలి, బద్రి స్వామి, మంజు స్వామి, జగదీష్, బసాపురం గ్రామ రైతులు శేఖర్, వీరేష్ తదితరులు ఉన్నారు.

# శ్రీ రాఘవుని సన్నిధిలో ఆధ్యాత్మిక పరిమళం

- మూల రఘుపతికి సంస్థాన పూజలు
- నేడు పూర్వారాధన
- ముఖ్య అతిథిగా గవర్నర్ రాక





మంత్రాలయం,ఆగస్టు 30, (మనం న్యూస్) : ప్రసిద్ధ పావన క్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి సన్నిధిలో నిత్యం వేద మంత్రాలతో ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతోంది. రాఘవేంద్రుని సప్తరాత్రోత్సవాలను పురస్కరించుకొని, రెండవ రోజు బుధవారం పీఠాధిపతి సుభుదేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, సంస్థాన పూజల్లో భాగంగా మూల రఘుపతి దేవునికి విశేష పంచామతాభి షేకం, నిర్మల్య అభిషేకం, వేద వ్యాసుల పూజలు చేశారు. అంతకు ముందు రాఘవేంద్రుడి మూల బందావనానికి నిత్య, విశేష అభిషేక పూజలు నిర్వహించారు. బందావనానికి పట్టు వస్త్రాలు, స్వర్ణ కవచాలు, ప్రత్యేక పుష్పాలతో అలంకరించి ప్రత్యేక హారతి ఇచ్చారు. మత్తిక బందావనాన్ని, స్వర్ణ పల్లకిలో ఉంచి మఠం ప్రాకారంలో ఘనంగా ఊరేగించారు. భక్తులు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని, రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్ని దర్శించుకున్నారు. ప్రహ్లాద రాయులను, పల్లకి సేవ, కొయ్య, వెండి, బంగారు, నవరత్న రథోత్సవాలపై ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరేగించారు. ఉత్సవ మూర్తికి ఉయ్యాల సేవ చేసి హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పతి అవార్డు గ్రహీత, పండిత కేసరి, డాక్టర్,, రాజా ఎస్ గిరియాచార్యులు, ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్కే శ్రీనివాస్ రావు, వెంకటేష్ జోషి, ధార్మిక ఇంచార్జి శ్రీ జి శ్రీపతి, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ప్రిన్సిపాల్ వాదిరాజాచార్, ఇంజనీర్ సురేష్ కోనాపూరు, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, కుర్డి జయ తీర్థాచార్, జే. ప్రహ్లాద, గిరి స్వామి, విజయీంద్ర ఆచార్ తదితర మఠం అధికారులు, పండితులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

**నేడు పూర్వారాధన:**

సప్త రాథోత్సవాలలో భాగంగా మూడవ రోజు గురువారం పూర్వారాధన పురస్కరించుకొని రాఘవేంద్ర స్వామి మూల బందావనానికి విశేష అభిషేక పూజల నిర్వహిస్తారు . పూర్వరాధనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. సాయంత్రం మంత్రాలయం చేరుకుని శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్ని దర్శించుకోనున్నారు. యోగీంద్ర కళామంటపలో గవర్నర్ కు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు శ్రీ రాఘవేంద్ర అనుగ్రహ ప్రశస్తి అవార్డును ప్రధానం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి ప్రధాన అధికారులు వస్తున్నట్లు సమాచారం.

# మత్తు పదార్థాల నివారణపై పకడ్బందీ చర్యలు

- జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

కర్నూలు, ఆగస్టు 30, మనం న్యూస్ : మత్తుపదార్థాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో మత్తుపదార్థాల నియంత్రణపై సెబ్ అదనపు ఎస్పీ కష్ణకాంత్ పటేల్‌తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, విద్యా శాఖ అధికారులను ఆదేశించారు..డిఈఓ వివరణ ఇస్తూ పాఠశాలలోని పిఈటిల ద్వారా ప్రతి శనివారం విద్యార్థులకు వారికి అవగాహన తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. మెడికల్ షాపులలో డ్రగ్ కంటెంట్ ఉన్న మందులను డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ మేరకే అమ్మకాలు జరపాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు. కర్నూలు రూరల్ డ్రగ్ ఇన్స్పెక్టర్ వివరణ ఇస్తూ డ్రగ్ కంటెంట్ ఉన్న మందుల విక్రయం చేసేటప్పుడు ఒక ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత రిజిస్టర్లను తనిఖీ చేయడంతో పాటు వెటర్నరీ షాపులను కూడా తనిఖీ చేయడం జరుగుతుందని, గత సమావేశం నుంచి ఇప్పటి వరకు 40కి పైగా మెడికల్ షాపులను తనిఖీ చేయడం జరిగిందని డ్రగ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.. సంబంధిత తనిఖీ నివేదికను మరుసటి సమావేశంలో పొందుపరచాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు. ఆర్టీసీ బస్సులలో మత్తు పదార్థాల రవాణా తనిఖీల పట్ల డ్రైవర్లకు, కండక్టర్లకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నామని ఆర్టీసీ ఆర్ఎం జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ నాగేశ్వరరావు, డిఎఫ్ఓ పి.శివశంకర్ రెడ్డి, సిఐ గుణశేఖర్ బాబు, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ లక్ష్మిదేవి, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టరు ఎల్.భాస్కర్, కర్నూలు రూరల్ డ్రగ్ ఇన్స్పెక్టర్ పర్వీన్, రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీధర్, ఆర్టీసీ ఆర్ఎం రామం, డిఈఓ రంగారెడ్డి, కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వాల్మీకులు రాజకీయంగా ఎదగాలి

- మంత్రాలయంలో వాల్మీకి మహర్షి విగ్రహానికి రూ.1.50లక్షల విరాళం
- మాధవరం రాఘవేంద్ర రెడ్డి



మంత్రాలయం, ఆగస్టు 30, మనం న్యూస్: మంత్రాలయం నియోజకవర్గంలో వాల్మీకులు రాజకీయంగా ఎదగాలని దివంగత నేత మాజీ కేడీసీసీ బ్యాంకు చైర్మన్ మాధవరం రామిరెడ్డి తనయులు రాఘవేంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, రామకష్ణ రెడ్డిలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాధవరం వారి స్వగహంలో మంత్రాలయంలో వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటుకు రూ. లక్ష 50 వేలు నగదును వాల్మీకి నాయకులకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో వాల్మీకులందరు ఐక్య మత్యంతో రాజకీయంగా ఎదగాలని కోరారు. వాల్మీకుల అభివద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు .అనంతరం రామిరెడ్డి తనయులు రాఘవేంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, రామకష్ణ రెడ్డిలను వాల్మీకి నాయకులు శాలువ కప్పి పూల మాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పులుకుక్కు రాఘవేంద్ర, ఎంపిటిసి సభ్యులు బోయ వెంకటేష్, డీసి తిమ్మప్ప, కాశీం, మిడిగలదిన్నె రామాంజీ, మేకల నర్సింహులు, వాల్మీకి నాయకులు ఉన్నారు.

## ఎస్సీవర్గీకరణకై రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ వెంకటేశ్వర్లు మాదిగ



ఆలూరు ఆగస్టు 30 మనం న్యూస్: ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక తీర్మానం చేయాలని ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కో కన్వీనర్ వెంకటేశ్వర్లు మాదిగ అన్నారు . ఎస్సీ సామాజిక వర్గంలోనే మాదిగ మాదిగ ఉప కులాలకు విద్యా ఉద్యోగ ఆర్థిక రంగాలలో సామాజిక న్యాయం జరగాలంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలను సమానంగా దక్కాలంటే ఆర్టికల్ 341 రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంటులో చట్టం చేసి ఎస్సి ఏ బి సి డి వర్గీకరణను చేయాలని అందుకు కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకొచ్చే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. 29 సంవత్సరాల నుండి ఏబిసిడి వర్గీకరణ కొరకు ఎన్నో ఉద్యమాలు చేస్తున్నప్పటికీ అటు కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వము కానీ ఏ మాత్రం చొరవ చూపకుండా నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయంగా సామాజికంగా అన్ని రంగాలలో జనాభా దామాషా ప్రకారంగా అన్ని రంగాలలో అవకాశాలు కల్పించాలని, లేనిపక్షంలో ఆధ్వర్యంలో చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పులికొండ మాదిగ ,ఎంఐఎఫ్ రాష్ట్ర కోకన్వీనర్ శ్రీరాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మారెళ్ళ చిన్న అంజి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## తితిదే ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం



గోనెగండ్ల, ఆగస్టు 30, (మనం న్యూస్): నిజ శ్రావణమాస పూర్ణిమా సందర్భంగా, గురువారం ఉదయం 9-00 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానము ఆధ్వర్యంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ద్వారా గోనెగండ్ల మండలం,హెచ్.కైరవాడి గ్రామంలోని శ్రీ రామాలయం నందు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన బ్యానర్‌ను శ్రీరామ భక్త సమాజంతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో భక్తులు అందరూ పాల్గొని స్వామి వారి కపకు పత్రులై, స్వామి సేవ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామాలయ కమిటీ అధ్యక్షులు కె.శ్రీనివాసులు రెడ్డి, కార్యదర్శి జయంతి సత్యనారాయణ శ్రేష్టి, అర్చకులు తరిమెళ్ళ జనార్దనయ్య, శంకరయ్య, రమణయ్య, ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వరాచారి, ధర్మజాగరణ ప్రముఖ్ దమాం జగదీష్, వి. నరసింహులు, కె. కౌలుట్ల, కె. కష్ణమూర్తి ఆచారి, సి.జయరాముడు, బి శ్రీనివాసులు, కె. శ్రీనివాసులు, బి దుర్గన్న, బి.దేవశర్మ, రంగారెడ్డి, కె.కాళిదాసాచారి, వి మల్లికార్జున, బి.శివరాముడు తదితరులు పాల్గొన్నారు.



# ఫాస్టెస్ట్ సెంచరీ క్లబ్‌లో ఇఫ్తికార్ అహ్మద్

### మిగతా ముగ్గురు ఎవరంటే..?

ఆసియా కప్లో పాకిస్తాన్ బ్యాటర్ ఇఫ్తికార్ అహ్మద్ అరుదైన ఫీట్ సాధించాడు. ఈ టోర్నీలో వేగవంతమైన శతకం బాదిన నాలుగో క్రికెటర్గా రికార్డు సృష్టించాడు. జరిగిన ఆరంభ మ్యాచ్లో ఈ మిడిలార్డర్ బ్యాటర్ నేపాల్ బౌలర్లపై విరుచుకు పడ్డాడు. కేవలం 67 బంతుల్లోనే ఇఫ్తికార్ వందకు చేరువయ్యాడు. దాంతో, భారత మాజీ ఆల్రౌండర్ సురేశ్ రైనా తర్వాతి స్థానంలో నిలిచాడు. 2008లో పసికూన హాంకాంగ్పై రైనా 66 బంతుల్లో శతకం బాదాడు. ఈ టోర్నీలో వేగవంతమైన సెంచరీ రికార్డు పాక్ దిగ్గజ ఆల్రౌండర్ షాహీద్ అఫ్రీదీ పేరిట ఉంది. విధ్వంసక బ్యాటర్ అయిన అఫ్రీది 2010లో బంగ్లాద్పై 53 బంతుల్లోనే వంద కొట్టాడు. ఇది అతడి కెరీర్లోని గొప్ప ఇన్నింగ్స్లో ఒకటిగా నిలిచిపోయింది. శ్రీలంక లెజెండ్ సనత్ జయసూర్య ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. ఈ మాజీ లెఫ్ట్ హ్యాండర్ 2008లో బంగ్లాదేశ్పై 55 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఆసియా కప్ ఆరంభ మ్యాచ్లో టాస్ గెలిచిన పాకిస్తాన్ బ్యాటింగ్ తీసుకుంది. నేపాల్ బౌలర్లను ఉతికారేసిన ఇఫ్తికార్ అహ్మద్ (109 నాటౌట్: 71 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సులు) జట్టు భారీ స్కోర్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. కెప్టెన్ బాబర్ ఆజం(151 : 131 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్సు)తో కలిసి 214 పరుగుల భాగస్వామ్యం నిర్మించాడు. దాంతో, నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 342 పరుగులు చేసింది.



## మాజీ చాంపియన్ అరుదైన రికార్డు..

### 21 ఏళ్ల తర్వాత అతనొక్కడే

యూఎస్ ఓపెన్‌లో మాజీ చాంపియన్ స్టాన్ వావ్రింకా అరుదైన రికార్డు నెలకొల్పాడు. తొలి రౌండ్ విజయంతో 21 ఏళ్ల తర్వాత ఈ ఫీట్ సాధించిన తొలి ఆటగాడిగా నిలిచాడు. దాంతో 1992 తర్వాత ఈ టోర్నీలో గెలుపొందిన అతి పెద్ద వయస్కుడిగా వావ్రింక గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం అతడి వయసు 38 ఏళ్ల ఐదు నెలలు. 1992లో అమెరికా స్టార్ జిమ్మీ కొరన్స్ 40 ఏళ్ల వయసులో యూఎస్ ఓపెన్లో గెలిచాడు. ఆ తర్వాత అతను మళ్లీ ఈ టోర్నీలో ఆడలేదు. అప్పటి నుంచి ఇప్పటివరకూ ఎవరూ అతడి రికార్డు బ్రేక్ చేయలేదు. స్విట్జర్లాండుకు చెందిన వావ్రింకా తొలి రౌండ్లో జపాన్ ఆటగాడు యొషి హిటో నిషియోకపై విజయం సాధించాడు.

## పసికూనపై సెంచరీతో

# విరుచుకుపడిన పాక్ బ్యాటర్లు..

### నేపాల్ ముందు కొండంత లక్ష్యం



ఆసియా కప్ ఆరంభ మ్యాచ్లో పాకిస్తాన్ భారీ స్కోర్ చేసింది. పసికూన నేపాల్పై నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 342 పరుగులు చేసింది. కెప్టెన్ బాబర్ ఆజం(151 : 131 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్సు), ఇఫ్తికార్ అహ్మద్(109 నాటౌట్ : 71 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సు) సెంచరీలతో కదం తొక్కారు. దాంతో, ఆతిథ్య జట్టు నేపాల్ ముందు కొండంత లక్ష్యాన్ని ఉంచింది. నేపాల్ బౌలర్లలో సోంపల్ కమీ ఒక్కడే రెండు వికెట్లు పడగొట్టాడు. టాస్ గెలిచిన బాబర్ మరో ఆలోచన లేకుండా బ్యాటింగ్ తీసుకున్నాడు. అయితే.. ఓపెనర్లు ఫఖర్ జమాన్(14), ఇమాముల్ హక్(5) వెంట వెంటనే ఔటయ్యారు. ఆ తర్వాత మహ్మద్ రిజ్వాన్తో జత కలిసిన బాబర్ స్కోర్ బోర్డును పరుగెత్తించాడు. అయితే.. 44 పరుగులు రిజ్వాన్ అనుకోకుండా రనౌటయ్యాడు.ఆ తర్వాత ఇఫ్తికార్ అహ్మద్(109 నాటౌట్)తో బాబర్ మరో కీలక భాగస్వామ్యం నిర్మించాడు. 42వ ఓవర్లో పాక్ కెప్టెన్ సెంచరీకి చేరువయ్యాడు. వన్డేల్లో 19వ శతకం సాధించిన బాబర్ వెస్టిండీస్ లెజెండ్ బ్రియాన్ లారా, శ్రీలంక వెటరన్ మహేల జయవర్దనే, ఆస్ట్రేలియా డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్తో సమానంగా నిలిచాడు. అంతేకాదు పాకిస్తాన్ తరపున వన్డేల్లో అత్యధిక సెంచరీలు బాదిన రెండో క్రికెటర్గా గుర్తింపు సాధించాడు. ప్రస్తుతానికి సయీద్ అన్వర్ 20 సెంచరీలతో అగ్ర స్థానంలో ఉన్నాడు.

# రెచ్చిపోయిన ఈస్ట్ బెంగాల్ ఫ్యాన్స్..

### ప్రత్యర్థి మద్దతుదారులపై ఇటుకలతో దాడి



డ్యూరాండ్ కప్లో కోల్‌కతాకు చెందిన ఈస్ట్ బెంగాల్ ఫుట్బాల్ క్లబ్ ఫ్యాన్స్ రెచ్చిపోయారు. నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ అభిమానులపై ఇటుకలు విసిరేశారు. అంతేకాదు వాళ్లను ఉద్దేశిస్తూ జాతి వివక్ష పూరిత వ్యాఖ్యలు చేశారు. ఈస్ట్ బెంగాల్ ఫుట్బాల్ క్లబ్ సెమీఫైనల్లో విజయం సాధించిన అనంతరం ఈ సంఘటన జరిగింది. చివరి వరకు హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్లో ఈస్ట్ బెంగాల్ జట్టు పెనాల్టీ షూటౌట్‌లో గెలుపొందింది. తమ క్లబ్ గెలవడంతో సంబురాల్లో మునిగిపోయిన ఫ్యాన్స్ ప్రత్యర్థి జట్టు అభిమానులపై దాడికి పాల్పడ్డారు. ఇటుకులు విసరడమే కాకుండా వాళ్లను జాతి వివక్షపూరిత పదాలతో దూషించారు. దాంతో, అక్కడి వాతావరణం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. పరిస్థితిని గమనించిన పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి నార్త్ ఈస్ట్ క్లబ్ అభిమానులను అక్కడి నుంచి సురక్షితంగా బయటకు పంపించారు. అంతేకాదు ఆందోళనకు కారణమైన వాళ్లను అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ మొత్తం వ్యవహారానికి రాజా గుహ అనే ఈస్ట్ బెంగాల్ అభిమాని కారణమని తెలుస్తోంది. రెండో సెమీఫైనల్లో ఎఫ్సీ గోవా, మొహూన్ బగన్ సూపర్ జెయింట్ జట్లు తలపడనున్నాయి.

### గుడుంబా శంకర్ నాకు చాలా స్పెషల్..

## రీ రిలీజ్‌పై హీరోయిన్ మీరాజాస్మిన్

సెప్టెంబర్ 2న పవన్ కల్యాణ్ పవన్ కల్యాణ్ పుట్టినరోజు జరిపేందుకు అభిమానులు రెడీ అవుతున్నారు. బర్త్ డే సందర్భంగా పవర్ స్టార్ కెరీర్లో స్పెషల్ సినిమాగా నిలిచిన గుడుంబా శంకర్‌ను రీరిలీజ్ చేస్తున్నారని తెలిసిందే. ఈ చిత్రం ఆగస్టు 31 న రీరిలీజ్ కాబోతుందని ఇప్పటికే నిర్మాత నాగబాబు వెల్లడించారు. తాజా అప్డేట్ ప్రకారం సెప్టెంబర్ 2 వరకు స్పెషల్ షోలు ఉండబోతున్నాయి. ఈ సందర్భంగా హీరోయిన్ మీరాజాస్మిన్ తన ఎక్జయిట్మెంట్ను అభిమానులతో షేర్ చేసుకుంది.'అందరికీ నమస్కారం.. మన పవన్ కల్యాణ్ బర్త్ డే సందర్భంగా గుడుంబా శంకర్ మూవీ రీరిలీజ్ చేస్తున్నారు. గుడుంబా శంకర్ నాకు చాలా ప్రత్యేకమైన సినిమా. పవన్ కల్యాణ్తో పనిచేయడం అద్భుతమైన అనుభవం. కామెడీ, సాంగ్స్ షూట్ చేసినప్పుడు చాలా ఎంజాయ్ చేశాం. చాలా సంతృప్తిగా ఉంది. ఇన్నేళ్ల తర్వాత కూడా మళ్లీ అంతే ప్రేమను అందిస్తున్నారు. 20 ఏండ్లు అవుతుందంటే ఇది నిజంగా నమ్మశక్యంగా అనిపించడం లేదు. అభిమానులందరికీ ధన్యవాదాలు. ఆగస్టు 31న నిర్మాత నాగబాబు, డైరెక్టర్ వీరశంకర్, చిత్రయూనిట్ అందరికీ మంచి విజయాన్ని అందించాలని ఆశిస్తున్నా.



మనం సినిమా manamcinema

## 'సైంధవ్'లో

# ఆర్య ఫస్ట్ లుక్ రివీల్




టాలీవుడ్ స్టార్ నటుల్లో ఒకరైన విక్టరీ వెంకటేష్ హీరోగా యువ దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ థ్రిల్లింగ్ యాక్షన్ ఎంటర్టైనర్ మూవీ సైంధవ్. ప్రారంభం నాటి నుండి అందరిలో భారీ అంచనాలు కలిగిన ఈ మూవీ వెంకటేష్ కెరీర్ 75వ మూవీ గా రూపొందుతుండగా దీనిని నిహారిక ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై వెంకట్ బోయిన్ పల్లి గ్రాండ్ లెవెల్లో పాన్ ఇండియన్ రేంజ్ లో నిర్మిస్తున్నారు.అనౌన్స్ మెంట్ గ్లింప్స్ తో అందరినీ ఆకట్టుకున్న సైంధవ్ లో శ్రద్ధ శ్రీనాథ్ హీరోయిన్గా నటిస్తుండగా కీలక పాత్రల్లో రుహానీ శర్మ, ఆండ్రియా జెర్మియా, బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్దిఖీ నటిస్తున్నారు. అయితే మ్యాటర్ ఏమిటంటే ఈ మూవీలో ప్రధానమైన మానస్ పాత్రలో కోలీవుడ్ యువ నటుడు ఆర్య నటిస్తుండగా ఆయన ఫస్ట్ లుక్ ని నేడు మేకర్స్ రివీల్ చేసారు. చేతిలో గన్ పట్టుకుని పవర్ఫుల్ గా ఆర్య నడిచి వస్తున్న ఈ లుక్ అందరినీ ఆకట్టుకుంటోంది. కాగా ఈ మూవీని అన్ని కార్యక్రమాలు ముగించి డిసెంబర్ 22న గ్రాండ్ గా పలు భాషల ఆడియన్స్ ముందుకి తీసుకురానున్నారు.



# తెలుగులోకి 'కాంతార' భామ

కాంతర ఇండియా మొత్తం ఆడింది. నిజమైన పాన్ ఇండియా సక్సెస్ ఆ మూవీదే. ఆ చిత్రంలో హీరోయిన్గా నటించిన సప్తమి గౌడని హీరోయిన్గా తీసుకోవాలని పలువురు తెలుగు దర్శకులు అనుకున్నారు. కానీ ఇప్పటివరకు కుదరలేదు. మొత్తానికి ఆ కన్నడ కస్తూరి ఇప్పుడు తెలుగులో ఒక సినిమా సైన్ చేసింది అని టాక్. నితిన్ హీరోగా ఇటీవలే 'తమ్ముడు' అనే చిత్రం లాంఛనంగా ప్రారంభం అయింది. ఇందులో ఈ భామ ఒక హీరోయిన్ గా నటించనుంది. అభినయానికి ప్రాధాన్యం ఉన్న పాత్ర కావడంతో ఆమెని తీసుకున్నారు అని అంటున్నారు. మెయిన్ హీరోయిన్ ఇంకా ఫైనల్ కాలేదంట.నితిన్ ప్రస్తుతం చాలా సినిమాలు చేస్తున్నాడు. కానీ తమ్ముడు సినిమా పవన్ కళ్యాణ్ చిత్రం టైటిల్ కావడంతో ఆసక్తి ఏర్పడింది.

# నవ్వులు చిందిస్తోన్న మృణాల్ ఠాకూర్..



సీతారామంతో తెలుగు ప్రేక్షకులను ఫిదా చేసిన బ్యూటీ మృణాల్ ఠాకూర్. బాలీవుడ్ లోనూ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న మృణాల్ సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటుంది. ఈ మధ్యనే మృణాల్ మెర్సిడెస్-బెంజ్-ఎస్ క్లాస్ సెడాన్ లగ్జరీ కారును కొన్నట్లు తెలుస్తోంది. మామూలుగా ఈ కారును పెద్ద పెద్ద వ్యాపార వేత్తలు కొనుగోలు చేస్తారట. ఇక ఈ కారు ప్రత్యేకతల గురించి వస్తే.. ఇక మృణాల్ సినిమాల విషయానికి వస్తే.. సీతా రామం సినిమా తర్వాత మృణాల్ తెలుగులో నాని సరసన 'హాయ్ నాన్న' అనే ప్యాన్ ఇండియా సినిమా చేస్తోంది. ఈ సినిమా డిసెంబర్ 21న గ్రాండ్గా విడుదల కానుంది. మరోవైపు విజయ్ దేవరకొండ, పరశురామ్ సినిమాలో కూడా ఈ భామనే హీరోయిన్గా నటిస్తోంది. ఈ రకంగా తెలుగులో వరుస అవకాశాలతో దూసుకుపోతుంది. మృణాలో తెలుగులో సీనియర్ హీరో నాగార్జున నటిస్తోన్న 'నా సామి రంగ'లో మృణాల్ నే హీరోయిన్గా తీసుకున్నట్టు సమాచారం. దీనిపై అధికారిక సమాచారం రావాల్సింది. ఈ సినిమాను విజయ్ బిన్ని డైరెక్ట్ చేస్తున్నారు. సీతా రామం సక్సెస్ తర్వాత మృణాల్ ఠాకూర్ రెమ్యునరేషన్ను డబుల్ చేశారని అయినా కూడా ఆఫర్స్ వస్తున్నాయని సమాచారం.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.